RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:108 SUNDAY ,SEPTEMBER 27,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం  కరీంనగర్  సంపుటి :18  సంచిక :108  ఆదివారం,  సెప్టెంబర్ 27, 2026,  పేజీలు -12  వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కేసీఆర్ భూములపై విచారణకు ప్రత్యేక కమిటీ

- సంబంధిత జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణ
- రాంపూర్ భూ సేకరణ జరిగిన ప్రాంతాల్లో విచారణ
- శంకర హిల్స్‌లో అక్రమ కొనుగోళ్ల ఆరోపణలపైనా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :** రాష్ట్రంలో భూ అక్రమాలు గుట్టు విప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనిలో 16 అంశాలతో జాబితాను రూపొందించింది. మాజీ సీఎం కేసీఆర్? ఇతర నేతల భూముల వివరాలను విచారణాంశాల్లో చేర్చింది. భూ అక్రమాలు, ఆక్రమణల గుట్టు విప్పేందుకు శాసనసభ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన మేరకు ప్రభుత్వం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికోసం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 16 అంశాలపై విచారణ చేయాలని నిర్ణయించింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, కేటీఆర్, హరీశ్‌రావులతోపాటు వారి కుటుంబసభ్యులు, ఇంకొందరు బీఆర్ఎస్ నేతలకు 2లో



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

**తెలంగాణ పత్రిక :** భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయనకు భారతరత్న ఇవ్వడానికి మీకున్న అభ్యంతరమేమిటని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. దేశ అత్యున్నత పురస్కారంతో ఆయనను సత్కరించక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం భారత్ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ మిగతా2లో

## రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి

**ఈ ఏడాది ఆఖరు వరకు ఉండే అవకాశం**
**విశ్వసనీయవర్గాల సమాచారం**

**తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మక కథనం:** తెలంగాణ కేబినెట్ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పుచేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది ఆఖరు వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం. జరగబోయే మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా2లో





## కమ్యూనిటీ భవనంలో ఉంటారు ఫోన్ చేసి రమ్మంటారు.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా సర్ అధికారులు 92.88 లక్షల మందికి నోటీసులు రూపొందించారు. నోటీసు జారీ అయిన ప్రతి ఓటరు ఇంటికి వెళ్లాల్సిన బీఎల్‌వోలు ఫోన్లు చేసి రమ్మంటున్నారు. పలు కారణాలతో ఓటర్లు వెళ్లలేకపోతున్నారు.తెలంగాణ వ్యాప్తంగా సర్ నోటీసులు జారీ అయిన విషయం తెలిసిందే. అయితే నోటీసు జారీ అయిన ప్రతి ఓటరు ఇంటికి బీఎల్‌వోలు తప్పని సరిగా వెళ్లాల్సి ఉంటుంది. మిగతా2లో

## పట్టభద్రుల పోరు.. ఎర్రసైన్యం దారేటు?



**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలపై వామపక్షాల దృష్టి**

**కీలకంగా మారిన సీపీఐ, సీపీఎం ఓటు బ్యాంక్.. ప్రధాన పార్టీల్లో మొదలైన టెన్షన్.!**

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ 'పెద్దల సభ' స్థానాలను కైవసం చేసుకునేందుకు రకరకాల వ్యూహాలకు పదును పెడుతుండగా, అందరి చూపు ఇప్పుడు వామపక్షాల వైపే మళ్లింది.




## మితిమీరి పెయిన్ కిల్లర్స్ వాడొద్దు దీర్ఘకాలిక అనారోగ్యాలు తప్పవు.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** జ్వరం,జలుబు వచ్చిందంటే చాలా మంది యాంటీ బయాటిక్స్ వాడుతుంటారు. మరి కొందరు చిన్న నొప్పికీ పెయిన్ కిల్లర్స్ వేసుకుంటారు. తరచూ వినియోగిస్తే కిడ్నీలపై ప్రభావం పడుతుందని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ 2లో



## ఏపీ, కర్ణాటక పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారు

- విద్యుత్ రంగాన్ని రేవంత్ ప్రభుత్వం నాశనం చేసిందన్న జగదీశ్ రెడ్డి
- వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని విమర్శ
- విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్

2



## నవంబర్‌లో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

**ఎన్‌డీఎస్‌ఏ అభ్యంతరాలు, నిపుణుల సూచనలు పరిగణనలోకి తీసుకున్నాం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ పనులను నవంబర్ నెల నుంచి ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (NDSA) వ్యక్తం చేసిన అభ్యంతరాలు, అలాగే అంతర్జాతీయ, జాతీయ నిపుణుల కమిటీలు ఇచ్చిన సూచనలు, నివేదికలను ప్రభుత్వం 2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# కేసీఆర్ భూములపై విచారణకు ప్రత్యేక కమిటీ

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, కేటీఆర్, హరీశ్‌రావులతోపాటు వారి కుటుంబసభ్యులు, ఇంకొందరు బీఆర్ఎస్ నేతలకు సంబంధించి ఆయా గ్రామాల్లోని భూముల వివరాలను విచారణ అంశాల్లో చేర్చింది. వీరి ఆధీనంలోని భూముల్లో ప్రభుత్వ భూములు ఏ మేరకు ఉన్నాయి. వీటితో పాటు ఎసైన్డ్, ఇతర భూముల అక్రమణలు, కొనుగోళ్లు జరిగాయన్న ఆరోపణల నిగ్గు తేల్చాలని విచారణ కమిటీకి నిర్దేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్?జాజు ఉత్తర్వులు జారీచేశారు.

**సంబంధిత జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణ**

సంబంధిత జీవోను బుధవారం జారీ చేసినప్పటికీ ఇది గురువారం వెలుగులోకి వచ్చింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఎ.శ్రీదేవసేనను కమిటీ ఛైర్‌పర్సన్‌గా నియమించారు. స్టాంపులు–రిజిస్ట్రేషన్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతోపాటు ఆయా భూములున్న జిల్లాలకు చెందిన కలెక్టర్?లు సభ్యులుగా ఉంటారు. తుది నివేదిక ఇచ్చేలోగా అంశాల తీవ్రతను అనుసరించి మధ్యంతర నివేదికలను సమర్పించాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. రంగారెడ్డి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, హైదారాబాద్? జిల్లాల్లో క్షేత్రస్థాయి విచారణను ఈ కమిటీ చేపట్టనుంది.

**విచారణ అంశాలు ఇవే**

మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆయన కుటుంబ సభ్యులు, భాగస్వాములకు సంబంధించి సిద్దిపేట జిల్లా మర్కూక్? మండలంలోని ఎర్రవల్లి, మర్కూక్?, శివారు వెంకటాపూర్‌లోని భూములు. మాజీ మంత్రి హరీశ్‌రావు, అతని కుటుంబ సభ్యులు, ఇతర భాగస్వాములకు సంబంధించి సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలోని రంగనాయకసాగర్ జలాశయానికి సంబంధించిన భూములు, ఇతర అంశాలు, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ గ్రామ పరిధిలోని భూములు. ఎం.హనుమంతరావు, 271 సర్వే నంబరులో కొనుగోలు చేసిన ఎసైన్డ్ భూములు – సిద్దిపేట జిల్లా, కొండపాక మండలం వెలికట్ట గ్రామం. మల్లన్నసాగర్ నిర్మాణంలో భాగంగా సిద్దిపేట జిల్లాలో చేపట్టిన భూ సేకరణలో ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే ఎస్.రామలింగారెడ్డి ఇచ్చిన పిర్యాదుతో విచారించనున్నారు. తొగుట మండలంలోని పల్లెపహాడ్, తుక్కాపూర్, ఏటిగడ్డ కిష్టాపూర్, రాంపూర్ భూ సేకరణ జరిగిన ప్రాంతాల్లో విచారణ. మాజీ మంత్రి కేటీఆర్?, అతని కుటుంబసభ్యులు, భాగస్వాములు, శతభిష అగ్రో, ఇతర సంస్థలు, ఆయన వ్యక్తిగతంగా కొనుగోలు చేసిన రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం, జన్వాడ ప్రాంతాల్లో భూములు. మాజీ మంత్రి జి. జగదీశ్వర్‌రెడ్డి, కుటుంబసభ్యులు, భాగస్వాములు – రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూరు. మాజీ ఎమ్మెల్యే పీ.రోహిత్‌రెడ్డి, ఎసైన్డ్ భూముల కొనుగోళ్లు, అక్రమణలు – రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్? మండలం, అజీజ్‌నగర్ గ్రామం. మాజీ మంత్రి గంగుల కమలాకర్ – ఇతరలు, ప్రభుత్వ భూముల అక్రమ కొనుగోలు, ఆక్రమణలకు సంబంధించిన ఆరోపణలు – రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం బహదూర్‌గూడ. ఇదే జిల్లా గండిపేట మండలం వట్టినాగుల పల్లిలోని శంకర హిల్స్?లో అక్రమ కొనుగోళ్ల ఆరోపణలపైనా. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఇతరులకు సంబంధించి భూదాన్ భూములు అక్రమ కొనుగోళ్ల ఆరోపణలు – రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, వట్టినాగులపల్లి. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపూర్?లో జరిగిన భూదాన్ భూముల కొనుగోళ్లు. మాజీ ఎమ్మెల్సీ ఎల్విన్ స్టీఫెన్‌సన్, లీజు భూముల క్రమబద్ధీకరణ – హైదరాబా జిల్లా సికింద్రాబాద్ మండలం జీరా భూములు.ధరణి పోర్టల్? మాడ్యూళ్ల దుర్వినియోగంపై రాజ్ హైటెక్ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాజ్ పౌల్ట్రీ,ప్లాంటేషన్, అగ్రికల్చర్ ఫామ్స్, మనవిహా బ్రీడర్స్ ఎల్ఎల్‌పీ. (ఎం.హనుమంతరావు, ఎం.సుమన్, టీ.మహేశ్‌రావు, భాగస్వాములు) – మహబూబ్?నగర్ జిల్లా బాలానగర్? మండలం గండీడ్.ప్రభుత్వ భూములు, ఎసైన్డ్ భూముల కొనుగోళ్లు తదితర అంశాలకు సంబంధించి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి, సిరిసిల్ల తదితర మండలాల్లోని సర్దార్‌పూర్, లక్ష్మీపూర్, తంగళ్లపల్లి గ్రామాల్లో విచారణ నిర్వహించనున్నారు. మధ్య మానేరు జలాశయం ఆర్ ఆండ్ ఆర్ ప్యాకేజీలో అక్రమంగా పరిహారం పొందారన్న ఆరోపణలపై జోగినపల్లి రవీందర్‌రావు. జె, సౌమ్యలకు సంబంధించి – రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి, ఇతర మండలాలు, జలాశయం భూ సేకరణ చేపట్టిన మన్వాడ తదితర గ్రామాల్లో విచారణ చేయనున్నారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం పరిసరాల్లో ప్రభుత్వ భూముల వివరాల సేకరణ

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలి

దేశ అత్యున్నత పురస్కారంతో ఆయనను సత్కరించక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం భారత్ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి. ఈ సందర్భంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్ వద్ద డాక్టర్ మన్మోహన్ సింగ్ క్యాంస విగ్రహాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సీఎం మాట్లా డుతూ.. దేశం గర్వించదగ్గ జాతిరత్నం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని అన్నారు. దేశ ప్రధానిగా ఆయన తీసుకున్న నిర్ణయాలు గొప్పవని అభివర్ణించారు. రాష్ట్ర ఆర్థిక రంగానికి గుండెకాయలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో భారత మాజీ ప్రధాని విగ్రహం ఏర్పాటు చేశామని తెలిపారు. తరత రాలకు దార్శనికుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని వివరిం చారు. ఆయన తన విజ్ఞానాన్ని పూర్తిగా దేశానికే అంకితం చేశారంటూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పై ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రశంసలు జల్లు కురిపించారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన సరళీకృత విధానాలు తెచ్చారని గుర్తు చేశారు. భారత్‌ను సంక్షోభం నుంచి దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ గట్టెక్కించారని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థ ను గాడిలో పెట్టింది మన్మోహన్ సింగ్ అని చెప్పారు. ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలన్నీ పేదలకు మేలు చేసేవేనని పేర్కొన్నారు. నాడు తెలంగాణ బిల్లుపై ప్రధానిగా డాక్టర్ మ న్మోహన్ సింగ్ సంతకం చేశారని అన్నారు. ఈ విగ్రహా విష్క రణ కార్యక్రమా నికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కేబినెట్ విస్తరణ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి

అయితే ఈ ఏడాది ఆఖరు వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్?లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

**మంత్రివర్గ విస్తరణ ఆలస్యానికి కారణాలు**

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత వెంటనే ఇంకొకరిని ఆ స్థానంలో నియమిస్తారని, ఖాళీలు భర్తీ చేస్తారని సెప్టెంబర్ ఆఖరు లేదా అక్టోబర్ మొదటి వారంలో ఉండొచ్చని మొదట ప్రచారం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్ ఈ నెల 18వ తేదీన ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లారు. మరొకరిని ఇన్‌ఛార్జిగా నియమిస్తారని విస్తృత ప్రచారం జరిగినా ఇంకా నియమించలేదు. నూతనంగా నియమించే వారికి రాష్ట్రంలోని పరిస్థితి అర్థం కావడానికి సమయం పట్టినా, కేబినెట్ విస్తరణ చేయాలని అధిష్ఠానం నిర్ణయించినట్లయితే ఇప్పటికే మీనాక్షి ఇచ్చిన రిపోర్ట్?లు, సీఎం రేవంత్ అభిప్రాయాలతో చేయవచ్చని, కానీ అధిష్ఠానమే కొంత సమయం తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కొండా సురేఖను తొలగించిన తర్వాత బీసీ సామాజిక వర్గంలోని మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ వర్గానికి చెందిన ముగ్గురు మహిళలకు రేవంత్ రెడ్డి కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే.

**ఎవరెవరికి మంత్రిపదవి వస్తుందో?**

కేబినెట్ విస్తరణలో యాదవ సామాజిక వర్గం నుంచి ఒకరికి చోటు కల్పించే అవకాశం ఉందని విస్తృత ప్రచారం జరుగుతోంది. విస్తరణ ఎప్పుడు జరిగినా లంబాడాల నుంచి కచ్చితంగా ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉంది. ఉమ్మడి నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, వరంగల్ నుంచి మాధవరెడ్డిలలో ఒకరిని పరిగణనలోకి తీసుకోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విషయంలో కూడా ఆ పార్టీ సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేరు కూడా కొత్త టీంలో వినిపిస్తున్నప్పటికీ, మంచి జోడీగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు పదే పదే చెబుతూ వస్తున్నారు. పీసీసీ, మంత్రి పదవి రెండూ ఉండకపోవచ్చని, మంత్రివర్గంలోకి తీసుకున్నట్లయితే ప్రస్తుతం మంత్రులుగా ఉన్న వారిలో ఒకరికి ఈ బాధ్యతలను అప్పగించవచ్చని ప్రచారం ఉంది. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను కేబినెట్‌లోకి తీసుకొంటే లక్ష్మణ్ కుమార్‌కు ఈ బాధ్యతలు అప్పగిస్తారని చెప్తున్నారు. అయితే మంత్రివర్గ విస్తరణ ఇప్పట్లో లేనందున అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు జరిగే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ అభ్యర్థులపై కసరత్తు దాదాపు పూర్తి గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాలకు జరిగే ఎన్నికల కోసం 2 స్థానాలకు అభ్యర్థుల ఎంపిక దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. ముగ్గురితో కూడిన జాబితాను హైకమాండ్?కు పంపినట్లు సమాచారం. నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించిన ఎమ్మెల్సీ స్థానానికి సూర్యాపేటకు చెందిన ఆర్.సర్వోత్తమరెడ్డి, ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్, నల్గొండ జిల్లాకే చెందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్‌గౌడ్‌ల పేర్లతో కూడిన జాబితాను ఖరారు చేసినట్లు సమాచారం. ఇక్కడ ఎంపిక చేసే అభ్యర్థి ప్రభావం హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల గ్రాడ్యుయేట్ స్థానం అభ్యర్థిపై పడే అవకాశం ఉంది. ఈ స్థానం నుంచి సామ రామ్మోహన్‌రెడ్డి, గౌరి సతీశ్?, మన్నె జీవన్ రెడ్డి పేర్లను పరిగణనలోకి తీసుకొన్నట్లుగా తెలిసింది. అయితే మన్నె జీవన్ రెడ్డి గ్రాడ్యుయేట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదని తెలిసింది. నల్గొండ–వరంగల్–ఖమ్మం స్థానం నుంచి సర్వోత్తమరెడ్డిని బరిలోకి దింపితే ఇక్కడ గౌరి సతీశ్?, అక్కడ పీవీ శ్రీనివాస్ వైపు మొగ్గు చూపితే ఇక్కడ సామ రామ్మోహన్‌రెడ్డిలకు అవకాశం ఉండొచ్చని పార్టీ వర్గాల అభిప్రాయంగా ఉంది.

# కమ్యూనిటీ భవనంలో ఉంటారు ఫోన్ చేసి రమ్మంటారు.!

తెలంగాణ వ్యాప్తంగా సర్ నోటీసులు జారీ అయిన విషయం తెలిసిందే. అయితే నోటీసు జారీ అయిన ప్రతి ఓటరు ఇంటికి బీఎల్‌వోలు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఆపై వారికి నోటీసులను అందించాలని ఎన్నికల అధికారులు పదే పదే చెబుతున్నారు. అయితే ఈ ప్రక్రియ ఎక్కడా సక్రమంగా అమలు కావడం లేదు. అనేక ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఇళ్లకు వెళ్లడం లేదు. వీరంతా దగ్గరలోని ఓ కమ్యూనిటీ భవనాల్లో కూర్చొని నోటీసులు తీసుకోవాలంటూ ఓటర్లకు ఫోన్లు చేసున్నారు. దీంతో వీలైన వాళ్లు వెళ్తున్నారు. అవగాహన లేని వారు, దూర ప్రాంతాల్లో ఉంటున్న వారు ఊరుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 92.88 లక్షల మందికి నోటీసులు రూపొందించారు. అయితే ఇంకా దాదాపుగా 10 లక్షల మందికి అవి అందలేదు. మరో 40 లక్షల మందికి ఇచ్చిన నోటీసుల గడువు ముగియడంతో వాటిని రద్దు చేసినట్లు సర్ గణాంకాలు చెబుతున్నాయి.

**కమ్యూనిటీ భవనానికి వచ్చి స్లిప్ తీసుకోవాలి**

ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్‌లోని శ్రీరామ కాలనీలో నివసిస్తున్న రాజు పేరు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) నోటీసుల జాబితాలో ఉంది. ఈ తరహా సమస్య వచ్చినప్పుడు బీఎల్‌వో ఆయన ఇంటికి వచ్చి ఆయనకు నోటీసును అందించాలి. కానీ గాంధీనగర్ సామాజిక భవనం వద్దకు వచ్చి నోటీసును తీసుకోవాలంటూ బీఎల్‌వో ఫోన్ చేయడంతో రాజు అక్కడకు వెళ్లి నోటీసు అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన భార్య పేరు కూడా నోటీసుల జాబితాలోకి వచ్చింది. దీంతో ఆమెను ఇందిరానగర్ కమ్యూనిటీ భవనం వద్దకు వచ్చి స్లిప్ తీసుకోవాలని బీఎల్‌వో చెప్పారు. అయితే ఆ ప్రాంతం దూరం కావడంతో ఆమె వెళ్లలేదు.

**వాట్సప్‌లో పంపిస్తాం**

ఇదే తరహాలోనే మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్‌నగర్‌కు చెందిన సరిత పేరు నోటీసుల జాబితాలో ఉన్నట్లు ఆన్‌లైన్‌లో కనిపిస్తోంది. బీఎల్‌వోకు ఫోన్ చేస్తే స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చి నోటీసులు తీసుకోవాలని చెప్పారు. తీరా అక్కడికి వెళ్తే అడగగా వారి వద్ద నోటీసు కాపీ లేదని, వాట్సప్‌లో పంపిస్తామని అధికారులు చెప్పడంతో ఆమె ఖాళీ చేతులతోనే వెనుదిరిగారు.

**హైదరాబాద్‌లో మరింత ప్రభావం**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 10 వేల పోలింగ్? స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 38 లక్షల 94 వేల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. అయితే 7.03 లక్షల మందికి నోటీసులు సిద్ధమయ్యాయి. అయినా వాటిని పంపిణీ చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇంకో 18 లక్షల మంది ఓటర్ల నుంచి నోటీసులకు సమాధానం లేదు. ఓటర్లకు నోటీసులు వచ్చినట్లు తెలియకపోవడం, బీఎల్‌వోలు వాటిని నేరుగా అందించకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని చెప్పొచ్చు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి గుర్తింపు పత్రాలు సక్ర మంగా లేకపోవడంతో అనేక మంది బీఎల్?వోలు ఏదో ఒక చోట కూర్చొని ఫోన్లు చేస్తున్నారు. తర్వాత నోటీసులు తీసు కొని వెళ్లాలని వారు చెప్పడంతో ఓటర్లు కూడా ఆసక్తి చూపడ ం లేదు. మరికొంత మంది పరిస్థితి విభిన్నంగా ఉంది. కొంత మందిలో పని పోతుందన్న భయం, మరికొంత మంది దగ్గర నిర్దేశిత గుర్తింపు పత్రాలు సక్రమంగా లేకపోవడం వంటివి కూడా ఓటర్ల అనాసక్తికి కారణాలుగా చెప్పవచ్చు. చిరునా మాలు లభించడం లేదు బీఎల్‌వోలు నోటీసులను నేరుగా ఇళ్లకు వెళ్లి ఓటర్లకు అందించి అవగాహన కల్పిస్తే కొంత ఫలి తం ఉంటాయని ఓటర్లు, రాజకీయపార్టీల నాయకులు అంటు న్నారు. అయితే ఓటర్ల ఇంటి చిరునామాలు తమకు లభిం చడం లేదని, అందుకే ఫోన్ల ద్వారా సమాచారం ఇస్తున్నామని హైదరాబాద్‌కు చెందిన ఓ బీఎల్‌వో చెబుతున్నారు. గ్రామీణ జిల్లాల్లోని పలువురు ఓటర్లు ఓటర్లు స్థానికంగా ఉండటం లేదన్నారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాల్లో నివసిస్తుండడమూ ఇందుకు కారణంగా చెప్పవచ్చు.

## ఏపీ, కర్ణాటక పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎప్పుడూ డైవర్షన్ డ్రామాలు ఆడుతుంటారని దుయ్యబట్టారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని, ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఏపీ, కర్ణాటక ప్రభుత్వాల పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారని దుయ్యబట్టారు. ఇక యాదాద్రి పవర్ ప్లాంట్‌పై కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సిమెంట్ పరిశ్రమలకు అవసరమైన యాష్ (బూడిద) అవసరాలను దృష్టిలో ఉంచుకునే దాన్ని దామరచర్లలో ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ఎండిపోతున్న పొలాలు సీఎం రోజువారీ డ్రామాలతో పండవని, ఇప్పటికైనా అనవసరపు పనులు మాని పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు. పాలిచ్చే ఆవులాంటి ట్రాన్స్‌కోను తన సన్నిహితులకు కట్టబెట్టేందుకు సీఎం రేవంత్ కుట్ర పన్నుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. దేశంలో ఢిల్లీ, ముంబై, ఒడిశా వంటి ప్రాంతాల్లో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించిన చోట ప్రజలపై విపరీతమైన భారం పడిందని అన్నారు.

# పట్టభద్రుల పోరు.. ఎర్రసైన్యం దారేటు?

తెలంగాణ రాజకీయం ప్రస్తుతం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ 'పెద్దల సభ' స్థానాలను కైవసం చేసుకునేందుకు రకరకాల వ్యూహాలకు పదును పెడుతుండగా, అందరి చూపు ఇప్పుడు వామపక్షాల వైపే మళ్లింది. రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక వర్గాల మద్దతు కలిగిన సీపీఐ, సీపీఎం పార్టీలు ఈ పోరులో ఎలాంటి దారి ఎంచుకోబోతున్నాయనేది రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో అవగాహన కుదుర్చుకుని ముందుకు సాగిన వామపక్షాలు, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి అదే బంధాన్ని కొనసాగిస్తాయా లేక సొంతంగా బరిలోకి దిగుతాయా అనేది ప్రధాన ప్రశ్నగా మారింది. పట్టభద్రుల స్థానాల్లో వామపక్షాలకు, ఉపాధ్యాయ సంఘాలకు సాంప్రదాయకంగా ఉండే బలమైన ఓటుబ్యాంకు ఇతర ప్రధాన పార్టీల గెలుపోటములను శాసించే స్థాయిలో ఉంటుంది. దాంతో ఎర్రజెండా ఏ వైపు మొగ్గు చూపినా ఫలితాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. కాంగ్రెస్, వామపక్షాల మధ్య గత కొంతకాలంగా సత్సంబంధాలు కొనసాగుతున్నప్పటికీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల విషయానికి వస్తే కాంగ్రెస్ తన సొంత అభ్యర్థులను నిలబెట్టే యోచనలో ఉంది. దీంతో సీట్ల సర్దుబాటుపై సస్పెన్స్ నెలకొంది. సీపీఐ, సీపీఎం కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపుతాయా లేక కాంగ్రెస్ మద్దతును కోరతాయా అనే దానిపై ఎడతెగని చర్చలు సాగుతున్నాయి. మరోవైపు, నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగుల డిమాండ్లు, విద్యా రంగంలోని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న వామపక్షాలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకున్న క్షేత్రస్థాయి బలాన్ని చాటుకోవాలని భావిస్తున్నాయి. ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. మొత్తానికి ఈ పెద్దల పోరులో ఎర్రజెండా తన మార్క్‌ను ఎలా చూపుతుంది, కాంగ్రెస్‌తో పొత్తుతో ముందడుగు వేస్తుందా లేక ఒంటరిగానే సత్తా చాటుతుందా అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

# నవంబర్‌లో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వ్యక్తం చేసిన అభ్యంతరాలు, అలాగే అంతర్జాతీయ, జాతీయ నిపుణుల కమిటీలు ఇచ్చిన సూచనలు, నివేదికలను ప్రభుత్వం సమగ్రంగా పరిగణనలోకి తీసుకుందని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు భద్రత, నిలకడకు సంబంధించి అన్ని రకాల సాంకేతిక కోణాలను అధ్యయనం చేసిన తర్వాతే పునరుద్ధరణ చర్యలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. పునరుద్ధరణ పనుల్లో భాగంగా బ్యారేజీల వద్ద స్టిల్లింగ్ బేసిన్లను మరింత పొడిగించడంతో పాటు, నీటి ప్రవాహ ఒత్తిడిని తట్టుకునేలా కొత్తగా కట్ ఆఫ్ వాల్స్‌ను నిర్మించనున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. బ్యారేజీలకు ఎలాంటి ప్రమాదం రాకుండా భవిష్యత్తులో కూడా ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన ఈ మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా భావిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు.

# మితిమీరి పెయిన్ కిల్లర్స్ వాడొద్దు దీర్ఘకాలిక అనారోగ్యాలు తప్పవు

కాస్త తలనొప్పి అనిపించగానే పెయిన్ కిల్లర్. ఒక్క రోజులో జలుబు తగ్గలేదంటే యాంటీ బయాటిక్స్. ఇలా ఒక్కసారి కాదు. ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఇదే పరిష్కారం. అన్నింటికీ ఇవే మందులు అన్నట్టుగా అయిపోయింది. అసలు అవి వాడొచ్చా లేదా? వాడితే ఎంత మోతాదులో ఉండాలి? అనే అవగాహన ఎంత మందికి ఉంటోంది? పైగా చాలా మంది సొంత వైద్యం చేసుకుంటారు. వాళ్లు వీళ్లు చెప్పినవి, లేదా గూగుల్‌లోనో, యూట్యూబ్‌లోనో చూసినవి గుర్తు పెట్టుకుంటారు. అవి వాడితేనే సమస్య తగ్గుతుందని నమ్ముతారు. తెలిసిన మెడికల్ షాప్‌నకు వెళ్లి అవే మందులను కొనుక్కుని వాడుతుంటారు. ఎక్కడా వైద్యుల సలహా కానీ, సూచన కానీ ఉండడం లేదు. పెయిన్? కిల్లర్స్? వాడితే కిడ్నీలకు ఎఫెక్ట్? : సొంత వైద్యం మంచిది కాదు అని ఎంత మంది ఎన్ని రకాలుగా చెప్పినా పెద్దగా పట్టించుకోవడం లేదు చాలా మంది. ఈ నిర్లక్ష్యం వల్లే అతిగా పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ వాడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్–సీడీఎస్?సీఓ ఓ ఆందోళనకరమైన విషయం చెప్పింది. పెయిన్ కిల్లర్స్ లేదా యాంటీ బయాటిక్స్ వీటిలో ఏది మితిమీరి వాడినా కిడ్నీలు దెబ్బ తినడం ఖాయం అని స్పష్టం చేసింది. దీర్ఘకాలిక జబ్బులు వచ్చే ముప్పు ఉందని హెచ్చరించింది. ఈ మెడిసిన్ ఎలా వాడాలో ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేసింది. ఏయే మందులు వాడితే కిడ్నీలకు ఎలాంటి ఇబ్బందులు వస్తాయో చాలా స్పష్టంగా వివరించింది డ్రగ్స్ రెగ్యులేటరీ. నాన్ స్టెరోడియల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్ – ఎన్?ఎస్?ఏఐడీ లను ఎక్కువగా తల నొప్పి, జ్వరం, ఒళ్లు నొప్పులకు వాడుతుంటారు. ఐబూప్రొఫెన్, అసిక్లోఫెనాక్ లాంటివి ఇందుకు ఉదాహరణలు. ఈ మందుల పేర్లు చాలా మందికి తెలియడం, అవి బాగా పని చేస్తాయన్న నమ్మకం ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో వినియోగిస్తారు. పెద్దగా చదువుకోని వారు కూడా మెడికల్ షాప్‌నకు వెళ్లి ఫలానా మెడిసిన్ కావాలని అడిగి మరీ తెచ్చుకుంటున్నారు. అంటే ఈ మందుల పేర్లు జనాల్లోకి ఎంతగా చొచ్చుకుపోయాయో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇవి వాడడం వల్ల మూత్రపిండాలకు రక్త సరఫరా ఆగిపోతుంది. దీర్ఘకాలం పాటు వినియోగిస్తే కిడ్నీ పని తీరుపై ప్రతికూల ప్రభావం తప్పదు. ఎవరైతే ఎక్కువగా నీరు తాగరో వారికి ఇంకా ప్రమాదం. ఇక వృద్ధులు, ఇప్పటికే డయాబెటిస్, హైబీపీ లాంటివి ఉన్న వారికి ఈ మందుల వాడకం మరింత చేటు చేసే ముప్పు ఉంటుందని డ్రగ్స్ రెగ్యులేటరీ క్లియర్‌గా చెప్పింది. కొన్నిసార్లు ఈ సమస్యలు చేయి దాటి పోతుండొచ్చు అని, వాటిని పరిష్కరించడానికి కూడా వీలు లేకపోవచ్చు అన్నది ఈ రెగ్యులేటరీ చెప్పిన మరో విషయం. రక్త సరఫరా తగ్గే అవకాశం : నాన్ స్టెరోడియల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్ వాడినప్పుడు అవి ప్రోస్టాగ్లాండిన్స్ అనే నేచురల్ కెమికల్స్ ఉత్పత్తి కాకుండా అడ్డుకుంటాయి. దీంతో పాటు కిడ్నీలకు రక్త సరఫరా తగ్గిపోతుంది. ఈ కారణంగా ఫ్లూయిడ్ రిటెన్షన్ పెరుగుతుంది. అంటే ఒంట్లో నీరు చేరడం మొదలవుతుంది. అంతే కాదు. రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కిడ్నీలకు ఆక్సిజన్ కూడా అందదు. ఇది చాలా ప్రమాదకరం. దీర్ఘకాలం పాటు ఈ పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ వినియోగిస్తే ఉన్నట్టుండి కిడ్నీలు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో నయం చేయలేని జబ్బులూ వచ్చే అవకాశముంటుంది.

ఇక యాంటీ బయాటిక్స్ ప్రభావమూ కిడ్నీలపై గట్టిగానే ఉంటుంది. అమినోగ్లైకోసైడ్స్, గ్లైకోపెప్టైడ్స్ లాంటి మెడిసిన్స్‌తో మూత్రపిండాలు దెబ్బ తింటాయి. ఇక్కడ మరో ప్రమాదమేంటంటే కొన్ని రకాల ఓరల్ యాంటీబయాటిక్స్ వల్ల కిడ్నీలలో అలెర్జిక్ రియాక్షన్ వస్తుంది. మూత్ర పిండాల్లోని ఫిల్టర్స్ వాపునకు గురవుతాయి. వైద్యుల సలహా లేకుండా డోస్‌కు మించి యాంటీ బయాటిక్స్ వాడితే కిడ్నీలు ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. అదే సమయంలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ కూడా పెరిగి రానురాను మందులు పని చేయకుండా పోతాయి. సాధారణంగా కిడ్నీలకు ఎక్కువ మొత్తంలో రక్త సరఫరా అవుతుంటుంది. శరీరంలోని వ్యర్థాలు ఇక్కడే ఫిల్టర్ అవుతాయి. మూత్ర పిండాలు బాగా పని చేస్తేనే శరీరంలో ఫ్లూయిడ్స్, ఎలక్ట్రోలైట్స్ బ్యాలెన్స్ సరిగ్గా ఉంటుంది. ఎప్పుడైతే యాంటీ బయాటిక్స్ అతిగా వాడతారో అప్పుడు ఈ బ్యాలెన్స్ అదుపు తప్పుతుంది. ఇప్పటికే కిడ్నీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికైతే ఇంకా ముప్పు తప్పదు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను, పోరాట చరిత్రను యువత తెలుసుకోవాలి

-వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం
-బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 26 సెప్టెంబర్





తెలంగాణ సాయుధ పోరాటంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయమని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి శనివారం మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు వద్ద ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. ఆంజనేయులు లు మాట్లా డుతూ.. నాటి సామాజిక పరిస్థితుల్లో పేదలు, రైతులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఐలమ్మ తిరుగుబాటు చేశారని గుర్తుచేశారు. భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థకు ఎదురొడ్డి నిలిచి తన హక్కుల కోసం పోరాడిన ఆమె ధైర్యం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు.ఐలమ్మ పోరాటం ఒక్క వ్యక్తి కోసం మాత్రమే కాకుండా అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం సాగిన ఉద్యమానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా వెనక్కి తగ్గకుండా అన్యాయాన్ని ప్రశ్నించిన ఆమె తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ ఆశయాలను, పోరాట చరిత్రను యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక అసమానతల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి. కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కోకన్వీనర్ గడ్డమీది.కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్లు భీమరి. కిషోర్ మాయ. మల్లేశం, ఆర్కే.శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, లింగారెడ్డి, మోచి. కిషన్, సాదిక్, ఇస్మాయిల్, వేణు, యువ నాయకులు కసాపురం. కిరణ్, చేదల అరుణ్, ఎంబిపూర్ మహేష్ మరియు రజక సంఘం నాయకులు విజయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులు జారీ అయినా ఆగని నిర్మాణం

-1/70 నిబంధనలపై విచారణకు డిమాండ్
-నోటీసులు జారీ అయినా ఆగని నిర్మాణం.. 1/70 నిబంధనలపై విచారణకు డిమాండ్
-చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో బహుళ అంతస్తుల నిర్మాణంపై ఆరోపణలు
-భూమి గ్రామ కంటానికి సంబంధించినదిగా ఆర్టీఏ ద్వారా గ్రామ కార్యదర్శి వివరణ
-నిష్పక్షపాత విచారణ జరపాలని ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు డిమాండ్

చుంచుపల్లి, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):





చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణం వివాదాస్పదంగా మారిందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత నిర్మాణానికి సంబంధించి గ్రామపంచాయతీ అధికారులు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆదివాసీ రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు ఆరోపించారు. పంచాయతీ వర్గాల సమాచారం ప్రకారం, విద్యానగర్ కాలనీ పరిధిలో చిమ్మని రామకృష్ణ, చిమ్మని మనోహర్‌లకు చెందినదిగా చెబుతున్న స్థలంలో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. నిర్మాణంపై అధికారులు నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేయాలని సూచించినట్లు సమాచారం. అయినప్పటికీ సెల్లార్‌తో పాటు బహుళ అంతస్తుల నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు క్షేత్రస్థాయిలో కనిపిస్తోందని కోరం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

**గ్రామ కంటం భూమిగా ఆర్టీఏ ద్వారా వివరణ**

ఈ వ్యవహారంలో మరో కీలక అంశంగా సదరు భూమి వర్గీకరణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామ సెక్రటరీ ఆర్టీఏ ద్వారా ఇచ్చిన వివరణలో సదరు భూమి గ్రామ కంటానికి సంబంధించినదిగా పేర్కొన్నట్లు సమాచారం. దీంతో ఆ భూమిపై వ్యక్తిగత హక్కులు, యాజమాన్య వివరాలు, భూమి వినియోగం, నిర్మాణానికి అనుమతుల మంజూరు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆదివాసీ నాయకుడు కోరం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

**1/70 నిబంధనలపైనా స్పష్టత ఇవ్వాలి**

కొత్తగూడెం జిల్లా షెడ్యూల్డ్ ఏరియా పరిధిలో ఉన్న నేపథ్యంలో 1/70 భూ బదలాయింపు నిబంధనల అంశాన్ని కూడా అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సదరు భూమి స్వభావం, యాజమాన్య హక్కులు, గతంలో జరిగిన బదలాయింపులు, ప్రస్తుతం నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాలపై సంబంధిత అధికారులు రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని కోరారు.

అదేవిధంగా సెల్లార్‌తో కూడిన బహుళ అంతస్తుల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, భవన నిర్మాణ నిబంధనల అమలు, భూమి వినియోగ అనుమతులు తదితర అంశాలపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

**నోటీసుల తర్వాత కూడా నిర్మాణం ఎలా కొనసాగుతోంది?**

కోరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు కనిపించడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. నోటీసుల అమలు ఎందుకు జరగలేదో అధికారులు స్పష్టం చేయాలని, నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులు, భూమి హక్కుల పత్రాలను పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, భూమి గ్రామ కంటానికి సంబంధించినదిగా అధికారిక వివరణ ఉన్న నేపథ్యంలో ఈ అంశాన్ని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు.

**నిర్మాణదారుల వివరణకు అవకాశం**

ఈ ఆరోపణలకు సంబంధించి నిర్మాణదారుల వివరణ తెలుసుకునేందుకు తెలంగాణ పత్రిక ప్రయత్నించింది. వారి సంప్రదింపు వివరాలు అందుబాటులోకి రాలేదు. నిర్మాణదారుల వద్ద భూమి హక్కులకు సంబంధించిన పత్రాలు, నిర్మాణ అనుమతులు లేదా ఇతర అధికారిక ఆధారాలు ఉంటే వారి వివరణను కూడా ప్రచురించేందుకు తెలంగాణ పత్రిక సిద్ధంగా ఉంది.

# పాండవుల గుట్టను మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

- ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక ) సెప్టెంబర్ 26




సెప్టెంబర్ 26 ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలేగిరి గ్రామ శివారులో ఉన్న చారిత్రక, ప్రకృతి సౌందర్యానికి నిలయమైన పాండవుల గుట్ట వద్ద జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ గౌడ్, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రకృతి సంపద, చారిత్రక వారసత్వం, సాంస్కృతిక వైభవం కలిగిన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. పాండ వుల గుట్టకు చారిత్రక, పురావస్తు ప్రాధాన్యతతో పాటు అపూర్వమైన ప్రకృతి అందాలు ఉన్నాయని,ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అజంతా,ఎల్లోరా గుహలను తలపించేలా ఉన్న పాండవుల గుట్టలో పురాతన శిలాచిత్రాలు, మహాభారత కాలాన్ని గుర్తు చేసే ఆనవాళ్లు కనిపిస్తాయని, సమీపంలో ఉన్న కోనేరు ఈ ప్రాంత ప్రత్యేకతను మరింత పెంచుతోందని వివరించారు.అలాగే పాండవుల గుట్ట సమీపంలోని బుగులోని వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గుట్టపైకి వెళ్లే మెట్లను వెడల్పు చేయడం, యాత్రికులకు నీడ కల్పించే విధంగా పిల్లర్లు ఏర్పాటు చేసి స్లాబ్ నిర్మించడం కోసం రూ.4 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. బుగులోని జాతరకు హాజరయ్యే భక్తుల రాకపోకలు సులభతరం చేసేందుకు రహదారి అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.10 కోట్ల నిధులు కేటాయిం చినట్లు వెల్లడించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం కేవలం వేడుకలకే పరిమితం కాకుండా మన ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పరిరక్షించడం, పరిశుభ్రంగా ఉంచడం, వాటి చారిత్రక ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక కళాకారులు, చేతివృత్తిదారులు, చిన్న వ్యాపారులు, మహిళా సంఘాలకు కూడా ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు అధికారులు పాండవుల గుట్ట పరిసర ప్రాంతాలను సందర్శించి అక్కడి సహజసిద్ధమైన రాతి నిర్మాణాలు, పురాతన ఆనవాళ్లు, ప్రకృతి అందాలను పరిశీలిం చారు. పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి, పర్యాటకశాఖ అధికారులు, కొడవటంచ ఆలయ కమిటీ చైర్మన్ నాయినేని సంపత్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీ ఢీకొని యువకుడు మృతి

రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 26 తెలంగాణ దినపత్రిక ప్రతినిధి



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ ఎన్ హెచ్ 44 లో మహబూబ్నగర్ నుంచి షాద్నగర్ ఎంఅ కంపెనీకి వస్తుండగా వికారాబాద్ జిల్లా మండలము దౌల్తాబాద్ గ్రామము దేవూరు పసులాబాద్ గ్రామానికి చెందిన కటికే మోహిత్ కుమార్ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు ఎన్ హెచ్ 44 షాద్నగర్ బైపాస్ లో బైక్ పై వస్తుండగా వెనకాల నుంచి లారీ ఢీకొట్టడంతో అక్కడక్కడే మృతి చెందాడు లారీ తో లారీ డ్రైవర్ పరారయ్యాడు వారి కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు కటికే రోహిత్ కుమార్ కు తొమ్మిది నెలల భార్య గర్భవతి ఉంది కుమారుడు శ్రీ విత్ రెండు సంవత్సరాలు ఉన్నాడు బీద కుటుంబం కంపెనీ యజమాన్యం కుటుంబాల ఆదుకోవాలని లారీ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు షాద్నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టంకు షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం





కల్వకుర్తి నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ దినపత్రిక ప్రతినిధి

తలకొండపల్లి మండలం కేంద్రంలో చలి చీమల రామచంద్రయ్య గారు పరమేశ్వరి గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబానికి ఒక్కొక్కరికి 3000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ మాజీ సర్పంచ్ లలిత జోతయ్య ఉప సర్పంచ్ నూకంకోటేశ్వర్ ముదిరాజ్ వార్డు మెంబర్స్ కనుక వెంకటయ్య వెంకటేష్ యాదవ్ జంగయ్య ఆంజనేయులు రవికుమార్ దశరథం విటల్ డాక్టరు రమేష్ యాదయ్య మల్లేష్ నరసింహ మల్లేష్ కుమార్ శీను యాదగిరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్టీలు సిమెంటు అందజేత



కల్వకుర్తి నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ దినపత్రిక ప్రతినిధి

తలకొండపల్లి మండలంలో లింగారావుపల్లి గ్రామపంచాయతీ టేకూరి భగవత్ తండ్రి పేరు వెంకటయ్య మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా పూర్తి స్లాబ్ నిర్మాణం కొరకు స్టీలు సిమెంటు ఇవ్వడం జరిగింది . ఈరోజు నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం స్టీల్ సిమెంటు ఇప్పించడం జరిగింది . ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల్ వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకటరెడ్డి మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్ దగ్గుల కృష్ణారెడ్డి శేఖర్ గౌడ్, వార్డు నెంబర్ బండగల జంగయ్య యాదయ్య గ్రామ అధ్యక్షుడు యాదయ్య బాలు రెడ్డి రామచంద్రయ్య భక్తి యాదయ్య రవి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

-రెండో విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 2,000 ఇళ్లు మంజూరు



**జగిత్యాల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 2000 ఇళ్లు మంజూరైన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవోలతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండో విడతలో మంజూరైన ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బీసీ, ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు కేటాయించిన కోటా ప్రకారం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండ పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యప్రణవ్ ఎంపిడిఓలు రమాదేవి చిరంజీవి వాసవి భీమేష్ నీరజ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్‌గా బెక్కం జనార్ధన్



**జగిత్యాల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):**

హన్మకొండ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా బెక్కం జనార్ధన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కార్యకర్తలు ఆయనకు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఆయనకున్న అనుభవం పట్టుదల నాయకత్వ లక్షణాలతో అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బాధ్యత పెరిగింది పోరాటం మరింత పదునెక్కింది అంటూ జనసేన శ్రేణులు పేర్కొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శం

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):**



భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జగిత్యాల చింతకుంట వద్ద జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కమిషనర్ సత్యప్రణవ్ ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి కో-ఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్ కౌన్సిలర్లు పంబాల సుజాత రాము బొల్లరపు స్వప్న గిరీదర్ బడుగు పద్మ రాజేందర్ గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్ సిరిపురం శ్రీలత శ్రీనివాస్ షాహిన్ బేగం అఫ్రోజ్ దుమాల రాజ్ కుమార్ పిట్ట ధర్మరాజు చీటి లక్ష్మీ నారాయణ ఆయుబ్ ఖాన్ కూతురు శేఖర్ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ రజక సంఘం అధ్యక్షుడు పోషాలు కార్యదర్శి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ రైతాంగ పోరాట మాతృమూర్తి

-ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:**

**(తెలంగాణ పత్రిక): సెప్టెంబర్ 26**



తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం, కలెక్టర్ కార్యాలయం ఐడీఓసీలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే లిగండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న దోపిడీ, దొరల అణచివేత, బహుజన వర్గాలపై జరిగిన వివక్ష, మహిళలు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటం కేవలం భూమి కోసం మాత్రమే కాకుండా ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సాగిన మహోన్నత ఉద్యమమని పేర్కొన్నారు. తాము సాగు చేస్తున్న భూములపై హక్కులు సాధించాలనే సంకల్పంతో పేదలు, రైతులు, కూలీలు సంఘటితమై పోరాడిన చారిత్రక సందర్భంలో చాకలి ఐలమ్మ ముందుండి నాయకత్వం వహించి విజయం సాధించిందని ఎమ్మెల్యే తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో ఆమె పోషించిన పాత్ర తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆమె చూపిన ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. సామాజిక న్యాయం, భూ హక్కులు, మహిళా సాధికారత కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికీ ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని చెప్పారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రైతాంగ పోరాట స్ఫూర్తిని, మహిళా నాయకత్వ గొప్పతనాన్ని, అణగారిన వర్గాల హక్కుల సాధన గాథలను కొత్త తరాలకు పరిచయం చేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ, మహిళా సాధికారత అనే విలువలను గుర్తు చేసే ప్రేరణాత్మక దినోత్సవంగా ఈ జయంతి నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, సంబంధిత శాఖ అధికారులు,భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, రజక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళ శక్తికి స్ఫూర్తి

-జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్

**జగిత్యాల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):**



వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తి దాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజాగౌడ్ అన్నారు. శనివారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజాగౌడ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా భూమి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. సమాజహితం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తి వారి త్యాగాలు గొప్పతనం ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ అధికారి జయరాజ్ కలెక్టరేట్ ఏవో కిషన్ రజక సంఘ నాయకులు జిల్లా అధికారులు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల హక్కులు సామాజిక న్యాయం కోసం చాకలి ఐలమ్మ పోరాటం

-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**జగిత్యాల, సెప్టెంబర్ 26( తెలంగాణ పత్రిక ):**




పేదల హక్కులు సామాజిక న్యాయం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్తాయిగా నిలిచిపోయిందని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి ప్రజల హక్కులు సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి అదనపు ఎస్పీ చేతన్ నితిన్ పోలీస్ అధికారులు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులు సామాజిక న్యాయం పేదల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె ధైర్యసాహసాలు పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆమె ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం న్యాయం ఆత్మగౌరవం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, ఆర్.ఐ వేణు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్లుల్ల గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**జగిత్యాల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):**





జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సామాజిక ఆర్థిక వివక్షను ఎదుర్కొంటూ తన హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. భూస్వామ్య దోపిడీ అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె చూపిన ధైర్యం తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి కోసం జరిగిన పోరాటం కాదని అణగారిన వర్గాల ఆత్మగౌరవం హక్కుల కోసం సాగిన పోరాటమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఆమె పోరాట స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వెల్లుల్ల గ్రామంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతిని ధులు నాయకులు రజక సంఘం ప్రతినిధులు గ్రామ స్తులు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగిన వినాయక విగ్రహాల నిమజ్జనం

-ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా నిమజ్జన ప్రక్రియ పూర్తి

-శోభాయాత్రలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలతో పర్యవేక్షణ.

-క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,26, తెలంగాణ పత్రిక.**



ఈనెల 14వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో వ్యాప్తంగా సమిష్టి కృషితో అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా,ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.జిల్లాలో 2200 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సిబ్బంది సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ గారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన 11 రోజులపాటు 24 గంటలు క్షేత్రస్థాయి లో పనిచేసే పోలీస్ అధికారులు,సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.నిమజ్జనం విజయవంతంగా, ప్రశాంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.

# మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా భూమి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదా



యకంగా నిలిచారని గుర్తు చేశారు సమాజహితం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తి వారి త్యాగాలు గొప్పతనం ప్రజలకు తెలియజేయాలని అన్నారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా



నిలిచి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈకార్యక్రమంలో రజక సంఘం కుల బాంధవులు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పర్యాటక ప్రాంతాలపై విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలి






-చారిత్రక, పర్యాటక ప్రదేశాలను సంరక్షించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నాంపల్లిలో జిల్లా యువ టూరిజం క్లబ్ పోటీలు

-యువత, విద్యార్థులకు బహుమతుల అందజేత

వేములవాడ, సెప్టెంబర్ -26, తెలంగాణ పత్రిక.

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై యువత, విద్యార్థులు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా వేములవాడ మండలం నాంపల్లి గుట్టపై జిల్లా యువ టూరిజం క్లబ్ పోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. వీ టీ ఏ డీ ఏ ఆద్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానాన్ని పరిశీలించారు.పోటీల్లో ప్రతిభ చూపిన స్కూల్, కాలేజ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డులు జిల్లా కలెక్టర్ అందజేసి.. అభినందించారు.ఈ సందర్భంగా బుర్రకథ, పిట్టల దొర ప్రదర్శన, పలువురు విద్యార్థుల ప్రసంగం ఆకట్టుకుంది.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత చదువుతోపాటు ఏదైనా ఒక రంగంలో తమ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. దీంతో అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందని వివరించారు. యువత, విద్యార్థులు పరిసరాల పరిజ్ఞానం, కరెంట్ అఫైర్స్ పై అవగాహన కోసం దినపత్రికలు చదవాలని, లైబ్రరీలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, పర్యాటకులను ఆకర్షించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, నాంపల్లి గుట్ట, ఫారెస్ట్ అర్బన్ పార్క్ తదితర ప్రాంతాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఖ్యాతిని చాటాలని ఆకాంక్షించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం రూ.250 కోట్ల అభివృద్ధి, విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గుడి చెరువు బండ్ పార్క్ సుందరంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.ప్రతి దేశ ఆర్థిక వ్యవస్థలో టూరిజం కీలకమని స్పష్టం చేశారు. యూరప్ ఖండం, ఆసియా ఖండంలోని పలు దేశాలకు ప్రధానంగా టూరిజం ఆదాయం చాలా వస్తుందని తెలిపారు. దేశంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలు ఉన్నాయని వివరించారు. యువత, విద్యార్థులు తమ పరిధిలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాలను పరిరక్షించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పిలుపు నిచ్చారు. దీంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు వస్తాయని, వ్యాపారం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఉపాధి కల్పన శాఖ అధికారి నిర్మల, డీటీసీపీఓ అన్సార్, తహసీల్దార్ జయంత్, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలుబాక హైస్కూల్‌లో పిల్లల పార్లమెంట్ శిక్షణ కార్యక్రమం

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్ 26, తెలంగాణ పత్రిక ::

వెంకటాపురం మండలం లోని ఆలుబాక పంచాయతీ జడ్పీ పి ఎస్ పాఠశాలలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆలుబాక హైస్కూల్‌లో పిల్లల పార్లమెంట్ సభ్యులకు టాలెంట్ డెవలప్‌మెంట్, పుస్తక పఠనం మరియు నాయకత్వ నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్.పి.పి.ఎస్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థురాజు పాల్గొని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా పిల్లలకు పిల్లల పార్లమెంట్ సభ్యుల బాధ్యతలు, నాయకత్వ లక్షణాలు, పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యాలు, బృందంగా పనిచేయడం, సమస్యలను గుర్తించి



పరిష్కరించుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలు ప్రతిరోజూ పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని, తమలోని ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని, పిల్లల పార్లమెంట్ ద్వారా గ్రామంలోని సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాఫేడ్ సంస్థ కోఆర్డినేటర్ గొంది హనుమంత్ కాఫేడ్ సంస్థ



యానిమేటర్స్ ప్రశాంత్ నరేష్ ఉష ఇందిర పద్మ పాఠశాల ఉపాధ్యాయులు, నాగలక్ష్మి సిహెచ్ షర్మిల ప్రసాదు రమేష్ రామదాసు పరమేశ్వరరావు నాగర్జున రవి వర్మ పిల్లల పార్లమెంట్ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం మరియు సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ఏరియా నందు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు శనివారం న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ హాజరయ్యారు.దముందుగా వారు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి ఘనంగా పూలమాలతో పూలతో నివాళులు అర్పించారు వారితో పాటు యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించారు అనంతరం ఈ సంధర్భముగా జిఎం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ రైతాంగ ఉద్యమంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు ఆత్మగౌరవానికి ప్రతీక అయిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఇక్కడ ఇంత ఘనముగా



జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందని, చాకలి ఐలమ్మ అణచివేత, భూస్వామ్య దోపిడీకి, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, హక్కులకోసం ధైర్యంగా నిలిచి, పేదలు, రైతులు, మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ జీవితం చిరస్మరణీయం



అని తెలిపారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకల ద్వారా ఆమె ధైర్య సాహసాలను, చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో జరిగే అన్యాయాలను ఎదురించి నిలబడాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం ఎం.గోవిందరావు కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్ర ంలో శనివారం రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టా ండ్ ఆవరణలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘ అధ్యక్షుడు లింగంపల్లి రవి, గ్రామ సర్పంచ్ ఎం. రాజు, సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. భూమి కోసం, హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దుర్శెట్టి లింగం, దుర్శెట్టి బాలయ్య, తెలంగాణ శీను, బ్యాంకు రాజు, అంతగిరి వినయ్, మాజీ వార్డు సభ్యుడు అంతగిరి భాస్కర్, అంతగిరి శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు ధీరజ్‌కు సన్మానం



తానూర్:26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఝరి(బి) గ్రామంలో మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఝరి(బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని హిందీ ఉపాధ్యాయుడు ధీరజ్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. యువ నాయకుడు గైక్వాడ్ సాయినాథ్ శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అలేఖ్య రెడ్డి, ఉపాధ్యాయులు నాగేందర్, ఓం ప్రకాష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విడిసి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో ఒక వంద 31వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా రజక సంఘం చైర్మన్ అండ్ వైస్ చైర్మన్ రజక సంఘ సభ్యులు విడిసి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని శనివారం చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు ఇందులో గ్రామ సర్పంచ్ బ్యాగరి రోజా సుధాకర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వరంగల్ జిల్లాలో మారుమూల గ్రామంలో పుట్టి అప్పటి కాలంలో దొరల కింద పనిచేయడం ఎందుకని ఒక ఎకరం భూమిని తీసుకుని సాగు చేసుకుని దానితో ఇంకొక్క మూడు ఎకరాల భూమిని లీజుకు తీసుకొని వ్యవసాయం చేసే కార్యక్రమంలో దొరలు చాకలి ఐలమ్మను అడ్డగించి ఈ భూమి నువ్వు ఎందుకు చేస్తున్నావు మాకు పక్క మీయొక్క భూమికి సీస్టు కట్టాలని ఆమెని నిలదీయగా అప్పుడు చాకలి ఐలమ్మ దొరలకు నేను ఎందుకు మీకు సిస్టు కట్టాలి అని నేను కట్టను మీ కింద ఎందుకు నేను బానిసత్వంగా పని చేయాలని చెప్పి అప్పుడు సమర యోధురాలిగా మారింది అప్పటినుండి ఇప్పటివరకు చాకలి ఐలమ్మ నీ స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు అంతేకాకుండా భారత రాజ్యాంగం నిర్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కూడా ఆదర్శంగా తీసుకోవచ్చని చెప్పేసి సర్పంచ్ రోజా సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరి కృష్ణ గ్రామ పంచాయతీ సెక్రెటరీ కిరణ్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి వి డి సి చైర్మన్ మంద సాయంధర్ వైస్ చైర్మన్ మహేష్ క్యాషియర్ లక్ష్మణ్ వీడిసి సభ్యులు చింతపండు నరసయ్య మొగులానా దమ్మ మహేష్ పోతన్న భూమన్న చిన్నయ్య నరసయ్య అశోక్ సాయన్న ఇస్తారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక



# జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,26, తెలంగాణ పత్రిక.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలిగా, సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారన్నారు. బానిసత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి సమాజంలో చైతన్యాన్ని నింపిన వీరనారి చాకలి ఐలమ్మని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఎస్పీ వెంట ఆర్.ఎస్.ఐ శ్రవణ్ యాదవ్, కార్యాలయ సిబ్బంది , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

-నివాళులర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 26, తెలంగాణ పత్రిక.

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేపట్టగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

వేములవాడ, సెప్టెంబర్,26, తెలంగాణ పత్రిక.



వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని వేములవాడ పట్టణ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ. చాకలి ఐలమ్మ పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. నాటి సామాజిక పరిస్థితుల్లో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిం దన్నారు. ఐలమ్మ చూపిన ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ లో "ఏక్ పెడ్ మాకే నామ్"



ముధోల్:26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత విద్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తల్లి పేరు పైన ఒక మొక్కను నాటారు. నాటిన ప్రతి మొక్కను నీటిని పోసి సంరక్షించుకోవాల్సిన బాధ్యతను చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలలో మొక్కలను నాటినట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు కిషన్, అధ్యక్షులు కొండవార్ సంజీవ్, కార్యదర్శి నిశికాంత్, సహకార్యదర్శి దర్బార్ నవీన్, సభ్యులు దత్తాత్రీ, సంజయ్ పాండే, పోషకులు, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు

# డీఎంహెచ్ఓ డా. తుకారం రాథోడ్ ఆకస్మిక తనిఖీలు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26

ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్య కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రైవేట్ వైద్య సంస్థల నిబంధనల అమలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. తుకారం రాథోడ్ తెలిపారు. శనివారం డీఎంహెచ్ఓ పి హెచ్ సి ఎర్రగుంట పరిధిలోని అన్నపురెడ్డిపల్లి సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు, ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అందుతున్న ఆరోగ్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా, ఖచ్చితమైన వివరాలతో నమోదు చేసి నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య సేవలను సమయానికి అందించడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేసి తదుపరి చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై నమ్మకం పెరిగేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

**ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు**

అనంతరం డీఎంహెచ్ఓ అన్నపురెడ్డిపల్లి ప్రాంతంలోని రెండు ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సంబంధిత రిజిస్ట్రేషన్ ఇతర అనుమతుల వివరాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో ఒక దయాగ్నస్టిక్ సెంటర్ నమోదు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించడంతో, సంబంధిత నిర్వాహకులకు డీఎంహెచ్ఓ నోటీసు జారీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా అవసరమైన వివరాలతో మూడు రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశించారు. ప్రైవేట్ దయాగ్నస్టిక్ కేంద్రాలు సంబంధిత ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు నమోదు ప్రక్రియలను తప్పనిసరిగా పాటించాలని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న వైద్య నిర్ధారణ సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదని, నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**కేజీబీవీ బాలికలకు ఆరోగ్య అవగాహన**

తదుపరి డీఎంహెచ్ఓ అన్నపురెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సందర్శించారు. అక్కడ విద్యార్థినులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న యాంటీ రేబీస్ వారోత్సవం సందర్భంగా కుక్కకాటు నివారణ, కుక్కలతో అప్రమత్తంగా వ్యవహరించడం, కుక్కకాటు సంభవించినప్పుడు భయపడకుండా వెంటనే గాయాన్ని శుభ్రమైన నీరు సబ్బుతో కడిగి, ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించడం వంటి అంశాలను విద్యార్థినులకు వివరించారు. రేబీస్ ఒక ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ, సమయానికి తగిన వైద్య చర్యలు తీసుకోవడం ద్వారా దానిని నివారించవచ్చని తెలిపారు.

**సమతుల్య ఆహారం -- వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన**

విద్యార్థినులకు సమతుల్య ఆహారం పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను డీఎంహెచ్ఓ వివరించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పులు, ధాన్యాలు, పాలు మరియు ఇతర పోషక పదార్థాలను తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు. శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని వివరించారు. ప్రతిరోజూ స్నానం చేయడం, శుభ్రమైన దుస్తులు ధరించడం, గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు.

**చేతులు కడుక్కోవడంపై ప్రత్యేక అవగాహన**

విద్యార్థినులకు సరైన చేతుల పరిశుభ్రత మరియు చేతులు కడుక్కునే విధానం గురించి డీఎంహెచ్ఓ వివరించారు. భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత, ఆహారం తయారు చేసే ముందు, బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు మరియు చేతులు మురికిగా ఉన్నప్పుడు తప్పనిసరిగా సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. చేతులను సరిగ్గా కడుక్కోవడం ద్వారా విరేచనాలు, శ్వాసకోశ సంబంధిత అంటువ్యాధులు మరియు ఇతర అనేక వ్యాధుల వ్యాప్తిని తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థినులు స్వయంగా ఈ ఆరోగ్య అలవాట్లను పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన విద్యార్థులే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని, పరిశుభ్రత, పోషకాహారం, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్య, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయము నందు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు








భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ సెప్టెంబర్ 26

సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ శనివారం న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ - సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సంస్థ డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ హాజరయ్యారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి ముఖ్య అతిది డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ తో పాటు యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు ఆయనకు ఘనంగా పూల మాలతో పూలతో నివాళులు అర్పించారు. అనంతరం ఈ సంధర్భముగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ రైతాంగ ఉద్యమంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు ఆత్మగౌరవానికి ప్రతీక అయిన శ్రీమతి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఇక్కడ ఇంత ఘనముగా జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందని, కార్పొరేట్ లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. చాకలి ఐలమ్మ అణచివేత, భూస్వామ్య దోపిడీకి, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, హక్కులకోసం ధైర్యంగా నిలిచి, పేదలు, రైతులు, మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ జీవితం చిరస్మరణీయం అని తెలిపారు. శ్రీమతి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల ద్వారా ఆమె ధైర్య సాహసాలను, చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని సమాజం లో జరిగే అన్యాయాలను ఎదురించి నిలబడాలని తెలిపారు. జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ - సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ తో పాటు జనరల్ మేనేజర్ (సిపిడపి) ఏ.మనోహర్, ఏఐటీయూసి నాయకులు ఎస్.రాము, ఐఎన్‌టియూసి నాయకులు ఎస్.పితాంబర రావు, సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, జిఎం(సిహెచ్‌పి) పి.ఎలి షా, జిఎం(పర్సనల్) ఐఆర్ - పిఎం జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ - ఆర్‌సి ఏజే ఎం మురళీధర రావు, జిఎం (ఈడఎం) వర్క్ షాప్ -ఎనర్జీ మేనేజ్‌మెంట్) కె. శ్రీనివాసులు, జిఎం (బిడి) బి.రామదాసు, డిజిఎం(పర్సనల్) లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళ స్ఫూర్తిదాయని చాకలి ఐలమ్మ

ముధోల్:26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)




మహిళ స్ఫూర్తిదాయని చాకలి ఐలమ్మ అని ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఆకుల దినేష్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం ధైర్యంగా పోరాడిందన్నారు. నేటి తరం ఆమెను ఆదర్శంగా తీసుకొని ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలన్నారు. భూమి భుక్తి, విముక్తి ఆత్మగౌరవం కోసం పీడిత వర్గాలను ఐక్యం చేసి పోరాట బాట పట్టించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ వికే నిర్మల్ హెడ్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, పరిశోధన స్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ శిక్షణ పూర్తి.. మహిళలు, పురుషులకు ధ్రువపత్రాల అందజేత

**కొత్తగూడెం, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):**

కొత్తగూడెం ప్రగతి మైదానంలో నాక్ సంస్థ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా నిర్వహించిన పీఎం విశ్వకర్మ యోజన అధునాతన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. టైలరింగ్, తాపీ మేస్త్రి తదితర చేతివృత్తుల్లో శిక్షణ పొందిన మహిళలు, పురుషులకు శిక్షణ పూర్తిచేసిన సందర్భంగా ధ్రువపత్రాలను అందజేశారు.దపీఎం విశ్వకర్మ యోజన జిల్లా సమన్వయకర్త ఆకుల నాగేశ్వరరావు గౌడ్ చేతుల మీదుగా శిక్షణ పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు పీఎం విశ్వకర్మ యోజన ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని



అన్నారు. చేతివృత్తులపై ఆధారపడే బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక చేయూత అందించడంతో పాటు వారి నైపుణ్యాలను మరింత మెరుగుపరిచి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరినీ



అభినందించారు. కార్యక్రమంలో నాక్ సహాయ సంచాలకులు కె. వెంకట్ రాజు, ఎఫ్‌సీబీఏ బేబీ తదితరులు పాల్గొని శిక్షణ పూర్తి చేసిన మహిళలు, పురుషులను అభినందించారు.

# జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గట్లమల్యాల విద్యార్థిని ఎంపిక

**-రాష్ట్రస్థాయిలో ప్రతిభతో జాతీయస్థాయి పోటీలకు బానోతు దీపిక. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే బలం**

**నంగునూరు, సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక);**

గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని క్రీడా రంగంలో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బానోతు దీపిక సాఫ్ట్‌బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకువచ్చింది. ఈ నెల 18, 19, 20 తేదీలలో నిజామాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో దీపిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఆమె ప్రదర్శన ఆధారంగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 27, 28, 29 తేదీలలో మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లో జరగనున్న జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో దీపిక పాల్గొననుంది.

**షాట్ స్టాపర్‌గా ప్రత్యేక ప్రతిభ**

బానోతు దీపిక సాఫ్ట్‌బాల్‌లో షాట్ స్టాపర్‌గా ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రదర్శిస్తోంది. మండల, జిల్లా, ప్రాంతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటూ తన ప్రతిభను మెరుగుపరుచుకుంటోంది. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దర్శనాల రాజ్ కుమార్ అందిస్తున్న శిక్షణలో క్రీడలోని మెళకువలను నేర్చుకుంటూ జాతీయ స్థాయికి ఎదిగింది.

**పేదరికాన్ని అధిగమిస్తూ విద్య--క్రీడల్లో రాణింపు**

దీపికది సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబం. ధూళిమిట్ట మండలం కూటిగల్ గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డి నాయక్ తండాకు చెందిన బానోతు రేఖ, బానోతు రమేశ్ వ్యవసాయ కూలీ పనులు చేస్తూ, మేకలను మేపుతూ తమ ఇద్దరు కుమార్తెలను చదివిస్తున్నారు. తమ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ పిల్లల చదువుకు తల్లిదండ్రులు ఎలాంటి లోటు రాకుండా కృషి చేస్తున్నారు. ప్రాథమిక విద్యను స్వగ్రామం రెడ్డి నాయక్ తండాలో పూర్తి చేసిన అక్కాచెల్లెళ్లు, ఉన్నత



విద్య కోసం తమ తండాకు సమీపంలోని నంగునూరు మండలం గట్లమల్యాల ఉన్నత పాఠశాలలో చేరారు. ఇద్దరూ గట్లమల్యాలలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో ఉంటూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు.

**అక్క బాటలో చెల్లెలి విజయ ప్రస్థానం**

దీపికకు క్రీడలపై ఆసక్తి కలగడంలో ఆమె అక్క బానోతు అశ్విని స్ఫూర్తిగా నిలిచింది. అశ్విని సైతం సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణిగా రాణించి రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా మూడు సార్లు ప్రతిభ కనబరిచింది. గత ఏడాది పదో తరగతి పూర్తి చేసిన అశ్విని 572 మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. ఒకవైపు విద్యలో ప్రతిభ, మరోవైపు క్రీడల్లో రాణిస్తూ అశ్విని తన చెల్లెలికి స్ఫూర్తిగా నిలిచింది. ప్రస్తుతం దీపిక అక్క బాటలోనే క్రీడా రంగంలో ముందుకు సాగుతోంది. పాఠశాల యాజమాన్యం అభినందనలు దీపిక జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. రమేశ్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాల తరఫున నిరంతరం ప్రోత్సాహం



అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థినిని పాఠశాల ఆప్ కమిటీ చైర్మన్ తిరుమల, గ్రామ సర్పంచ్ ఇంగ నరేశ్, ఉపసర్పంచ్ తిప్పని శ్రీను, హాస్టల్ వార్డెన్ మాధవీలత, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. దీపికలోని క్రీడా ప్రతిభను గుర్తించి, నిరంతరం శిక్షణ అందిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ దర్శనాల రాజ్ కుమార్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు.

**గ్రామీణ బాలికలకు స్ఫూర్తిదాయకం**

సాధారణ కుటుంబం నుంచి వచ్చిన దీపిక క్రీడా రంగంలో జాతీయస్థాయికి ఎంపిక కావడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, క్రీడా ఉపాధ్యాయుడి శిక్షణ కలిస్తే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా జాతీయస్థాయిలో తమ ప్రతిభను చాటగలరని దీపిక విజయ ప్రస్థానం చాటుతోంది. జాతీయస్థాయి పోటీల్లో కూడా దీపిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆకాంక్షించారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి సర్పంచ్ బొప్పిడి గోపాల్

**కల్వకుర్తి నియోజకవర్గం సెప్టెంబర్ 26 తెలంగాణ దినపత్రిక డివిజన్ ప్రతినిధి**

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావి చెడు సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలను వార్డు సభ్యుడు రజక సంఘం అధ్యక్షుడు సోమరాజు రవి కుమార్ ఆధ్వర్యంలో రావిచెడు గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ



ఆత్మగౌరవానికి పత్రిక అని ఆమె ధైర్యం తెగువ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకార్లకు దోరాలకు ఎదురోడి పోరాడిన వీరనారి ఐలమ్మ అన్నారు రజాక సంఘం అధ్యక్షుడు సోమరాజు రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ



విముక్తి ఉద్యమంలో నిజం నిరంకుశ పాల నుంచి విముక్తి కోసం సాగిన పోరులో కీలక భూమిక పోషించారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు రజాక సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నీటి భద్రతపై మండల స్థాయి సమావేశం

**ముధోల్: 26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి భద్రతపై శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, అధికారులు, నాయకులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లవ కుమార్ మాట్లాడుతూ ఈ యేడు ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నేపథ్యంలో వ్యవసాయం తాగునీటి వనరుల పైన సమస్యలను ఎదుర్కొనేందుకు నీటి భద్రత పై శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. వీబీ జీ రాంజీ లోని వాటర్ సెక్యూరిటీ విభాగంలో చేపట్టాల్సిన పనుల పైన వివరించారు. వీటిలో నీటి



సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ఫామ్ ఫండ్లు, బోర్వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, సోక్ ఫీట్లు వంటి పనులను ప్రణాళిక తో చేసుకోవాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మోడల్ బోర్ వెల్ రీఛార్జ్ నిర్మాణాన్ని అధికారులు



రూపొందించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మణ్ , ఎంఈఓ రమణారెడ్డి, ఏపీవో శిరీష రెడ్డి, ఏపీఎం గురుచరణ్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ముధోల్:26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రమైన ముధోల్ లో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ..భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి గొప్ప యోధురాలన్నారు. మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, రజక సంఘ సభ్యులు బాలు, రాజేశ్వర్,శ్యామ్, రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**-జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 131వ జయంతి వేడుకలు**



**కొత్తగూడెం సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక క్రైమ్ రిపోర్టర్: కురిమెళ్ల శంకర్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ ఉద్యమ వీరవనిత, ధీరమాత చాకలి ఐలమ్మ 131వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కార్యదర్శి కె. కరుణ కుమారి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. ఆమె పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక మార్పుకు, మహిళా చైతన్యానికి చాకలి ఐలమ్మ చేసిన కృషి గొప్పదని, విద్యార్థులు, యువత ఆమె జీవిత చరిత్రను తెలుసుకొని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-2 గ్రంథాలయాధికారి ఎస్. లలిత కుమారి, జి. మణి మృదుల, సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# భాద్రపదమాస జెండా పౌర్ణమికి ప్రత్యేక పూజలు

**-పోచమ్మ మహాలక్ష్మి ఆలయంలో భక్తుల సందడి**



**తానూర్:26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలో జెండా పౌర్ణమి సందర్భంగా శనివారం పోచమ్మ మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం చేసి విశేష పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**ముగిసిన భజన వేడుకలు:**

పోచమ్మ, మహాలక్ష్మి ఆలయంలో శ్రావణ మాసంలో మొదలై నెల రోజులుగా కొనసాగిన భజన వేడుకలు నెటితో ముగిసాయి.అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## మదర్సా మదీనతుల్ ఉలూమ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఉన్న మదర్స మదీనాతుల్ ఉలుమ్ ను ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మదర్సాలోని మత పెద్దలు, నిర్వాహకులు మరియు విద్యార్థులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆత్మీయంగా మాట్లాడారు. విద్యార్థుల విద్యాభ్యాసం, మదర్సాలో అందుతున్న విద్యా సౌకర్యాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, మదర్సా నిర్వాహకులు, స్థానిక నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికను పకడ్బందీగ రూపొందించాలి: ఎంపీడీవో శ్రీధర్




తానూర్:26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ), వికసిత్ భారత్--గారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ) చట్టం--2025పై సామర్థ్య నిర్మాణ కార్యక్రమంనిర్వహించారు.సమావేశంలో ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ (విజిపిపి) తయారిపై ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించి వచ్చే ఐదు సంవత్సరాలు ఉపయోగపడే విధంగా పకడ్బందీగ సమగ్రంగా వీజిపిపి ప్రణాళికను రూపొందించాలని సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులను ,అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు,ఐకేపీ వీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు,పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం



ముధోల్:26సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ప్రజల సహకారంతోనే అష్ట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని అష్ట గ్రామపంచాయతీకి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి, తెలంగాణ జేఏసీ ఉద్యమకారుడు ఏనుగు రాంరెడ్డి, ఆర్మూర్ సంతోష్ రెడ్డి లు త్రీ సీటర్ స్టీల్ కుర్చీలను విరాళంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి కుర్చీలను అందజే యడం అభినందనీయమన్నారు. దీంతో దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామస్తుల సహకారంతోనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు ముత్యం, అజయ్ రెడ్డి, పెంటన్న, రాజన్న, రాజేశ్వర్, ఉమేష్, ఉప సర్పంచ్ సావిత్ర కోటయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో

-ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

-ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

-రాష్ట్ర ప్రభుత్వ ఐలమ్మ జయంతి కన్వీనర్ మాదరాజు యాకన్న



పాలకుర్తి,సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రము లో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐలమ్మ జయంతి కన్వీనర్ మాదరాజు యాకన్న ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.సామాజిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా నిలబడి అణగారిన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవ హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు.వీరనారి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని యాకన్నా కోరారు. ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం ఆమె పోరాటానికి దక్కిన గౌరవమని అన్నారు. ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని యాకన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ గుమ్మడిరాజుల సాంబాన్న, తెలంగాణ ఉద్యమకారుడు పోలాస సోమన్న, రావుల యాదగిరి, సంగి వెంకన్న, మాదరాజు నారాయణ, మాదరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచంలోనే అరుదైన పథకం సీఎం బ్రేక్ ఫాస్ట్







-ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంధీ

-10 వేల టీచర్స్ భర్తీ చేశాం

-మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ 2,500 మంది విద్యార్థులకు వచ్చే సంవత్సరం నుండి ప్రారంభం

-మెదక్ కు100 కోట్ల తో పబ్లిక్స్ స్కూల్ కూడా వచ్చింధీ

-ఉపాధి ,కార్మిక ,గనుల భూగర్భ శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

ప్రపంచంలో అత్యంత అరుదైన పథకం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.దశనివారం మెదక్ పట్టణంలోనీ మార్కెట్ యార్డ్ లో నూతనంగా నిర్మించిన కేంద్రీకృత కిచెన్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి, శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి ప్రారంభించారు. కేంద్రీకృత కిచెన్ యంత్రాలకు పరిశీలించి వాటి సామర్థ్యం ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలు లో ప్రభుత్వ విద్యార్థులకు అల్పాహారం వడ్డించి , విద్యార్థులతో పాటు కలిసి అల్పారాన్ని తిన్నారు. అల్పాహారం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలు చేస్తున్నామన్నారు. నాణ్యమైన, పౌష్టికరమైన అల్పాహారం అందించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. హరికృష్ణ మూమెంట్ టీంకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి చదువుకోవాలన్నారు. పాఠశాలలకు మార్నింగ్ 8:30 కి టిఫిన్ వస్తుందనీ, రాష్ట్రవ్యాప్తంగా 36 కిచన్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఇప్పటికే 10 వేల టీచర్స్ భర్తీ చేశాం అని,మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ ను 2,500 మంది విద్యార్థులకు వచ్చే సంవత్సరం నుండి ప్రారంభిస్తామన్నారు. మెదక్ కు100 కోట్ల తో పబ్లిక్స్ స్కూల్ కూడా వచ్చిందని, తెలంగాణలో 12 తరగతి విద్యార్థుల వరకు అల్పాహార పథకాన్ని అందిస్తామన్నారు. అల్పాహార పథకం రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది విద్యార్థుల కు ఇస్తున్నాం అని, టెక్నాలజీ కోసం నూతనంగా ఎ టి సి సెంటర్ ప్రారంభించామని, అందులో శిక్షణ పొందిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా నాణ్యమైన , పౌష్టికాహారం అందించి, విద్య వైద్యం పై దృష్టి సారిస్తున్నామన్నారు. మెదక్ లో యంగ్ ఇండియా స్కూల్ ప్రారంభించి మెదక్ విద్యార్థుల యొక్క భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు. చారిటబుల్ ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ అధ్యక్షులు హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ (హెచ్‌కెఎంసిఎఫ్) అధ్యక్షుడు, అక్షయ పాత్ర ఫౌండేషన్ (టిజి & ఆంధ్రప్రదేశ్) ప్రాంతీయ అధ్యక్షుడు హిస్ గ్రేస్ శ్రీ సత్య గౌర చంద్ర దాస (ఎం.టెక్., ఐఐటి మద్రాస్), మాట్లాడుతూ... జిల్లాలో 30 వేల మంది విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కేంద్రీకృత కిచెన్ ను మొదట కొడంగల్ లో ప్రారంభించామన్నారుకొడంగల్ లో ఆదర్శంగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా కొడంగల్ పరిసర పాఠశాలలో 20% విద్యార్థులు అదనంగా పాఠశాలలో చేరుతున్నారన్నారు. కిచెన్ షెడ్ ను 40 రోజుల్లో పూర్తి చేశామన్నారు. జిల్లా ప్రజలందరూ సహకారంతో ముందుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ అంబదాస్ రాజేశ్వర్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, హరేకృష్ణ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వాహకధికారీ శ్రీ కౌంతేయదాస ప్రభుజి, పిఆర్ ఇన్చార్జి శ్రీ రవిలోచన దాస ప్రభువుజి,మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక,వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, సంబంధిత ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








# బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



పాలకుర్తి,సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక):

భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి మరియు ప్రధానమంత్రి పదవులు చేపట్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ ఇచ్చిన సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో స్థానిక వీ కన్వెన్షన్ వేదికల మందిరంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు మార్నేని ధర్మారావు హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడు పర్యాయాలు మరియు ప్రధానమంత్రిగా రెండు పర్యాయాలు విజయవంతంగా పూర్తి చేసుకుని సుపరిపాలనను 25 సంవత్సరాలుగా అందిస్తున్న గొప్ప శుభసందర్భంగా పాలకుర్తిలో యువమోర్చా జిల్లా నాయకులు పెండ్యాల గణేష్ ఆధ్వర్యంలో దాదాపు 30 యూనిట్ల రక్తాన్ని దానం చేసేందుకు పనిచేయడం గొప్ప విషయం అని మరిన్ని పర్యాయాలు నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా కొనసాగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సౌడా రమేష్, మండల అధ్యక్షులు మారం రవికుమార్ ,రాష్ట్ర నాయకులు లేగా రామ్మోహన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, రంగు రాములు, చింతా సుజన్, జిల్లా కార్యదర్శి సాయిని రూప్సీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వద్దకొండ రవి, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి , కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్, బొచ్చు సురేష్ ,మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వెల్పుల దేవరాజు, మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్, వివిధ మండలాల అధ్యక్షులు ,బిజెవైఎం నాయకులు పెసరగొండ శ్రవణ్ కుమార్ , రాపాక ప్రశాంత్ మరియూ బిజెపి, బి జె వై ఎం నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# సమాజ అభ్యున్నతికి వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**-కార్మిక, ఉపాధి కల్పన, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాఖల మంత్రి, మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 26 సెప్టెంబర్





వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం మెదక్ పట్టణంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి,శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ, సామాజిక అన్యాయాలను ఎదురించి, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ఆమె ప్రదర్శించిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. వెనుకబడిన తరగతుల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. మెదక్ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తి తీసుకొని లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి సి శాఖ అధికారి ఉపేందర్ ,మున్సిపల్ కౌన్సిలర్ తోడుపునూరి శివరామకృష్ణ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్,కాంగ్రెస్ పట్టాన అధ్యక్షుడు గంగాధర్ వివిధ కుల సంఘాల నాయకు, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బి.సిలు అధికారంలోకి రావాలి

**-మేమెంతో మాకాంత వాటా కోసం పోరాడుదాం.**

**-ఐలమ్మ 131 జయంతి లో బిసి మేధావుల ఫోరమ్ డాక్టర్ కూరపాటి రమేష్.**

పాలకుర్తి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక):



భూమి, భుక్తి, విముక్తి పోరాటానికి నాంది పలికి ఆత్మగౌరవం పోరాటల వేగు చుక్క చాకలి ఐలమ్మ బిసి ఉద్యమాలకు స్ఫూర్తి దయాకమని బిసి మేధావుల ఫోరమ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. శనివారం పాలకుర్తి లో చాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా డాక్టర్ కొంగర విరస్వామి. డాక్టర్ రాపోలు సత్యనారాయణ సామాజిక పోరాట నేత గుమ్మడిరాజుల సాంబయ్య లతో కలిసి ఆయనఐలమ్మ కాంశ్య విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వెల ఏండ్ల వెనుకబాటుకు అగ్రకుల రెడ్డి, వెలమలే కారణమని రాజకీయంగ బిసి నేతలను అనగదొక్కి అధికారం హస్తంగతం చేసుకొని సకల జనులను చదువుకు, సంపదకు, రాజకీయ అధికారానికి దూరంగా ఉంచ రనీ ఆయన ఆరోపించారు. ఉమ్మడి జిల్లా తో పాటు పాలకుర్తి నియోజకవర్గం అనేక ఏళ్లుగా వెలమ, రెడ్డి లతో వేగలేక పోతున్న బిసి నేతలంతా ఒక్కటై మన మెంతో మన కాంత వాటా అన్ని రంగాలలో సాధించుకోవాలని డాక్టర్ రమేష్ బిసి నేతలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో పాలకుర్తి నుండే అగ్రకుల రెడ్డి, వెలమ పతనం మొదలు కానున్నదని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీలను పోటీ పది మోసం చేస్తున్నాయని, ఆ కోవలోనే బీ ఆర్ ఎస్ కూడా వున్నదని ఆయా పార్టీలలో వున్న బిసి నేతలంతా ఆత్మ గౌరవం కోసం ఐలమ్మ స్ఫూర్తితో కలిసి పోరాడిదామని డాక్టర్ రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ రాష్ట్ర నాయకులు పులి గణేష్.(సిరి) ఏదునూరి శ్రీనివాస్. సంగి వెంకన్న. కమ్మగాని వెంకటేశ్వర్లు. కొంద్రతి కొమురుమళ్ళు. ఏడవెల్లి దండయ్య. చీలూరి అంజయ్య. రహిమాన్. నంద్యాల ఉమాకార్. రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఎమ్మెల్యే బాలు నాయక్ ఘన నివాళి

తెలంగాణ పత్రిక దేవరకొండ సెప్టెంబర్ 26



వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ కార్యక్రమం లో**

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి బాలు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ భూమి, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తి అని ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గురించి, వీరనారి చాకలి ఐలమ్మ జీవితం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్యానికి, పోరాట పటిమకు ప్రతీక. భూమి కోసం, పేదల హక్కుల కోసం నాటి భూస్వామ్య వ్యవస్థను ధైర్యంగా ఎదిరించిన ఆమె పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది అని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉంది. 1895లో జన్మించిన ఆమె, విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి ఆధిపత్యాన్ని ఎదిరించి తన సాగుభూమిపై హక్కు కోసం చేసిన పోరాటంతో ప్రజల్లో చైతన్యం నింపారు. ఆంధ్ర మహాసభతో అనుబంధం ఏర్పరచుకొని నాటి భూస్వామ్య, నిజాం పాలనా వ్యవస్థలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో భాగస్వామ్యమయ్యారు. అణచివేతకు తలవంచకు ండా హక్కుల కోసం నిలబడాలనే గొప్ప సందేశాన్ని ఐలమ్మ తన జీవితం ద్వారా అందించారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత ముందుకు సాగేందుకు ఆమె పోరాట స్ఫూర్తి మార్గదర్శకంగా నిలుస్తుంది. యువత ఆమె జీవితాన్ని, త్యాగాలను తెలుసుకొని సమాజ సేవలో ముందుండాలి అని ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆమె ఆశయాలను భావితరాలకు అందించడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు

# యువ టూరిజం క్లబ్‌లో నంగునూరు జెడ్పీహెచ్ఎస్ సత్తా

**-జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి**

**-రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**

నంగునూరు, సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక):







పాఠశాల విద్యాశాఖ, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల సిద్దిపేటలో నిర్వహించిన యువ టూరిజం క్లబ్ జిల్లా స్థాయి పోటీల్లో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల విద్యాశాఖ, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల సిద్ది పేటలో నిర్వహించిన యువ టూరిజం క్లబ్ జిల్లా స్థాయి పోటీల్లో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రంగనాయక సాగర్ వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు జిల్లా ద్వితీయ బహుమతి, ప్రశంసా పత్రంతో పాటు రూ.12,000 నగదు బహుమతిని అందజేశారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ హైమావతి, టూరిజం శాఖ జిల్లా అధికారి విజయ్ భార్గవతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు.

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన నంగునూరు జెడ్పీహెచ్ఎస్ యువ టూరిజం క్లబ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ వెల్లడించారు. విద్యార్థులు పర్యాటక ప్రదేశాలు, తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వం, స్థానిక పర్యాటక ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ ప్రతిభను పోటీల్లో ప్రదర్శించారు. ఈ యువ టూరిజం క్లబ్‌కు పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎర్రన్నగారి రాంగోపాల్ రెడ్డి గైడ్ టీచర్‌గా, కోఆర్డినేటర్‌గా వ్యవహరించి విద్యార్థులను పోటీలకు సిద్ధం చేశారు.

**విద్యార్థులకు అభినందనలు**

పాఠశాలకు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా పాఠశాల తరఫున విద్య, క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక, పర్యాటక తదితర రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. యువ టూరిజం క్లబ్ ద్వారా విద్యార్థులకు తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక విశేషాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో సాధించిన విజయంతో ఉత్సాహంగా ఉన్న విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26



తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదని, అణచివేతపై పెల్లుబికిన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తన హక్కుల కోసం ధైర్యంగా తిరగబడి, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడి, రైతులు, పేదలు, మహిళల హక్కుల కోసం నిలిచిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. రైతులు, పేదలు, మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్థానంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.ఐలమ్మ త్యాగాలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని జ్యోతి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మకు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

## తిర్మలాపూర్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26.

పొతంగల్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామపంచాయతీ భవనంలో చాకలి ఐలమ్మ 131వ. జయంతి వేడుకలను సర్పంచ్ బోయి సైదవ్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి,మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయి సైదవ్వ ఉపసర్పంచ్ సంజీవ్ వార్డు సభ్యులు ఆస్మా బేగం రమాబాయి లక్ష్మి కాశి ఇందిరమ్మ కమిటీ సభ్యులు లింగయ్య గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

జగిత్యాల పట్టణంలోని చింతకుంట ప్రాంతంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ నైజాం పాలనలో భూస్వాములు, పెట్టుబడిదారీ వర్గాల దోపిడీకి వ్యతిరేకంగా బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటం తెలంగాణ ప్రజల హక్కుల కోసం సాగిన ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ నాయకత్వంలో సాగిన ఉద్యమం కీలక పాత్ర పోషించిందని, సాగునీరు, విద్యుత్, రైతులు, వివిధ కులవృత్తుల అభివృద్ధికి గత ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వంటి వీరనారుల పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కొనసాగించాలని అన్నారు.

## మెట్‌పల్లిలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓపై ఏసీబీ ట్రాప్



రూ.63 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ మెట్‌పల్లి అర్బన్ పరిధిలోని 21 అంగన్‌వాడీ సెంటర్ల నుంచి లంచం తనిఖీలు నిర్వహించ కుండా ఉండేందుకు నెలవారీ వసూళు ్లదఒక్కో అంగన్‌వాడీ సెంటర్ నుంచి నెలకు రూ.1,000 చొప్పున వసూలు లంచం తీసుకుంటున్న సీడీపీఓ పద్మను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీఫిర్యాదుల నేపథ్యంలో దాడి నిర్వహించిన ఏసీబీ అధికారులు ఏసీబీ ఆదిలాబాద్ డీఎస్పీ మధు ఆధ్వర్యంలో ట్రాప్

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ నేతలు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో లవర్ రెడ్డి, జక్కుల తిరుపతి, జ్ఞానేశ్వర్ గౌడ్, ఎద్దు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

-రూ.26,516లకు గణేశుడి లడ్డూ వేలం



నంగునూరు, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వీర శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో గ్రామానికి చెందిన పిల్లి లలిత--భూపాల్ ముదిరాజ్ దంపతులు రూ.26,516లకు లడ్డూను దక్కించుకున్నారు. గ్రామ చరిత్రలోనే తొలిసారిగా లడ్డు వేలం పాట ఇంతటి రికార్డు స్థాయిలో జరగడం విశేషమని నిర్వాహకులు తెలిపారు. లడ్డు వేలం అనంతరం గణనాథుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తుల భజనలు, నినాదాల మధ్య శోభాయాత్ర ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన శోభాయాత్రలో యువకులు, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వేడుకల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, శ్రీ వీర శివాజీ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డీజే నిర్వాహులపై కేసు నమోదు



తెలంగాణ దినపత్రిక,

మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలం కేంద్రంలోని నిబంధనలకు విరుద్ధంగా డీజేలు నిర్వహణపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గణేష్ నిమర్జనం లో భాగంగా గురువారం సాయంకాలం నుంచి తెల్లవారే వరకు డీజేలతో భారీ శబ్దంతో గణేష్ ర్యాలీ నిర్వహించారు. రోడ్లపై డీజే శబ్దంతో ప్రజలు ఇబ్బందుల గురిచేయడంతో డీజే నిర్వాహకులు పిల్లి శ్రీనివాస్, సామంతుల రాజు ల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన వారిపై చట్టరీ చర్యలు తీసుకొని ఉన్నట్లు హెచ్చరించారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

-మోడీ హటావో -బేటి బచావో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక ):-



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ 80ఏళ్ల స్వాతంత్రం భారతదేశంలో రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువవుతోందని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్న పరిస్థితి దేశంలో కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు రోజు రోజుకూ పెరుగుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. దేశంలో ప్రతి రోజూ ఏదో ఒక చోట మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల బీహార్‌లో మైనర్ బాలికపై జరిగిన దాడి, ఢిల్లీలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని గోదావరిఖనిలో మహిళపై జరిగిన హత్య ఘటన కూడా కలవరపరిచిందన్నారు. గత కొంత కాలంగా మహిళలు, బాలికలపై వరుసగా దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు వాటిని అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "బేటీ బచావో బేటీ పడావో నినాదం కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, మహిళలు మరియు బాలికలకు భద్రత కల్పించేలా ఆచరణలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మహిళా రక్షణ చట్టాలను, సంబంధిత ప్రత్యేక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళా రక్షణ చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. మహిళలకు, బాలికలకు భద్రత కల్పించే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తు, నాగరాజు, నవీన్ జనని, త్రివేణి, లక్ష్మి, గీత, సుప్రజ, విజనిరమల, జ్యోతి, నాగలక్ష్మి, ఉషారాణి, సానియా వెన్నెల,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26





మెదక్ పట్టణంలో ప్రధాన రహదారిపై భారత ఎన్నికల కమిషనర్ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మ ను మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మం దుగుల గంగాధర్ ఆధ్వర్యంలో దగ్ధం చేసారూ. ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేశ్వర్ తన సొంత నిర్ణయాలతో భారత రాజ్యాంగాన్ని తూట్లు పోడుస్తున్నాడని ఓట్లగల్లంతని విధానంతోనే ఒంటెద్దు పోకడలు పోతున్నాడని ఇధి రాజ్యంగ విరుద్ధమని మిగతా ఇద్దరు కమిషనర్లు వ్యతిరేకించడం స్వయం ప్రతిపతికి భంగం కలుగుతుందని కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనాంపల్లి రోహిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లు మన్సూర్ అలీ, రాజశేఖర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు మార్గం నాగరాజు,హవేలి ఘన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండారం కిరణ్ గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాం గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్,మైనార్టీ సెల్ చైర్మన్ సూఫీ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మెదక్ గన్ పూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకుల్లారా తస్మాత్ జాగ్రత్త

-పార్టీకి నష్టం చేసే వారు ఎంతటి వారైనా ఊరుకునేది లేదు

-పార్టీ వ్యతిరేకులతో గల్లీ నుండి ఢిల్లీ దాకా యుద్ధం చేసేందుకు నేను సిద్ధం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున శ్రీ దత్తసాయి గార్డెన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ గత మూడు మాసాల క్రితం నేను మండల అధ్యక్ష పదవి చేపట్టాను అప్పటి నుండి నాకు వచ్చిన పదవిని చూసి ఓర్వలేక సర్దుబాటు కాలేక పోతున్న సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఎండి హమీద్ అలాగే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేకుండా నేను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అని చెప్పుకుంటున్న పర్శ హన్మండ్లు కు మండల అధ్యక్షుని హోదాలో హెచ్చరిక జారీ చేస్తున్నాను పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ కార్యక్రమాలు చేయాలని తెలుపుతూ ఇప్పటికీ తనతో కలిసి వస్తే సంతోషిస్తానని తెలిపారు ఇప్పటికే చాలా సార్లు పార్టీకి వ్యతిరేకంగా పనులు చేశారు ఇక పైన మండలంలో పార్టీ రెండు వర్గాలుగా కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు మీరు ఇలాగే కొనసాగితే మిమ్మల్ని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దగ్గరకు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సుమారు 500 మందిని సొంత డబ్బుతో తీసుకెళ్లి మీపై చర్యలు తీసుకునే వరకు వదిలి పెట్టను ఇప్పటికైనా కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు మండల ఉపాధ్యక్షులు ఎర్రం కిషన్ గౌడ్ జోగు సురేష్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్యాల రాజ్ వీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల భాగ్యలక్ష్మి గుర్రం రాజాగౌడ్ మండల జనరల్ సెక్రటరీ తహర్ ప్రధాన కార్యదర్శి ఎర్ర కిషన్ గౌడ్ ఈసీ మెంబర్ మొగిలాల రామచంద్ర గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి యత్వర్ రేణుక రాగుల అంజిరెడ్డి గొల్ల నిశాంత్ వెంకటస్వామి అల్లపు రమేష్ బాలాగౌడ్ లక్ష్మీనారాయణ ఎర్ర నరసయ్య బోయిన గారి లింగం నల్ల రాజ్ కుమార్ శివంద శీను దేశెట్టి రాజశేఖర్ గుడికాడ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళి'



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె నిర్వర్తించిన పాత్ర భావితరాలకు ఆదర్శమని మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తొలి భూపోరాటానికి నాంది పలికి, ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిన నిప్పుకణిక ఐలమ్మ బహుజన ధీరత్వానికి, తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఐలమ్మ జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా కేసీఆర్ ప్రభుత్వం చేర్చిందన్నారు. చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, దైద సత్యం, ఐల వెంకన్న, షోయబ్, మద్రి అంజిబాబు, దీపికా విజయ్, పాలారపు సత్యనారాయణ, శిరసనగండ్ల ఈశ్వర చారి, పూనాటి లక్ష్మీనారాయణ, గుడుగుంట్ల గణేష్, ఎనుగంటి తిరుపతిరావు, రామావత్ చంటి నాయక్, షేక్ ఖలీల్, షేక్ మస్తాన్, పందిరి వేణు, భూక్యా రాంబాబు, నేరెళ్ల శివ, ఫయాజ్ ,అమరారపు తిరుమలేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి








**-నీటి సరఫరా, విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి**
**-పాఠశాలల్లో హాజరు శాతం పెంచేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి**
**-ఏఐ (ఏ 1) ల్యాబ్స్ ద్వారా విద్యార్థులకు అధునాతన బోధన**
**-కాల్వ శ్రీరాంపూర్ మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. విద్య, తాగునీటి సరఫరా,పారిశుధ్యం మహిళా శిశు సంక్షేమం, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయం, తదితర కీలక అంశాలపై అధికారులకు పలు సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,,అభివృద్ధి పనులు, మౌలిక వసతులు,నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, 'విబిజీ రాంజీ' పథకం కింద పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరు కావడం లేదని, విద్యార్థులు సరిగా హాజరు కాకపోవడం వల్ల ఉపాధ్యాయులకు బోధనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు సహాయంతో అడ్మిషన్ల సంఖ్య పెంచేలా చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమస్య పరిష్కారానికి పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరును పకడ్బందీగా పర్యవేక్షించాలని తెలిపారు.విద్యార్థులు సౌలభ్యం కోసం ప్రత్యేక నిధులతో తరగతి గదులు, కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు, చాలా పాఠశాలల్లో అధునాతన ఏఐ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేశామని, సాధారణంగా ఆరు నెలల్లో నేర్చుకునే విషయాలను ఈ ల్యాబ్స్ ద్వారా కేవలం 45 రోజుల్లోనే నేర్చుకోవచ్చని, ఉపాధ్యాయుల ద్వారా ఈ ల్యాబ్స్‌లో అధునాతన బోధన అందిస్తున్నామన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుడప్పుడు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులతో మాట్లాడాలని, ఏఐ ల్యాబ్స్‌ను పరిశీలించాలని కోరారు. దీనివల్ల ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనా విధానం తల్లిదండ్రులకు అర్థమవుతుందని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సపోర్టివ్‌గా ఉంటే, వారు మరింత ఉత్సాహంగా విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తారని పేర్కొన్నారు.

**అంగన్వాడీ కేంద్రాలు - పోషకాహారం:**

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని, ఆరోగ్యలక్ష్మి పథకం సేవలు సజావుగా సాగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని పురాతన ఆరోగ్య కేంద్ర భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రామిక ఆరోగ్య కేంద్రం లోని సౌకర్యాల వైద్య సేవల గురించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమాల, ఎంపీడీవో సురేందర్ కుమార్, తహసీల్దార్ రాముడు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మండల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# కాళ్లకల్ శివారులో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ గోదాంపై సంయుక్త దాడులు

**-296 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం**
**-నిత్యానందం,జిల్లా సివిల్ సప్లై అధికారి**

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26



జిల్లా సివిల్ సప్లై అధికారి ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా కాళ్లకల్ గ్రామ శివారులోని ఒక గోదాంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లను రీఫిల్లింగ్ చేస్తున్నట్లు అందిన సమాచారంతో సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ నర్సిములు మరియు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో సివిల్ సప్లై సిబ్బంది, పోలీసు సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గోదాంలో అక్రమంగా నిల్వ ఉంచిన మొత్తం 296 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అనధికారికంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేయడం, సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండటంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని జిల్లా సివిల్ సప్లై అధికారి తెలిపారు. ఇలాంటి అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్, సిలిండర్ల అక్రమ నిల్వ లేదా విక్రయాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా సివిల్ సప్లై అధికారి హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించినా లేదా సమాచారం అందినా వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి అక్రమ కార్యకలాపాలు తమ దృష్టికి వస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని జిల్లా సివిల్ సప్లై అధికారి కోరారు.

# మెదక్ టూరిజం అభివృద్ధిలో కలెక్టర్ ప్రతిమాసింగ్ దక్కిన అరుదైన గౌరవం

**-"మెదక్ టూరిజం అభివృద్ధికి విశేష కృషి చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను అభినందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క"**

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26




హైదరాబాద్ శిల్పారామం లో ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు. కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్, జిల్లా అధికారులు ప్రపంచ పర్యాటక దినోత్సవం (వరల్డ్ టూరిజం డే) పురస్కరించుకుని హైదరాబాద్ శిల్పారామం లోని రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్‌కు ప్రతిష్టాత్మక "ఉత్తమ పర్యాటక ప్రతిభ అవార్డు" లభించింది. రాష్ట్ర రాజధానిలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, జిల్లా కలెక్టర్‌కు ఈ అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి, చారిత్రక కట్టడాల సంరక్షణకు, పర్యాటకులకు కల్పించిన మెరుగైన వసతుల విషయంలో జిల్లా యంత్రాంగం చూపిన అద్భుత ప్రతిభకు గానూ ఈ పురస్కారం దక్కింది.

**ఈ సందర్భంగా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ:**

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటిని పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడంలో జిల్లా మెదక్ కలెక్టర్ తీసుకున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**అవార్డు గ్రహీత, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..**

ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడం వెనుక జిల్లా పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది మీడియా,ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు. ఈ పురస్కారం తమపై బాధ్యతను మరింత పెంచిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి గారితో పాటు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, పర్యాటక రంగ ప్రముఖులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యల పై పౌరసరపర మంత్రి కి వినతి



**-సానుకూలంగా స్పందించిన పౌర సరపర మంత్రి ఉత్తమ్**
**-ఇది విజయం కాదు కష్టాలను చెప్పుకున్నాం**
**-రాష్ట్ర రైస్ మిల్లర్ల అధ్యక్షుడు గణపతి, ప్రధాన కార్యదర్శి వుట్కూరి వీరేశము**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 26 సెప్టెంబర్



రైస్ మిల్లర్ల సమస్యల పై పౌరసరపర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రైస్ మిల్లర్ల సమస్యల పై వినతి పత్రం అందచేసినట్టు వినతి రాష్ట్ర రైస్ మిల్లర్ల అధ్యక్షుడు గణపతి, ప్రధాన కార్యదర్శి వుట్కూరి వీరేశము తెలిపారు. అనంతరశీ వారు మాట్లాడుతు.. పౌరసరపర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ సమస్యలపై సానుకులంగా స్పందిస్తు రైసుమిల్లర్లు అయిన ప్రభుత్వం అయిన రైతులకు శ్రేయస్సు కోరే వాళ్లమని ప్రభుత్వం తరపున తీర్చగలిగే సమస్యలపై తాము ముఖ్యమంత్రి మరి ఇతర మంత్రివర్గం మంత్రులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారన్నారు. ప్రదాన కార్యదర్శి వుట్కూరి వీరేశం తెలుపుతు తాము తమ పరిశ్రమ ఎప్పుడు ప్రభుత్వానికి రైతులు ఎప్పుడు వ్యతిరేకం కాదు అని తాము ఎదుర్కుంటున్న బాదలు పడుతున్న కష్ట నష్టాల పై మంత్రిని కలిసినట్టు వివరించారు.తాము ప్రభుత్వం మీద నమ్మకం తో సమ్మే విరమిస్తున్నాట్టు ప్రకటిస్తు మంత్రిని మరొక్కసారి కలిసి కృతజ్ఞతలు తెలిపా రు.ఈ కార్యక్రమం లో రైస్ మిల్లర్ల గౌరవ అధ్యక్షుడు సయ్యద్ రఫీ,మరుమళ్ల అశోక్ తదితరులున్నారు.

# కేర్చుపల్లిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**-చీఫ్ గెస్ట్ గా కళ్లెం కృష్ణారెడ్డి**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 26:

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేర్చుపల్లి గ్రామపంచాయతీ వద్ద లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నిర్వహణలో, ముఖ్య అతిథి కళ్లెం కృష్ణారెడ్డి సమక్షంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెడిసిన్ టాబ్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కళ్లెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలనే ఆలోచనతో సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయాలని భావించినట్లు తెలిపారు. తల్లిదండ్రుల రుణాన్ని పూర్తిగా తీర్చుకోలేమని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి కొంతైనా మేలు చేయాలనే ఉద్దేశంతో లయన్స్ ఇంటర్నేషనల్ టీం సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్యాంప్‌కు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకోవడం ఆనందంగా ఉందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ మద్దెల మంజులను శాలువాతో సన్మానించగా, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కళ్లెం కృష్ణారెడ్డి బృందం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, కేర్చుపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, లయన్స్ ఇంటర్నేషనల్ సభ్యులు, వైద్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్, 26

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టి, జేఏసీ, ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరి రవిందర్ జిల్లా కో కన్వీనర్ జోగుల సమ్మయ్య మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో చాకలి ఐలమ్మ ఆశయాలను బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మాత్రమే కొనసాగిస్తుంది అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం రాజ్యాధికార సాధనకై ఈనెల 27 ఆదివారం రోజున ఉమ్మడి వరంగల్ జిల్లాలో హనుమకొండ హంటర్ రోడ్ డి కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న ఎవరి కులం ఎంతో వారికి అంత వాటా బహిరంగ పంచాయతీ సభను విజయవంతం చేయాలని ఈ సభకు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా ఐకమత్యంతోని అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఈ పోరాటం భారతదేశనికే గర్వకారణంగా నిలిచే విధంగా స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ తరలి రావాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు జిల్లా కో కన్వీనర్ శీలపాక హరీష్, వైనాల శోభన్, మరియు కడపాక రవి,బండారి దశరథం బోయిని ప్రసాద్ మంద ప్రవీణ్,మేకల ఓంకార్, జీడి రాజకొమ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల భారీ బైక్ ర్యాలీ.. సిరిసిల్ల సింహగర్జనకు తరలింపు

ఇల్లంతకుంట సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక





ముదిరాజ్ ల ఐక్యతను చాటుతూ మండల కేంద్రంలో శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ముదిరాజ్ లను బీసీ-డి నుంచి బీసీ-ఏలోకి చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ చేపట్టామని వారు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువకులు, నాయకులు పెద్ద సంఖ్యలో జెండాలు, నినాదాలతో బైకులపై కదిలారు.మండల కేంద్రం నుంచి దాదాపు 3 వేల మంది రాజన్న సిరిసిల్లలో జరిగే సింహగర్జన సభకు తరలి వెళ్లామని వారు తెలిపారు,

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# కలెక్టర్ ఆధ్వర్యంలో రైతులకు పంటల మార్పిడి పై సూచనలు ఇచ్చిన అధికారులు



కామారెడ్డి, సెప్టెంబర్ 26 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోవానకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్ కి సంబంధించి వరిధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశం కలెక్టర్ ఆధ్వర్యం లో శనివారం నిర్వహించ బడింది. ఇట్టి సమావేశం లో వరిధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సూచనలు సలహాలు అనగా కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం, త్వరితగతిన టాబ్ ఎంట్రీలు చేయడం సకాలంలో రైతుకు మద్దతు ధర చెల్లించడం ప్రభుత్వం గుర్తించిన బోనస్ కు అర్హత గల 7 సన్న వెరైటీ ల యొక్క సమాచారం (బిపిటి 5204, 15048, 1638, 7715, జై శ్రీ రామ్, డబ్ల్యూ జి యల్ 44) వంటి సూచనలు గౌరవ కలెక్టర్ గారు జిల్లాలోని సెంటరు ఇంచార్జి లకు ఇవ్వడం జరిగింది. ఇట్టి సమావేశం లో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) సివిల్ సప్లై మేనేజర్, వ్యవసాయ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డీజేలకు దూరంగా.. అడుగుల భజనకు ప్రాధాన్యం

-చౌదర్పల్లి--హస్నాబాద్ టీముల సంయుక్త అడుగుల భజనతో ఆకట్టుకున్న వినాయక నిమజ్జన వేడుకలు



బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:

బొంరాస్‌పేట్ మండలంలో వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. నిమజ్జన శోభాయాత్రల్లో డీజేలకు దూరంగా ఉంటూ సంప్రదాయ అడుగుల భజనకు భక్తులు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ సందర్భంగా చౌదర్పల్లి, హస్నాబాద్ గ్రామాలకు చెందిన అడుగుల భజన బృందాలు కలిసి ప్రత్యేకంగా భజన కార్యక్రమాన్ని నిర్వహించాయి. రెండు గ్రామాల బృందాలు సమన్వయంతో అడుగులు వేస్తూ భక్తిగీతాలు ఆలపించడంతో నిమజ్జన శోభాయాత్రలో సందడి నెలకొంది. అడుగుల భజనలో యువత ఉత్సాహంగా పాల్గొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. సంప్రదాయ వాయిద్యాల తాళాలకు అనుగుణంగా భజన బృందాలు ప్రదర్శన ఇవ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డీజే శబ్దాలకు బదులుగా భక్తిగీతాలు, భజనలతో వినాయకుడిని సాగనంపడం అందరినీ ఆకట్టుకుంది. చౌదర్పల్లి--హస్నాబాద్ బృందాలు కలిసి నిర్వహించిన అడుగుల భజన నిమజ్జన వేడుకల్లో ప్రత్యేకంగా నిలిచింది. భక్తి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఫొటో, వీడియో గ్రాఫర్స్ ఎన్నికలను విజయవంతం చేయాలి

-గాదే లింగమూర్తి ప్యానెల్‌కు మంగపేట మండల అసోసియేషన్ మద్దతు

మంగపేట, సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక)



ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నేడు జరగనున్న నేపథ్యంలో మంగపేట మండలానికి చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంగపేట మండల అసోసియేషన్ అధ్యక్షులు వడ్లకొండ ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ ఎన్నికల్లో గాదే లింగమూర్తి ప్యానెల్‌కు మంగపేట మండల అసోసియేషన్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి, సంఘం బలోపేతం కోసం పనిచేసే నాయకత్వాన్ని ఎన్నుకోవడం ప్రతి సభ్యుడి బాధ్యత అని అన్నారు.ఎన్నికల సందర్భంగా మంగపేట మండలం నుంచి సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు సభ్యుల కష్టసుఖాల్లో అండగా నిలిచే నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని సూచించారు. మండలానికి చెందిన సభ్యులందరూ ఐక్యంగా పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలని వడ్లకొండ ప్రవీణ్ కుమార్ కోరారు.

# సమతుల ఆహారంతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

-గట్లమల్యాలలో ఘనంగా పోషణ మాసం అవగాహన కార్యక్రమం

నంగునూరు, సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక):





సమతుల ఆహారంతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీఓ హరిత పేర్కొన్నారు. పోషణ మాసం సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాలలో శనివారం సెక్టార్ స్థాయి పోషణ మాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ హరిత ఆధ్వర్యంలో, గ్రామ ఉపసర్పంచి తిప్పని శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, తల్లులకు సమతుల్య ఆహారం, పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. స్థానికంగా, సులభంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరు ధాన్యాలను రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు.

### ఆకుకూరలు, కూరగాయలతో ఆరోగ్యం

ఆకుకూరలు, కూరగాయల్లో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు సమృద్ధిగా ఉంటాయని చెప్పారు. వీటిని తరచుగా ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించవచ్చని వివరించారు. ఖరీదైన ఆహార పదార్థాల కోసం ఎదురు చూడకుండా, స్థానికంగా లభించే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వినియోగించుకోవాలని తల్లులకు సూచించారు.

### పప్పులు, చిరుధాన్యాల ప్రాధాన్యత

పిల్లల ఎదుగుదలకు అవసరమైన మాంసకృత్తులు అందించడంలో పప్పు ధాన్యాలు ఎంతో ముఖ్యమని తెలిపారు. కందిపప్పు, పెసరపప్పు, శనగలు, మినుములు తదితర పప్పు ధాన్యాలతో పాటు జొన్నలు, సజ్జలు, రాగులు వంటి చిరు ధాన్యాలను పిల్లల ఆహారంలో చేర్చాలని సూచించారు. చిన్నారులకు అందించే బాలామృతం ఉపయోగించి వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసి అందించే విధానాన్ని తల్లులకు ప్రదర్శన ద్వారా వివరించారు. పిల్లలకు నచ్చే విధంగా రుచికరంగా, పోషక విలువలు తగ్గకుండా వంటకాలను తయారు చేసి అందించాలని సూచించారు.

### పోషణ ప్రతిజ్ఞ

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి కుటుంబంలో పోషకాహారంపై అవగాహన పెంచడంతో పాటు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషకాలను అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

### ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాశన

కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు పూర్తయిన చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలను అందించాలని చెప్పారు. ఆరు నెలల తర్వాత వయసుకు తగిన అదనపు ఆహారాన్ని క్రమంగా పరిచయం చేయాలని చెప్పారు. దీని ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని తల్లులకు సూచించారు.

### సమన్వయంతో పోషణ కార్యక్రమాలు

గ్రామస్థాయిలో పోషణ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే అంగన్వాడీ, ఆరోగ్య, విద్యా శాఖలతో పాటు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి తిప్పని శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేశ్, ఆరోగ్య శాఖకు చెందిన కనకయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసి రమేశ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చాడ వీరారెడ్డి, ఆశా కార్యకర్తలు, వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, సమగ్ర వనరుల కేంద్రం ప్రతినిధి శిరీష, తల్లులు తదితరులు పాల్గొన్నారు. పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం ద్వారా ఆరోగ్యవంతమైన తరం నిర్మాణానికి బాటలు వేయవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# జిల్లాలో హోటల్స్, రెస్టారెంట్లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు







కామారెడ్డి, సెప్టెంబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ ఫుడ్ సేఫ్టీ కమీషనర్ ఆదేశాల మేరకు శనివారం కామారెడ్డి భిక్నూర్ ప్రాంతాల్లోని హోటల్స్, రెస్టారెంట్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో పరిశుభ్రత లోపాలు, ఎఫ్ ఎస్ ఐలైసెన్స్ / రిజిస్ట్రేషన్ లేకుండా ఆహార వ్యాపారం చేస్తున్న వారినిగుర్తించడం జరిగింది. ఎఫ్ ఎస్ ఎస్ ఐ ఏ ఐ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వారికి మరియు పరిశుభ్రత పాటించని వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది. ఆహారంలో వాడేందుకు నిల్వ ఉంచిన సింథటిక్ ఫుడ్ కలర్స్ ను అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. అనుమానిత ఆహార శాంపిల్స్ సేకరించి విశ్లేషణ నిమిత్తం స్టేట్ ఫుడ్ లాబొరేటరీ, నాచారంకు పంపడం జరిగింది. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పుడు సేఫ్టీ స్టాండర్డ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శం

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, సెప్టెంబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె 131వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నిబద్ధత, పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అసమాన తలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం ప్రజాస్వామ్య విలువలను, సమానత్వ భావనను మరింత బలోపేతం చేసేలా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం కల్పించడమే చాకలి ఐలమ్మ ఆశయాలకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ సేవలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడంతో పాటు, ఆమె ఆశయాల సాధన దిశగా సమాజం ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై.గిరి, తహసీల్దార్ హిమబిందు, బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉప్పా ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నాగరాజు, శివరాములు, కొత్తపల్లి మల్లయ్య, మహేశ్, రాజయ్య, శ్రీకాంత్, గణేష్, విఠల్, వినోద్, నాగభూషణం, టీఎన్జీవోస్' అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, నరేష్, పవన్, స్వామి, సునీత, విజయశాంతి, శాంతయ్య, కృష్ణప్రసాద్, శ్రీకర్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# దమ్మన్నపేట మోడల్ స్కూల్ లో పీఎంశ్రీ మాక్ పార్లమెంట్ కార్యక్రమం

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట తెలంగాణ మోడల్ స్కూల్ లో ఘనంగా పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా శనివారం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్య క్రమాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహిం చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ స్ఫూర్తి పార్లమెం టరీ విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు నాయకత్వ లక్షణాలు ఆత్మవిశ్వాసం సంభాషణా నైపుణ్యాలు సమస్యలపై చర్చించి పరిష్కారాలను సూచించే సామర్థ్యాలను పెంపొందించడమే ఈ కార్య క్రమం ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తెలిపారు మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు





స్పీకర్ ప్రధానమంత్రి మంత్రులు ప్రతిపక్ష సభ్యులు తదితర పాత్రలను పోషించారు పార్లమెంట్ సమావే శాల తరహాలో ప్రశ్నోత్తరాలు చర్చలు వివిధ ప్రజా సమస్యలపై సభ్యుల అభిప్రాయాలు ప్రభుత్వ విధానాలపై చర్చ వంటి అంశాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు ఈసందర్భంగా ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రాయోగిక అవగాహనను కల్పిస్తాయని అన్నారు భవిష్యత్తులో బాధ్యతాయుత మైన చైతన్యవంతమైన పౌరులుగా ఎదగడానికి ఈ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామాల్లో ఘనంగా పోషణ మాసం వేడుకలు: అవగాహన కల్పించిన డిండి సెక్టార్ సూపర్‌వైజర్ రేణుక

**తెలంగాణ పత్రిక డిండి, సెప్టెంబర్ 26:**

మండల పరిధిలోని జేత్య తండా, కల్య తండా మరియు బొగ్గులదోన గ్రామాల్లో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిండి సెక్టార్ సూపర్‌వైజర్ ఎం. రేణుక గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రేణుక మాట్లాడుతూ.. కిశోర బాలికల్లో ఐరన్ (రక్తహీనత) లోపం రాకుండా ఉండాలంటే నిత్యం రాగిజావ, బెల్లం, పల్లీలు, ఆకుకూరలు మరియు సీజనల్ పండ్లను ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయల్లో ఐరన్ అధికంగా ఉంటుందని, అలాగే



పప్పుధాన్యాల ద్వారా శరీరానికి కావలసిన మాంసకృత్తులు (ప్రోటీన్లు) లభిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, పిల్లల ఆరోగ్యం మెరుగుపడటం కోసం ఐసీడీఎస్ డిపార్ట్‌మెంట్ నిరంతరం కృషి చేస్తోందని, శిశువుల ఆరోగ్య పరిస్థితిని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కిషన్ తేజు



అంగన్‌వాడీ టీచర్ జ్యోతి సీతా రావమ్మా శ్రీదేవి ఏయనుఎం హవేరీ బొగ్గులదోన ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో తల్లులు, బాలికలు పాల్గొన్నారు.

# తెలంగాణ కొండ కొండలక్ష్మణ్ బాపూజీ లెక్చరర్ ఉమాశేషారావు

**కామారెడ్డి, సెప్టెంబర్ 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ చరిత్రలో స్వాతం త్ర్యసమరయోధుడిగా, గాంధే యవాదిగా, ప్రజా నాయకు డిగా, సామాజిక సంస్కర్తగా తనదైన ముద్ర వేసిన మహ నీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ. పదవులు, అధికారాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, తెలంగా ణ ప్రజల ఆకాంక్షల కోసం జీవి తాంతం పోరాడిన త్యాగధను డు ఆయన. కొండా లక్ష్మణ్ బా పూజీ 1915 సెప్టెంబరు 27న అప్పటి ఆదిలాబాద్ జిల్లాలోని వాంకిడి గ్రామంలో జన్మించా రు. చిన్నతనం నుంచే దేశభక్తి, సామాజిక చైతన్య భావాలు ఆయనలో పెరిగాయి. ఉర్దూ, మరాఠీ మాధ్యమాల్లో విద్యా భ్యాసం చేసిన ఆయన అనం తరం న్యాయశాస్త్రా న్నిఅభ్యసించి న్యాయవాదిగా ప్రజలకు సేవలంది ంచారు. న్యాయవాద వృత్తిని కేవలం జీవనోపాధిగా కాకుండా ప్రజలకు న్యాయం అందించే సాధనంగా భావిం చారు. హైదరాబాద్ సంస్థా నం లో నిజాం పాలన కొనసా గు తున్న కాలంలో ప్రజలకు పౌర హక్కులు,ప్రజాస్వామికహక్కు లు కల్పించాలనే లక్ష్యంతో జరిగిన ఉద్యమాల్లో బాపూజీ చురుకుగా పాల్గొన్నారు. 1938 లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహ ఉద్యమం లో పాల్గొని అరెస్టయ్యారు. 19 42లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలోనూ పాల్గొని బ్రిటి ష్ పాలనకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించారు. నిజాం పాలనకువ్యతిరేకంగాప్రజాస్వా మ్య హక్కుల కోసం పోరాడు తూ ఎన్నో ఇబ్బందులను ఎదు ర్కొన్నారు. ప్రజా ఉద్యమకా రుల తరఫున న్యాయవాదిగా నిలబడి వారికి అండగానిలిచా రు.స్వాతంత్ర్యం వచ్చిన తరు వాత కూడా ఆయన ప్రజాసే వను కొనసాగించారు. 1952 నుంచి 1978 వరకు శాసనసభ సభ్యుడిగా పనిచేశారు.డిప్యూ టీ స్పీకర్‌గా, మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 1967లో భువనగిరి నియోజక వర్గం నుంచిఎన్నికై రాష్ట్రమంత్రి వర్గంలోసమాచార,పౌరసంబం ధాలు,



కార్మిక శాఖలకు మంత్రిగా సేవలందించారు. పదవిలో ఉన్నప్పటికీ సామాన్య ప్రజల సమస్యలను విస్మరించకుండా వారి సంక్షేమం కోసం కృషి చేశారు. చేనేత కార్మికులు, పద్మశాలీలు, వెనుకబడిన వర్గాలు, అణగారిన ప్రజల అభ్యున్నతికి బాపూజీ విశేష కృషి చేశారు. చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లా రు. కార్మికులు, పేదలు, బలహీ న వర్గాలకు సామాజిక న్యా యం అందాలని నిరంతరం పోరాడారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, స్వాభిమానం పెంపొందాలని ఆకాంక్షించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితంలో తెలంగా ణ ఉద్యమం ఒక ముఖ్యమైన అధ్యాయం. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్య మానికి ఆయన బహిరంగంగా మద్దతు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ తన మంత్రి పదవిని సైతం త్యజించారు. అధికారాన్ని, పదవిని పట్టుకొని ఉండటం కంటే ప్రజల ఆకాంక్షలకు అండగా నిలబడటమే తన కర్తవ్యమని ఆయన తన ఆచరణతో నిరూపించారు.

పదవిని త్యజించి తెలంగాణ ఉద్యమానికి అంకితమైన ఆయన త్యాగం తెలంగాణ చరిత్రలోచిరస్థాయి గానిలిచిపో యింది.తరువాతి కాలంలో కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన తనవయస్సు నులెక్కచేయకుండా ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే ఆకాంక్షతో వివిధ దశల్లో జరిగిన ఉద్యమాలకు నైతిక బలాన్ని అందించారు. తన జీవితకాలంలో తెలంగా ణ రాష్ట్రం ఏర్పడకపోయినా, తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటం తదుపరి తరాలకు స్ఫూర్తిగా నిలిచింది. బాపూజీ జీవితం పదవులు, అధికారాల చుట్టూ తిరగలేదు. ప్రజాసేవ, సామాజికన్యాయం, ప్రజాస్వా మ్యం, తెలంగాణ ఆత్మగౌరవం అనే విలువల చుట్టూ ఆయన జీవితం సాగిం ది. ఎన్నో ఉన్నత పదవులు నిర్వహించినప్పటికీ నిరాడం బర జీవితం గడిపారు. వ్యక్తిగ త ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చారు. గాంధేయ సిద్ధాంతా లను విశ్వసించి, తన ఆచరణ లో వాటిని పాటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 2012 సెప్టెంబరు21 నహైదరాబాద్‌లో 97 సంవత్సరాల వయస్సులో కన్నుమూశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని ఆయన ప్రత్యక్షంగాచూడలేకపోయినా, తెలంగాణ కోసం ఆయన చేసి న పోరాటం, త్యాగం, ప్రజాసేవ చరిత్రలోచిరస్థాయిగానిలిచిపో యాయి. కొండా లక్ష్మణ్ బాపూ జీ జీవితం ఒక వ్యక్తి జీవితం మాత్రమే కాదు; అది పోరా టానికి, త్యాగానికి, ప్రజాసే వకు, ఆత్మగౌరవానికి ప్రతీక. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడిన ఆయన, సా మాజిక న్యాయం కోసం కృషి చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం మంత్రి పదవిని సైతం త్యజించి తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు. ఆయన త్యాగాలు, సేవలు, ఆదర్శాలు నేటి తరానికిత్యజించినస్ఫూర్తిదాయకం. ప్రజల కోసం పదవు లను సైతం త్యజించిన మహ నీయుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.

## కోటగిరిలో చాకలి ఐలమ్మ 131వ. జయంతి వేడుకలు

**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26.**

కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ.జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. మహిళలు సైతం అన్యాయాన్ని ఎదిరించి పోరాడగలరని ఐలమ్మ తన ధైర్యసాహసాలతో చాటిచెప్పారని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు ఆమె పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, రాజక వృత్తిదారులు,



మహిళలు, యువకులు పాల్గొని ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్యాట్ల బాలయ్య కాశీరాం కోట్ల పెంటయ్య సత్యనారాయణ గజేందర్ ఎర్రన్న రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ మైనార్టీ అధ్యక్షుల నియామకం

**-మండల మైనార్టీ అధ్యక్షులుగా యాసీన్ పట్టణ మైనార్టీ అధ్యక్షులుగా అష్మి**
**-నియామక పత్రం అందించిన జిల్లా మైనార్టీ చైర్మన్ షేక్ రియాజ్**





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులుగా యాసీన్ పట్టణ మైనార్టీ అధ్యక్షులుగా అష్మి నియమిస్తున్నట్లు జిల్లా మైనార్టీ చైర్మన్ షేక్ రియాజ్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడ్డ యాసిన్ అష్మి మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అహ్మతుల్లా హుస్సేన్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము మాపై నమ్మకం ఉంచి మండల పట్టణ అధ్యక్షులుగా నియమించిన మైనార్టీ చైర్మన్ జిల్లా వర్గ సభ్యులకు మండల కార్యవర్గ సభ్యులకు గ్రామ అధ్యక్షులకు ప్రముఖులకు పుర ప్రముఖులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం మండలం తో పాటు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణ మహిళ స్ఫూర్తిదాయిని చాకలి ఐలమ్మ

**-దోమకొండమాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్**



**కామారెడ్డి, సెప్టెంబర్ 26 , (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూచాకలి ఐలమ్మ తెలంగాణ ఆత్మగౌర వానికి ప్రతీక అని, ఆమె ధైర్యం, తెగువ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భూమి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం రజాకార్లకు, దొరలకు ఎదురొడ్డి పోరాడిన వీరనారి ఐలమ్మ అని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక రజక సంఘం ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రారంభ బాల్య సంరక్షణ, విద్యపై (ఈసీసీడి) డే అవగాహన

**-చేతనగర్ అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో**

**పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26.**

పోతంగల్ మండలంలోని చేత నగర్ అంగన్వాడి కేంద్రంలో టీచర్స్ దురుపతి ఆధ్వర్యంలో ప్రారంభ బాల్య సంరక్షణ విద్యపై (ఈసిసిడి, డే ) కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. చిన్న పిల్లలు ఆరోగ్యం భద్రతా పోషణ సంరక్షణతో పాటు వారి శారీరక మానసిక సామాజిక భాష అభివృద్ధికి అందించే విద్యను ప్రారంభ బాల్య సంరక్షణ విద్యా అని ఈ కార్యక్రమం సందర్భంగా పిల్లల తల్లులకు తెలియజేశారు. మాత శిశు సంక్షేమ





కమిటీ సభ్యులకు సభ్యులతో మాట్లాడి గ్రామాలలో ఉన్న గర్భిణీలు బాలింతలు, చిన్నారులు ఆకుకూరలు కూరగాయలను అధికంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ కమిటీ సభ్యుల ద్వారా తమములో ఉన్న గర్భిణీలకు తెలియజేసే విధంగా వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా టీచర్ దురుపతి మాట్లాడుతూ.... పిల్లల సంరక్షణ పోషణ ఆటల ద్వారా అభ్యాసం సమగ్ర అభివృద్ధి అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అనిత గంగాసాగర్ అంకిత అనిత శ్రీలత దురుపతి బాయి ఆయమ్మ నవీన తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణలో కొలన్ హన్మంత్‌రెడ్డి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:**

మేడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ అభయాంజనేయ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మురళి, ప్రశాంత్‌రెడ్డి, సాంబశివరావు, మధుసూదన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రఫత్ తదితరులు పాల్గొన్నారు.

# సాందీపని డిగ్రీ విద్యార్థుల విజ్ఞాన యాత్ర



**కామారెడ్డి, సెప్టెంబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**




కామారెడ్డికి చెందినసాందీపని డిగ్రీ కళాశాలకు చెందిన లైఫ్ సైన్సెస్ విద్యార్థిని విద్యార్థులు శనివారం హైదరాబాద్ పట్టణంలోని హబ్సిగూడలో గల బయోలాజికల్ సెంటర్, ప్రయోగశాలను సందర్శించారు. కణాలు , జీవుల జీవక్రియలను వాటి పనితీరును అర్థం చేసుకోవడం ద్వారా వైద్య , వ్యవసాయ, వన్యప్రాణి సంరక్షణ రంగాలను ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చు అని తెలుసుకున్నారు. అదేవిధంగా తార్నాకలో గల సపల ఆర్గానిక్స్ లిమిటెడ్ ను సందర్శించి వైద్యరంగంలో ఉపయోగించే మెటీరియల్ మరియు మందుల తయారీని, గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సఫల ఆర్గానిక్ ప్రవేట్ లిమిటెడ్ డైరెక్టర్, ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గారు విద్యార్థులను కలిసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజ్ఞాన యాత్రలో పాల్గొన్న కళాశాల లైఫ్ సైన్సెస్ హెచ్.ఓ.డి. పి. బాల నర్సు, ఉపన్యాసకురాళ్ళు అంజనీ భార్గవి, నివేదిత , మాధురి మరియు విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపుల్స్ ఎస్. సాయిబాబు అభినందించారు.

# చిట్యాల ఐలమ్మకు మా నాకొండూరులో ఘనంగా జయంతి ఉత్సవాలు

**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**



మండలంలోని అన్ని గ్రామాల రజక సంఘ ప్రతినిధులు వచ్చి మండలంలో మన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు అణచివేతకు, అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ గారి స్ఫూర్తి తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ మార్గదర్శకం. ఆమె జయంతి సందర్భంగా ఘనంగా మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొని జయంతి శుభాకాంక్షలు తెలిపినారు

# నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ తెలంగాణకు మణిహారం





**-రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరణే లక్ష్యం**
**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**-నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని పరిశీలించిన మంత్రి తుమ్మల**

**నంగునూరు, సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక):**

తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును మరింత విస్తరించి, రైతులకు స్థిరమైన అధిక ఆదాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని శనివారం జిల్లా కలెక్టర్ కె. హైమావతితో కలిసి మంత్రి సందర్శించారు. ఫ్యాక్టరీ పనితీరు, గెలల ప్రాసెసింగ్, నీటి లభ్యత, రిఫైనరీ నిర్మాణ పనులు, పర్యావరణ పరిరక్షణ చర్యలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తాను చేసిన తొలి సంతకం నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించినదేనని తెలిపారు. అధికారుల సమన్వయం, కృషి కారణంగా ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యాయని పేర్కొన్నారు.

**70 వేల మెట్రిక్ టన్నుల గెలల ప్రాసెసింగ్**

నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలో మార్చి నెల నుంచి ఇప్పటివరకు సుమారు 70 వేల మెట్రిక్ టన్నుల ఆయిల్‌పామ్ గెలలను ప్రాసెస్ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఫ్యాక్టరీలో నూనె వెలికితీత నిష్పత్తి (ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో–ఓఈ ఆర్) అధికంగా రావడం వల్ల రైతులకు మరింత మెరుగైన ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభించిన సమయంలో ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు సుమారు రూ.12 వేలుగా ఉండగా, ప్రస్తుతం రూ.24 వేల వరకు పెరిగిందని వివరించారు. రైతులకు గిట్టుబాటు ధర, ప్రాసెసింగ్ సౌకర్యాలు



అందుబాటులో ఉండటం ద్వారా ఆయిల్‌పామ్ సాగు మరింత ఆకర్షణీయంగా మారుతుందన్నారు.

**తెలంగాణకు నర్మెట్ట ఫ్యాక్టరీ మణిహారం**

దేశంలోనే అత్యాధునిక యంత్ర సామగ్రితో నిర్మించిన నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ తెలంగాణ రాష్ట్రానికి మణిహారంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న నర్మెట్ట ఫ్యాక్టరీ అన్ని జిల్లాల ఆయిల్‌పామ్ రైతులకు సేవలు అందించేందుకు అనుకూలమైన ప్రాంతంలో ఉందన్నారు. ఖమ్మం జిల్లా రాష్ట్రంలోని ఒక మూలన ఉండటంతో అక్కడి ఫ్యాక్టరీలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల రైతులకు సమర్థవంతంగా సేవలందించడం సాధ్యం కావడం లేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రాంతాల వారీగా ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

పది వేల ఎకరాలకు ఒక ఫ్యాక్టరీ లక్ష్యం రాష్ట్రంలో కనీసం 10 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు ఉన్న ప్రతి ప్రాంతానికి ఒక ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి 11 ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలు నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు.

రిలయన్స్ సంస్థ తెలంగాణలో రిఫైనరీతో కూడిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని అన్నారు.

**తెలుగు రాష్ట్రాల్లో దేశంలో సగానికి పైగా ఆయిల్ పామ్ సాగు**

దేశవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతోందన్నారు. దీనిలో సగానికి పైగా సాగు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే ఉందని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 40 సంవత్సరాల క్రితమే ఆయిల్‌పామ్ సాగు ప్రారంభమైందని చెప్పారు. ప్రస్తుతం దాదాపు 6 లక్షల ఎకరాల్లో సాగవుతోందన్నారు.

తెలంగాణలో గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ఆయిల్ పామ్ సాగు వేగంగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రస్తుతం సుమారు 4 లక్షల ఎకరాల్లో పంట సాగవుతోందని తెలిపారు. రాబోయే మూడు, నాలుగు సంవత్సరాల్లో తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగును 10 లక్షల ఎకరాలకు విస్తరించాలన్నది తన ఆకాంక్ష అని మంత్రి వెల్లడించారు.

**నర్మెట్టలో వచ్చే ఏడాది రిఫైనరీ పూర్తి**

నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీలో ప్రస్తుతం రిఫైనరీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది నాటికి రిఫైనరీ పనులు పూర్తిచేసి, ఫ్యాక్టరీలోనే ఆయిల్‌ను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. దీనివల్ల ముడి పదార్థం నుంచి తుది ఉత్పత్తి వరకు విలువ జోడింపు ప్రక్రియ రాష్ట్రంలోనే జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

**వ్యర్థాల నుంచే విద్యుత్ ఉత్పత్తి**

ఫ్యాక్టరీలో ప్రాసెసింగ్ అనంతరం మిగిలే గెలల పిప్పి వంటి వ్యర్థాలను కూడా సమర్థవంతంగా వినియోగిస్తున్నామని మంత్రి తెలిపారు. వాటి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసి ఫ్యాక్టరీ అవసరాలకు వినియోగిస్తున్నామని చెప్పారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడే మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి ఫ్యాక్టరీ అవసరాలకు వినియోగిస్తున్నామని తెలిపారు. దీంతో పరిసర ప్రాంతాల రైతులకు, వ్యవసాయ భూములకు ఎలాంటి నష్టం కలగకుండా పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.

**తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి నీటి సరఫరా**

ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా ఫ్యాక్టరీలో నీటి సమస్య తలెత్తిందని మంత్రి తెలిపారు. ఈ పరిస్థితిని గుర్తించిన జిల్లా కలెక్టర్



కె.హైమావతి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తపాసు పల్లి రిజర్వాయర్ నుంచి నీటిని అందుబాటులోకి తీసుకు వచ్చారని చెప్పారు. ఫ్యాక్టరీకి సరఫరా చేయించారని పేర్కొన్నారు.

ఫ్యాక్టరీ కార్యకలాపాలకు అవసరమైన నీటిని సమకూర్చడంలో ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం తరపున మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

**విదేశీ మారక ద్రవ్య ఆదాయం పెంచే అవకాశం**

దేశంలో సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరించినట్లయితే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వంట నూనెలపై ఆధారపడటం తగ్గి, దేశానికి గణనీయమైన విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేలా 44 శాతం దిగుమతి సుంకాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన ఎంపీల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంపై విజ్ఞప్తి చేసినట్లు మంత్రి వెల్లడించారు.

**రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు రావాలి**

ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ సాపేక్షంగా స్థిరమైన, అధిక ఆదాయం అందించే ఆయిల్‌పామ్ తోటల సాగు వైపు రైతులు అధిక సంఖ్యలో ముందుకు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణతో పాటు ఫ్యాక్టరీలు, రిఫైనరీలు, అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందితే రైతులకు మార్కెట్ సౌకర్యాలు మెరుగవుతాయని చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట ఆర్డీవో సదానందం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి, వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ ప్రజాప్రతినిధులు, ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.,





# మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే గండ్రసత్య నారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది: (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26





భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు,మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపించే లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంత మహిళలు సంఘటితంగా ముందుకు సాగి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడానికి ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వేలాది మంది మహిళలు చిన్నచిన్న పొదుపులతో ప్రారంభించి నేడు స్వయం ఉపాధి రంగాల్లో విజయవంతంగా రాణిస్తున్నారని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు, వడ్డీ రాయితీలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి ఆదాయ వనరులను మహిళా సంఘాలకు అందజేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. దీనివల్ల మహిళలు ఉపాధి పొందడమే కాకుండా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకునే అవకాశం కలుగుతుందన్నారు. మహిళలు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో కూడా ముందుకు రావాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహత్తర లక్ష్యంతో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల సాధికారత ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు బలపడితే కుటుంబం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు. అందుకే మహిళా సంఘాల అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం అంది స్తోందని చెప్పారు. మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, స్వయం ఉపాధి రంగాల్లో విజయాలు సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహిళా సంఘాల ద్వారా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా పతినిధులు, అధికారులు, మహిళా సంఘాల నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంస్కృతిక ఐక్యతకు దోమకొండ కోటచిహ్నం

-నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవశీ

-కవి లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి సెప్టెంబర్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





మనిషికి ఎన్ని ఉన్నా ఎంత ఉన్నా ప్రకృతి పట్ల ఆకర్షణ ఉం టుంది ప్రపంచంలో చాలా విం త ప్రదేశాలు, చారిత్రక కట్ట డా లు, జలపాతాలు, కొండలు, లో నలు, శీతల ప్రాంతాలు స ము ద్ర తీర ప్రాంతాలు పర్యట క ప్రాంతాలుగా చెబుతారు. మనిషి మానసిక ఆనందానికి ప్రేరణ కు అవి తోడ్పడతాయి. 2024 ప్రపంచ టూరిజం యొ క్క ఉద్దేశం పర్యటకము మరి యు శాంతిగా ప్రకటించింది. ప్రపంచ ప్రజల మధ్య సామర స్యాన్ని మరియు అవగాహ న ను పెంపొం దించడం లోప్రయా ణం యొక్క ముఖ్య పాత్రను తెలుపుతుంది. ఈ ప్రయాణం వల్ల ప్రపంచ ప్రజల మధ్య ఒక భావనఏర్పడుతుంది.ప్రపంచం లో కొన్ని దేశాలు శాంతి మరియు స్థిర త్వానికి పర్యావ రణమే ఒక కారణం రెండు ప్రపంచ యుద్దా లు జరిగిన ఏ యుద్ధంలో పా ల్గొనకుండా త టస్థంగా ఉన్న స్విట్జర్లాండ్ దే శం అత్యధిక శాతశీ పర్యటక రంగం ద్వారానే ఆదాయాన్ని ప్రపంచంలో ఆరు అత్యంత శాంతియుత దేశాలు గా ఉ న్నాయి. ఐస్లాండ్, ఐర్లాండ్, ఆస్ట్రియా, న్యూజిలాండ్, సింగపూర్ ఇవి ప్రపంచంలోని చాలా దేశాల ప్రజలను ఆకర్షిం చి ఆదాయాన్ని పొందడమే కా కుండా ప్రపంచ ప్రజల మధ్య సామరస్యాన్ని పెంపొందిస్తుం ది. 1980 నుండి ఐక్యరా జ్య సమితి ప్రపంచ పర్యాటక సం స్థ ఈ వేడుకలను సెప్టెంబర్ 27న నిర్వహిస్తుంది. 1970లో యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూ రిజం ఆర్గనైజేషన్ దీన్ని స్వీక రించింది. ఈ టూరిజం అన్నది ప్రపంచవ్యాప్తంగా సామాజిక సాంస్కృతిక రాజకీయ ఆర్థిక విలువలను ఎలా ప్రభావితం చేసిందో చూడడం, 1997 అక్టో బర్ లో ఇస్తాంబుల్, టర్కీలో జరిగిన ఐక్యరాజ్యసమితి ప్రతినిధి సభ 12వ సమావే శం లో ప్రతి సంవత్సరం ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగస్వామిగా వ్యవహరించడానికి ఒక అతిథి దేశాన్ని కేటాయించాల ననిర్ణయించింది.ప్రపంచ పర్యాటక దినోత్సవం చేయడంలో ముఖ్యమైన అంశం ప్రపంచవ్యాప్త పురోగతి సామాజిక మెరుగుదలకు ఒక సాధనంగా పర్యటకమును పేర్కొ న్నారు. సుస్థిర అభివృద్ధి కోసం 2030 ఎజెండాలో పే ర్కొ న్న ప్రపంచ సవాళ్ల గురిం చి అవగాహన కల్పించడానికి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి పర్యాటక పరి శ్రమ చేయగలిగే ప్రయత్నా లను తెలవడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. గత కొన్ని దశాబ్దాల్లో అంతర్జాతీయ పర్యాటకుల రాక గణనీయం గా పెరిగింది. 1950లో 25 మిలియన్ల నుండి 2019లో 1.3 బిలియన్లకు పెరిగింది. రెండు బిలియన్ డాలర్లుగా ఉన్న ఆదాయం 2015 నాటికి ఒక వెయ్యి రెండు వందల అర వై బిలియన్ డాలర్లకు పెరిగింది. పర్యాటక రంగం ప్రపంచం లో జిడిపిలో 10 శాతం విలువ చేస్తుందనిఅంచనావేయబడింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది ఉద్యోగాలలో ఒకటి అందిస్తుం ది. 2030 వరకు పర్యాటక రంగంలో శాతం వార్షిక వృద్ధి ఉంటుందని యుఎన్ డబ్ల్యు టి ఓ అంచనావేస్తోంది. భార తదేశంలో ఈవర్షక్రమద్యా రా 2018 లో 240 బిలియన్ డాలర్లు లేదా భారత జిడిపిలో 9.2 శాతం ఉంటుందని అంచ నా చేయబడింది. ఈ పరిశ్రమ భారతదేశంలో 42.6 మిలియ న్ల మందికి ఉపాధి కల్పిస్తుం ది. అని అంచనా పర్యటక మంత్రి త్వ శాఖ గణాంకాల ప్రకారం 2017 లో 10.04 మిలియన్ల విదేశీ పర్యాటకులు భారతదే శానికి రావడం జ రి గింది. వరల్డ్ ఎకనామిక్ ఫో రం ట్రావెలింగ్ టూరిజం డెవలప్మెం ట్ ఇండెక్స్ 2024 విడుదల చేయగా దక్షిణాసియాలో భార త దేశ పర్య టక రంగం 39వ స్థానంలో ఉంది. ప్రపంచ ప్రజ ల మధ్య సాంస్కృతిక పరిర క్షణకు పర్యటక రంగం నుండి వచ్చే ఆదాయం వల్ల మెరుగైన జీవన ప్రమా ణాలు ఆరోగ్యం విద్య ఇతర అవసరాలకు లభిస్తుంది. తెలంగాణలో కూడా రామాప్ప దేవాలయం యునెస్కోచే వారసత్వ కట్ట డంగా గుర్తించ బడింది. ఇలా ఉమ్మడి రాష్టం లో అనేక పర్యటక ప్రాంతాలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లా దోమకొండ లో గడికోట లింగం పేటలోనాగన్న బావి సిరిసిల్ల కోట ఆదిలాబా ద్ జిల్లాలో కుంతల జలపా తం, భోగత జలపాతం ప్రతి జి ల్లా కేంద్రంలో ఏదో ఒక విశేషమైన చారిత్రక కట్టడం ఉంది. టూరిజం క్లబ్బు ల ద్వారాపర్య టకులను ఆక ర్షించడంతో పా టు మౌలిక వస తులనుకల్పిం చే బాధ్యత కూడా ప్రభుత్వా లు తీసుకోవాలి. సాంస్కృ తి క ఐక్యతతో పాటు ఉపా ధి అవకాశాలను కల్పిస్తుంది భారతదేశంలో తాజ్ మహల్ అందాలు నేటికి కూడా చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఉపా ధి అవకాశాలను కల్పించేవర్క ఒక రంగాన్నిప్రోత్సహిద్దాం. మానసిక వికాసానికి, అంతర్జా తీయ శాంతికి పర్యటక రంగం ఎం తో తోహద పడుతుంది. మాల్దీవుల తో పోటీ పడే విధంగా పండిచ్చేరి గోవాలు మనదేశం లో ఉన్నాయి.

# గణపతికి ప్రత్యేక పూజలు

-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 25):



వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.వెల్దండ పట్టణంలోని ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహానికి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ మన సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. పండుగను ఘనంగా నిర్వహించడంతో పాటు ప్రకృతికి ఎలాంటి హాని కలగకుండా పర్యావరణహిత పద్ధతులను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు.మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు.రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక మీడియా మిత్రులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు

-ప్రత్యేక అభిషేకాలు మహాపూర్ణాహుతి పవిత్ర సమర్పణతో ముగింపు





జగిత్యాల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మూడు రోజులుగా వైభవంగా నిర్వహించిన పవిత్రోత్సవాలు శనివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. ఈఓ అంజన్న రెడ్డి ఆధ్వర్యంలో పవిత్రోత్సవాల చివరి రోజు అయినా ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి అనంతరం పట్టు వస్త్రాలతో విశేషంగా అలంకరించారు. యాగశాలలో అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మూలమంత్ర హోమాలను నిర్వహించి అనంతరం మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహాపూర్ణాహుతి అనంతరం యాగశాల నుంచి దేవాలయం వరకు ఉత్సవమూర్తులతో పాటు పవిత్రాలను తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి వారికి పట్టు పవిత్రాలను అలంకరించి కుంభ ప్రోక్షణ పవిత్ర సమర్పణ కార్యక్రమాలను ఆగమ శాస్త్రానుసారం నిర్వహించారు. చివరగా వేద పండితుల ఆధ్వర్యంలో ఆశీర్వచనం కార్యక్రమం నిర్వహించడంతో పవిత్రోత్సవాలు సంపూర్ణంగా ముగిశాయి. పవిత్రోత్సవాల సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు హోమాలు శోభాయాత్ర మరియు పవిత్ర సమర్పణ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## చాకలి ఐలమ్మ సేవలు స్ఫూర్తిదాయకం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జీవితం, పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటాన్ని, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పోషించిన పాత్రను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జే.కే. శేఖర్ యాదవ్, ఉప్పల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్, అధికార ప్రతినిధి ఉలుగొండ నారాయణదాసు, జిల్లా కార్యదర్శి పిసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ వేడుకలు



పాపన్నపేట, సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి అయిలమ్మ జయంతి వేడుకలను శనివారం పాపన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, కొబ్బరికాయ లు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. అన్యాయాన్ని ఎదిరించి ధైర్యంగా నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ జీవితం మహిళ లోకానికి, నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అని పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపేట నరేందర్ గౌడ్, పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్, బికొండ రాములు, రజక సంఘం మండల అధ్యక్షుడు గోపాల్, పి, సుమన్, తాజా మాజీ సర్పంచ్ తిమ్మయ్యగారి గురుమూర్తి గౌడ్, సుంకరి శివయ్య, ఎండి. గౌస్, పోతే దార్ మల్లన్న, లింగారెడ్డి, ఎండి, బాబర్ పటేల్, కుర్తివాడ ప్రసాద్ గౌడ్, కడారి ప్రభు, వెంకటేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పైతర నర్సింలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్

-రూ. 5 వేల ఆర్థిక సాయం



పాపన్నపేట, సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక)

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న సీనియర్ నాయకులు ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. పాపన్నపేట మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన పైతర నర్సింలు మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీనివాస్ గౌడ్ వెంటనే స్పందించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన శ్రీనివాస్ గౌడ్, వారి కష్ట కాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ. 5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తూ శ్రీనివాస్ గౌడ్ అందిస్తున్న సహాయాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సామెల్, చంద్రం గౌడ్, దావిద్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణ బిజెపి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.?బిజెపి పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ."భూమి కోసం, భుక్తి కోసం, నిజాం అరాచకాలు మరియు భూస్వాముల వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ. భూస్వామి విస్నూర్ దేశ్‌ముఖ్‌ను ఢీకొని, తన కౌలు భూమిలో పండించిన ధాన్యాన్ని కాపాడుకుని తెలంగాణ నారీమణుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఆమెది. ఆమె చూపించిన తెగువ, పోరాట పటిమ నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు బిజెపి ఎల్లప్పుడూ ముందుంటుంది" అని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్ పెంజర్ల రాకేష్ పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఉప్పు కిరణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, కోశాధికారి గాదాసి సతీష్,పోగుల రాజు, బొడ్డుపల్లి అంజి, బొడ్డుపల్లి సంపత్, బొడ్డుపల్లి నవీన్, శివ సాయి, మధుకర్, కుక్క అంజి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26 తెలంగాణ పత్రిక

ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన ఈదమ్మ మృతి చెందడం తో ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రామన్న ఆమె పార్థిహ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పగడ సంభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో రామన్న మిత్ర మండలి సభ్యులు శీను నాయక్ చింటూ శివ చిన్న జంగయ్య వెంకటయ్య యాదయ్య రమేష్ మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు

## గణితం కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

-డైట్ లెక్చరర్ కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఎండీ మెహరాజ్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పండిత్ రెడ్డి, ప్రశాంతి లకు సన్మానం




మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక):లి

మిర్యాలగూడ తెలంగాణ మ్యాథమెటిక్స్ టీఎంఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకలవాడ, మిర్యాలగూడ నందు గణితం కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైట్ లెక్చరర్స్‌గా నియమితులైన కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ఎండీ మెహరాజ్ అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు పండిత్ రెడ్డి, ప్రశాంతి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలకు అభినందనలు తెలియజేస్తూ, వారు తమ అనుభవం, బోధనా నైపుణ్యాలతో విద్యార్థుల విద్యాభివృద్ధికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీతలు తమను గుర్తించి గౌరవించిన తెలంగాణ మ్యాథమెటిక్స్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి సైదిరెడ్డి, టీఎంఎఫ్ నాయకులు శ్రీశైలం, శ్రీనివాసరావు, శశిధర్ రెడ్డి, తావూరియా, పద్మ, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, స్కైలాబ్, గురువారెడ్డి, నాగార్జున రెడ్డి, లోక్య నాయక్, కవిత, వెంకటేశ్వర్లు, గిరిజ, రజిత, బాలు, రామ్ సింగ్, వెంకట్ రెడ్డి, రాంబాయి, రాజ్యలక్ష్మి,శోభ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడుగా ఆర్ఎంపీ వైద్యుడిగా సేవలందించిన నారాయణ మృతి

-కన్నీరుతో వీడ్కోలు పలికిన కోలమద్ది గ్రామస్తులు

-దిక్కుతోచని స్థితిలో కుటుంబం ఆదుకోవాలంటూ వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 26

పేదరికంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ పాత్రికేయుడిగా, ఆర్ఎంపీ వైద్యుడిగా ప్రజలకు సేవలందించిన మండలంలోని కొల్లమద్ది గ్రామానికి చెందిన ఎడబోయిన నారాయణ(43) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కొన్నేళ్లుగా పాత్రికేయ వృత్తితో పాటు ఆర్ఎంపీ వైద్యుడిగా గ్రామ ప్రజలకు తనవంతు సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందారు. నారాయణ మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది మృతుడికి భార్య ఎడబోయిన సరితతో పాటు పిల్లలు ప్రణవి (13), శ్రీనిత్య (9), సుహాన్స్ (5) ఉన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న నారాయణ మృతి




చెందడంతో చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన నెలకొంది ఎంతో డబ్బు ఖర్చు చేసిన విధి ఆడిన వింత కాటకంలో ప్రాణాలు కోల్పోయారు పూర్తిగా ఆర్థిక ఇబ్బందుల్లో కురుకుపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తోపాటు దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సేవా సంస్థలు పెద్ద మనసుతో ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కుటుంబానికి అండగా నిలిచి పిల్లల చదువుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ్ మహా కార్యక్రమం

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషన్ మాసంలో భాగంగా పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి హాజరై మాట్లాడారు ఈ సంవత్సరం పోషణ్ మాసం సందర్భంగా సెప్టెంబర్ 9వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు పోషణ కార్యక్రమాలు జరుపుకుంటామని అన్నారు మన అంగన్వాడి మన బాధ్యత అనే భావనతో ముందుకు వెళ్తున్నామని అన్నారు ప్రతి



ఒక్కరూ అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలని సరైన పోషణతో సరైన ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు కేవలం పోషకాహారమే కాకుండా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి పోలంపల్లి గ్రామ సర్పంచ్ గుంటి లావణ్య మల్లేశం, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ పెరక రవీందర్, సిడిపిఓ శ్రీలత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కుమార్ అంగన్వాడి సూపర్వైజర్ పద్మ హై స్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం టి యాదాదేవి ఉపసర్పంచులు పోషణ్ అభియాన్ బీసీ ప్రమీల బీసీ ప్రణీత సఖి కేంద్రం బాధ్యులు కవిత దళిత సూపర్వైజర్లు ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు పిల్లలు కిషోర్ బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు

## మాడ్గులపల్లి మండల కేంద్రంలో 9వ పోషణ మాసం

మాడ్గులపల్లి// నల్గొండ//సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలం లో 9వ పోషణ మహా ప్రోగ్రాం కేజీబీవీ మాడుగులపల్లి మండల కేంద్రంలో చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వంశీధర్ మాట్లాడుతూ గవర్నమెంట్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సరి అయిన సమతుల పోషకాహారం అందిస్తుంది మంచి విద్య అందిస్తుంది కాబట్టి మీరు ఈ సేవలనీ సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని సూచించారు. సిడిపిఓ శాంతి మేడం మాట్లాడుతూ 9వ పోషణ మహా ప్రోగ్రాం ప్రాముఖ్యతను తెలియజేస్తూ పోషణ అంటే ప్రోటీన్స్ విటమిన్స్ ఖనిజ లవణాలు పిండి పదార్థాలు సమతుల్యతతో తీసుకొని ఆరోగ్య విద్యార్థిగా చదువుకోవాలి పరిశుభ్రత గురించి ఆరు రకాల పద్ధతుల గురించి మరియు రాబోయే తరాలకు మరియు మీ ఫ్యామిలీస్ కి మీ ఇంటి దగ్గర గర్భిణీ బాలింతలకు ఈ ప్రోగ్రాంలో మీరు తెలుసుకున్నవి అన్ని వారికి అవగాహన కల్పించాలి అని చెప్పినారు. ఎంఈఓ వెంకటమ్మ మేడమ్ మాట్లాడుతూ ఇప్పుడు ప్రస్తుత కాలంలో అధిక దిగుబడి కోసం లాభాల కోసం ఎక్కువ మందులు పంట పొలాలకి వేసి పండిస్తున్నారు కావున మనం డైరెక్ట్ గా తీసుకోవద్దు



ఒక అరగంట ఉప్పు నీళ్లలో నానబెట్టి శుభ్రంగా కడిగి వాడాలి క్యాన్సర్ బారిన పడకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని సూచించారు సర్పంచ్ ఆరూరి నరేష్ మాట్లాడుతూ ఇప్పటి పిల్లలు ఎక్కువగా జంక్ ఫుడ్ థమ్స్ అప్ కూల్ డ్రింక్స్ తినకుండా వాటికి దూరంగా మన ఇంట్లో అమ్మ ప్రేమతో ఎంతో పోషకాహారంతో ఎంతో రుచికరంగా తయారుచేసిన ఫుడ్ ని తీసుకుని ఆరోగ్యం గా ఉండాలి మంచిగా చదువుకోవాలి. అని సూచించారు కేజీబీవీ ప్రిన్సిపాల్ మేడం సునీత మాట్లాడుతూ అందరి అధికారుల సూచనలు ఎంతో అమూల్యమైనవి అని విద్యార్థులు తప్పకుండా పాటించి ఆరోగ్యంగా ఉండి చదువుకోవాలి అని సూచించారు ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి మరియు నాగరాణి మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యతను అంటే బిడ్డ కడుపులో



ఉన్నప్పటినుండి పుట్టిన 24 నెలల వరకు మెదడు గ్రోతు చాలా ఫాస్ట్ గా జరుగుతుంది. కాబట్టి కిషోర్ బాలికగా ఉన్నప్పుడే సరైన ఆహారం తీసుకొని గర్భిణీ ా గా ఉన్నప్పుడు కూడా సరైన పోషకాహారం తీసుకోవాలి అని సూచించారు ఈ ప్రోగ్రాం ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ ప్రోగ్రాం కి290 మంది కిషోర్ బాలికలు ఎంపీడీవో వంశీధర్ సిడిపిఓ శాంతి మేడం ఎంఈఓ వెంకటమ్మ మేడం సర్పంచ్ ఆరూరి నరేష్ ఉప సర్పంచ్ మల్లేపల్లి వెంకన్న, పోలీస్ డిపార్ట్మెంట్, నుండి ఖదీర్ పాషా. ఆంజనేయులు, సంఘ బంధం నుండి సీసీ వి రమణ, కేజీబీవీ ప్రిన్సిపల్ సునీత, కేజీబీవీ స్టాఫ్ మరియు అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎం మరియు సూపర్వైజర్స్ పాటిస్పేట్ చేయడం జరిగింది.

## ఎస్‌జీఎఫ్ అండర్--19 బాలికల ఖో--ఖో టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్ విజయవంతం

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 26




ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని జూనియర్ కళాశాలల విద్యార్థినులకు నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్--19 బాలికల ఖో--ఖో టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్ విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా డి.సి.బి.ఈ. కార్యదర్శి భగవంతయ్య క్రీడాకారిణులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారిణులతో ముచ్చటిస్తూ వారి క్రీడా ప్రతిభ, సాధన, భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు. క్రీడల్లో ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన, క్రీడాస్ఫూర్తి ఎంతో ముఖ్యమని సూచించారు. క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, కళాశాల, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారిణులకు సూచించారు. ఈ సందర్భంగా బి. వేణుగోపాల్ మాట్లాడుతూ, ఖో--ఖో క్రీడ విద్యార్థినుల్లో శారీరక దృఢత్వం, వేగం, చురుకుదనం, ఏకాగ్రత, సమయస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో క్రమశిక్షణతో పాటు పట్టుదల, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి ఎల్. బన్సీలాల్ మాట్లాడుతూ, ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన జట్లకు బహుమతులు అందజేశారు.**

ప్రథమ బహుమతి: టీజీఎంఎస్ మేడిపల్లి ద్వితీయ బహుమతి: టీజీఎంఎస్ నూకపల్లి విజేత జట్లకు జిల్లా కార్యదర్శి ఎల్. బన్సీలాల్, బి. వేణుగోపాల్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీలు సరిత, ప్రసాద్, అశోక్, రాజశేఖర్, బానోత్ రాజు, అజీమ్, రమేష్, లావణ్య, శ్రీనివాసు, లీలారాణి, పవన్, ప్రణీత, శైలజ అరుణ శ్రీవిద్య, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ దవాఖానాలు



-ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఊరట..
-ప్రభుత్వ వైద్యసేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి..
-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలోని 367 మంది లబ్ధిదారులకు రూ.1,65,94,650/- (1 కోటి 65 లక్షల 94 వేల 6 వందల 50 రూపాయలు) విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులు పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 91 మంది లబ్ధిదారులకు రూ.91,10,556/- (91 లక్షల 10 వేల 5 వందల 56 రూపాయలు) విలువ గల కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులుచింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ దవాఖానాలు, బడులు అభివృద్ధి చెందుతున్నాయని ప్రభుత్వ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట ఆసుపత్రిలో పేద ప్రజలకు వైద్య ఖర్చులకు ఊరట కల్పిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకొని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ బలోపేతం, యువతకు ఉద్యోగాలు-నైపుణ్య శిక్షణ, విద్యా-వైద్య రంగాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని గుర్తు చేశారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది అలాగే మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని గుర్తు చేశారు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై లెక్కలు తేల్చేందుకు సిద్ధమయ్యామని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అలాగే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్ల పర్వం



తమ దృష్టికి వచ్చిందని విద్యాసంస్థలను కాపాడుకునేందుకే గతంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీకరిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ రహదారి పనులు మొదలు చేయడం జరుగుతుందని పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపోను త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు దసరా నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం పథకా లను సద్వినియోగపరచుకోవాలి





-రైతులు సాంకేతిక పద్ధతులను పాటించాలి
-కార్మిక ,గనుల భూగర్భ శాఖ మంత్రి, మెదక్ ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

శనివారం మెదక్ పట్టణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే విధానాలపై అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకట స్వామి, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులకు నాణ్యమైన విత్తనాల ఎంపిక, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి పొదుపు పద్ధతులు, యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడంతో పాటు, పండించిన పంటలకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ప్రభుత్వం రైతాంగానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక విధానాలను వ్యవసాయంలో అవలంబించాలని, తద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. కిసాన్ మేళాలో వివిధ వ్యవసాయ అనుబంధ శాఖలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు



ఉత్పత్తిదారుల సంఘాలు, వ్యవసాయ యాంత్రీకరణ సంస్థలు మరియు విత్తన/ఎరువుల సంస్థల ప్రతినిధులు పాల్గొని రైతులకు అవసరమైన సమాచారం అందించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి తగిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, మున్సిపల్ చైర్పర్సన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,కౌన్సిలర్ తొడుపునూరి శివరామకృష్ణ, ఏడి శ్రీధర్ రాజశేఖర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు సతీష్, సాంబాజీ దత్తాత్రేయ నాల్కర్, ప్రొఫెసర్ నిర్మల, రాఘవేంద్ర, ఆదిత్య లు పాల్గొన్నారు.



# చైనా సాఫ్ట్‌బాల్ పోటీలకు సిద్దిపేట విద్యార్థిని బానోతు ఈశ్వరి ఎంపిక

-అంతర్జాతీయ క్రీడల్లో అద్భుతంగా రాణించి సిద్దిపేట పేరును నిలబెట్టాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
-ఈశ్వరికి రూ.50 వేల ఆర్థిక సహాయం చేసిన హరీశ్ రావు



నంగునూరు, సెప్టెంబర్ 26(తెలంగాణ పత్రిక)

అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైన సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలం గట్ల మాల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బానోతు ఈశ్వరి అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలలో అద్భుతంగా రాణించాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆకాంక్షించారు.ఎంపికైన సిద్దిపేట జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా చైనాలో నిర్వహించనున్న సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ ఆసియా క్రీడా పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఈశ్వరి ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఈశ్వరి తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావును కలిశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ఈశ్వరిని అభినందించారు. ఆమె సాధించిన విజయాన్ని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి, ఇప్పుడు భారత జట్టు తరఫున అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని హరీశ్ రావు పేర్కొన్నారు. సిద్దిపేట నుంచి ఒక విద్యార్థిని దేశానికి ప్రాతినిధ్యం వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

**రూ.50 వేల ఆర్థిక సహాయం**

చైనాలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఈశ్వరి కుటుంబ సభ్యులు వివరించారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలంతా కలిసి ఈశ్వరికి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని హరీశ్ రావు అన్నారు. ఈశ్వరి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు తన వంతు సహాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు సమాజం ముందుకు రావడం అవసరమని పేర్కొన్నారు.

**జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి**

ఈశ్వరి ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుంచి మూడు సార్లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై, వివిధ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. తన క్రీడా ప్రతిభను మరింత మెరుగు పరుచుకుంటూ ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం తరఫున పోటీల్లో పాల్గొనే స్థాయికి ఎదగడం పట్ల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చైనాలో జరిగే పోటీల్లో ఈశ్వరి అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని, సిద్దిపేటతో పాటు తెలంగాణ రాష్ట్రానికి, భారతదేశానికి మంచి పేరు తీసుకు రావాలని హరీశ్ రావు ఆకాంక్షించారు. పోటీల్లో రాణించాలని కోరుతూ "ఆల్ ది బెస్ట్" చెబుతూ ఈశ్వరికి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ ఎట్ల అరవింద్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాసి రమేశ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దర్గనాల రాజ్ కుమార్, ఉపాధ్యాయుడు నోముల లింగం, గట్లమల్యాల సర్పంచి ఇంగే నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత తాటికొండ లక్ష్మయ్యకు ఘనంగా సంస్మరణ సభ

తెలంగాణ పత్రిక/ ఓదెల (సెప్టెంబర్ 26)



నేత్రదాత తాటికొండ లక్ష్మయ్య కు సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంస్మరణ సభ నిర్వహించిన కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందజేసిన ప్రతినిధులు... ఓదెల మండల కేంద్రానికి చెందిన తాటికొండ లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులు మృతి చెందిన తాటికొండ లక్ష్మయ్య నేత్రాలను సదా ఆశయ ఫౌండేషనకు దానం చేశారు 11వ రోజు సందర్భంగా. సంస్మరణ సభ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా సదా ఆశయ ఫౌండేషన్ జ్ఞాపికను కూతుర్లు అల్లుడు భాగ్యలక్ష్మి చిన్న కూతురు కావేరి మనుమలకు కుటుంబ సభ్యులకు అందించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేత్ర దానం చేయడంతో ఇద్దరు అంధులకు చూపులు కలిగించడం మే కాకుండా వారి కుటుంబ జీవితంలో వెలుగులు నింపిన మహోనుభావుడు మృతుడు తాటికొండ లక్ష్మయ్య అని అన్నారు ఈ కార్యక్రమంలో సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మ చారి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ నాగపల్లి ఈశ్వర్ తాటికొండ శంకరయ్య కుమారులు తాటికొండ వెంకటేశ్వర్లు కృష్ణమాచారి రమేష్ ఖ్యాతం మల్లేష్ పిట్టల నర్సింగం రామినేని సునీల్ తో పాటు తదితరులు పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించారు

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



## మహిళా లోకానికి స్ఫూర్తిప్రదాత..వీరనారి చాకలి ఐలమ్మ

-ఆమె ఆశయ సాధన కోసం మహిళలందరూ ముందుకు రావాలి

-అంకుషాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత లింగమూర్తి దంపతులు




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం, తెగువ, పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ధిక్కార స్వభావాన్ని చాటిచెప్పాయని, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన దీరవనిత..మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత వీరనారి చిట్యాల ఐలమ్మ అని అంకుషాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు కొనియాడారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం అంకుషాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా సర్పంచ్ దంపతులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ దంపతులు మాట్లాడారు. అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ పోరాట జీవితం తెలంగాణ మట్టిలో నాటుకుపోయిన పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆమె ధైర్యసాహసాలు, చైతన్యం, నిబద్ధత నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రజాకార్ల గుండెల్లో నిద్రపోయిన తెలంగాణ వీరనారి అని, చాకలి ఐలమ్మ అంటేనే వీర నారీమణులకు గుండె ధైర్యమన్నారు. "నా భూమి నాదే" అని దొర గఢీ ముందు నినదించిన ఆమె తెగువ..ఈనాటి మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. నాడు ఆడవాళ్లు ఇంటి నుండి బయటకు రావడానికి భయపడే రోజుల్లో..చాకలి ఐలమ్మ తెలంగాణ పల్లెలన్నింటికీ ధైర్యాన్ని పంచారన్నారు. చాకలి ఐలమ్మ మహిళలకు ఎంతో గుండె ధైర్యాన్నిచ్చి, ఆడబిడ్డ కూడా పోరాడగలదని నిరూపించిందన్నారు. ఆమె ఆరోజు చేసిన త్యాగం వల్లే మనం ఈరోజు తెలంగాణలో స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక నిలువెత్తు నిదర్శనమని, యువకులు ముఖ్యంగా ఆడపిల్లలు ఐలమ్మ జీవిత చరిత్రను చదివి, ఆమె ధైర్యసహాసాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆ వీరనారి చూపిన దారిలోనే తాను పయనించి, అన్యాయాలను ఎదిరిస్తానన్నారు. ఆమె ఆశయాలను సాధించడంలోనే ఆమెకు ఘన నివాళులు అర్పించినట్లవుతుందని ప్రతి మహిళా సోదరీ గ్రహించి ఆమె అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. మరోసారి ఆ తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకు సర్పంచ్ దంపతులు ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని, తిలక్ నగర్, రజక సంఘం ఆధ్వర్యంలో, తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి, ఘనంగా పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన నాయకులు, చాకలి ఐలమ్మ, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, తెలంగాణ సాయుధ పోరాటంలో,నిజాం రజాకార్లతో, పోరాడిన గొప్ప వీరవనిత, ఆమె స్ఫూర్తి, మహిళలో, నూతన చైతన్యం వచ్చినదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలోని, ట్యాంక్ బండ్ పైన, తెలంగాణ వీరవనిత, చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన, రజకులకు చేయుత పింఛన్ ఇవ్వాలని. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుచున్నామన్నారు.ఈ కార్యక్రమంలో, రజక సంఘం అధ్యక్షులు. బొడ్డుపల్లి రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, దొడ్డుపల్లి జగదీష్, తిర్రి శ్రీలత రాజేందర్, మంథని నర్సింగ్, చాకలి ఐలమ్మ సేవా సంస్థ నాయకులు, బొడ్డుపల్లి కృష్ణ, బొడ్డుపల్లి అశోక్, గుడికందుల మల్లయ్య, పవనూరి లక్ష్మయ్య, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, ముత్తునూరి మల్లికార్జున్, బొడ్డుపల్లి లక్ష్మణ్, నక్క సంతోష్, మధునయ్య, రాజయ్య, రాచమల్ల అంజయ్య, బొడ్డుపల్లి మోహన్, బొడ్డుపల్లి సంపత్, ముత్తారం సర్పంచ్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల పనులను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలి

-రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి

-భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అవసరమైన భూమిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి

-గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅదనపు కలెక్టర్ బి శ్రీరాములుతో కలిసి శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత శాఖల అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి పనులు, భూసేకరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పార్కింగ్, తదితర అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,గోదావరి పుష్కరాల కోసం ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, దేవాదాయ ఆలయాల అభివృద్ధి పనులతో పాటు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పుష్కరాల కోసం ఆర్అండ్బీ శాఖ ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని పనులను సూచించారు.మంథని ఆలయాల సమూహ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గౌతమేశ్వర, సురబాండేశ్వర, ఓంకారేశ్వర, త్రిబంధేశ్వర, మహాలక్ష్మి అభివృద్ధి పనులు కాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు కోసం ప్రభుత్వం 10 కోట్లు మంజూరు చేసిందని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.అభివృద్ధి పనులు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చేపట్టాలని, రహదారులు, తాగునీటి పైప్‌లైన్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నట్లయితే వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. అవసరమైన విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు.గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తలనీలాలు సమర్పించే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అన్నదాన మండపాల ఏర్పాట్లను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.రోడ్ల అభివృద్ధి, ఆలయాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం తదితర పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపినందున వాటిపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి పనులను స్థానిక రైతులతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్నేహపూర్వకంగా చర్చించి వారి సహకారంతో అవసరమైన భూమిని త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పార్కింగ్ కోసం అవసరమైన భూమిని రైతుల నుంచి తాత్కాలికంగా లీజుకు తీసుకోవాలని, సంబంధిత రైతులకు ఒక సీజన్ కౌలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమిని వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో మంథని, లో ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమి ఇప్పటికే ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయినందున స్థానిక రైతులతో చర్చించిభూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూమికి సంబంధించిన చెల్లింపులు కూడా త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య కారణంగా పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన డిజైన్ మార్పులకు సంబంధించిన ఆమోదాల కోసం సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అనుమతులను త్వరగా పొందాలని, ఓదెల ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని ఆర్డిఓ సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఇరిగేషన్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు,హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు శ్రీపాద ఈశ్వర్ , ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు





-30న సిరిసిల్లకు సీఎం రేవంత్ రెడ్డి

-అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 26, తెలంగాణ పత్రిక.

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రగుడు బైపాస్ రోడ్డు సమీపంలో ఈ నెల 30న జరగనున్న బహిరంగ సభ స్థలాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కలెక్టర్ గరిమా అగర్వాల్, ఎస్పీ మహేష్ బి. గితె తో కలిసి శుక్రవారం పరిశీలించారు.సభా స్థలం, పార్కింగ్, ఇతర ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.30న సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. 33 నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో రైతులు, నేతన్నలు, అన్ని వర్గాల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. సీఎం పర్యటనను ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..సీఎం 30న కరీంనగర్ లో నూతన కలెక్టరేట్ ను ప్రారంభించి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, అనంతరం సిరిసిల్లకు చేరుకుని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు.33 నెలల ప్రజా పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు సామాజిక న్యాయం, రాష్ట్ర అభివృద్ధిపై సీఎం ప్రసంగిస్తారని అన్నారు.వ్యవసాయం, సాంకేతిక, మౌలిక వసతులు, సాగునీరు, విద్య, ఉపాధి రంగాల్లో సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, నేతన్నలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## మహిళా శక్తికి, ఆత్మగౌరవానికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ





-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 26 ( తెలంగాణ పత్రిక )

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారుశనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూచాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవానికి ప్రతీక అయిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పేదలు, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. దాదాపు 80 ఏళ్ల క్రితమే తెలంగాణ గడ్డపై దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటానికి జంగ్ సైరన్ మోగించారు. అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శం" అని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఏం. రవీందర్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

ఆదివారం
సెప్టెంబర్ 27 2026
కరీంనగర్



# వ్యవసాయ రంగం వైపు మరో ముందడుగు దిశలో రంగాపురం రైతులు

**-రంగాపురం గ్రామానికి వ్యవసాయ డ్రోన్ డొనేషన్ చేసిన స్వచ్ఛంద సంస్థ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక ) సెప్టెంబర్ 26**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామ రైతులు వ్యవసాయ రంగం వైపు మరో ముందడుగు వేసేలా..కాలిన్స్ ఏరోస్పేస్ (ఆర్ టీ ఎక్స్ సంస్థ) స్పాన్సర్ షిప్ తో పాటు ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ భాగస్వామి అయిన యూత్ ఫర్ సేవా సహకారంతో గ్రామానికి వ్యవసాయ డ్రోన్ ను డొనేషన్ చేశారు. అనంతరం రంగాపురం గ్రామంలో వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించే కార్యక్రమాన్ని గ్రామంలోని రైతు వేదికలో రైతులందరితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలిన్స్ ఏరోస్పేస్ వాలంటీర్ పోల్నేని రామారావు తన వాలంటీర్లతో, యూత్ ఫర్ సేవా వాలంటీర్ రామకృష్ణ నాయుడు తన బృందంతో రంగాపురం గ్రామంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలి, ముఖ్యంగా డ్రోన్ టెక్నాలజీ రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే విషయాలను రైతులకు వివరించారు. వ్యవసాయ పనుల్లో రోడ్ల వినియోగం ద్వారా తక్కువ సమయంలో..ఎక్కువ విస్తీర్ణంలో పంటలకు మందులు పిచికారీ చేయడం, రైతుల శ్రమను తగ్గించడం, సమయాన్ని ఆదా చేయడం వంటి ప్రయోజనాల గురించి రైతులకు వారు అవగాహన కల్పించారు.

**-డ్రోన్ పైలెట్ శిక్షణను తీసుకున్న రంగాపురం గ్రామస్తులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలోని గాలి సుధాకర్, వెల్దండి చంద్రమౌళి అనే యువ రైతులు వ్యవసాయ నిర్వహణపై అవసరమైన శిక్షణను పూర్తి చేసి డీజీసీఏ నుంచి డ్రోన్ పైలెట్ గా సర్టిఫికేషన్ ను పొందిన విషయాన్ని వారు రైతులకు తెలిపారు. శిక్షణ మరియు సర్టిఫికేషన్ పొందిన యువ రైతులు వ్యవసాయ డ్రోన్ ను సురక్షితంగా, నిబంధనలకు



అనుగుణంగా నిర్వహిస్తూ..రైతులకు అవసరమైన డ్రోన్ ఆధారిత సేవలను అందించనున్నట్లు వారు తెలిపారు. బహుకరించిన వ్యవసాయ డ్రోన్ ను రంగాపురం గ్రామ రైతుల వ్యవసాయ అవసరాలకు వినియోగించడంతో పాటు, అవసరాన్ని బట్టి పరిసర ప్రాంతాల రైతులకు కూడా సేవలను అందించే విధంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడంలో కాలిన్స్ ఎరోస్పేస్ మరియు యూత్ ఫర్ సేవా సంస్థలు అందించిన సహకారం కీలకంగా నిలుస్తుందన్నారు. రైతులు కొత్త సాంకేతికతను అర్థం చేసుకొని, తమ వ్యవసాయ పనుల్లో అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి





**-చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**-నైజాం పాలనలో భూస్వాములు పెట్టుబడిదారు వర్గాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి ..... ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 26:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ, జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నైజాం పాలల్లో భూస్వాములు పెట్టుబడి వర్గాలు దోపిడీకి వ్యతిరేకంగా బహుజనుల హక్కుల కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప వీరనారి అని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు బాసాని గిరి, ఖమ్మం పాటి సైదులు, సలికల పురం యాదగిరి మరియు రజక సంఘం నాయకులు యర్ర బెల్లి దుర్గయ్య, నాగభూషణం, నాగరాజు, నెరేళ్ల బక్కయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్ , భీమరాజు, యర్రబెల్లి వెంకన్న, యల్లయ్య,తుకారం, సైదులు, నెరేళ్ల రవి, నారాయణ. రాజశేఖర్, వెంకన్న , బాసాని లక్ష్మన్ , బిక్షం మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, మహిళ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, స్థానిక నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:**

అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గాజులరామారం చౌరస్తాలో కుత్బుల్లాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె ఆశయాల సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ రజక సంఘం సలహాదారు జలిగం రాకేష్, అధ్యక్షుడు చింత స్వామి, ప్రధాన కార్యదర్శి సింగారం మల్లేష్, ఉపాధ్యక్షుడు మురళీ, సభ్యులు సత్యనారాయణ, యాదగిరి, రాజు, చందు, వేణు, నర్సింగ్, విఠల్, నరేష్, వెంకటేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు శౌరి రాజ్, న్యాయవాది కృష్ణ, నాగేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బి బి పేట లో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు



**కామారెడ్డి, సెప్టెంబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాబీబీపేట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి శనివారం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ రజక సంఘం సభ్యులు విగ్రహానికి పూలమాలలు వేసి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఉపసర్పంచ్ ప్రశాంత్ మాట్లాడుతూ ఐలమ్మ గారి భూసాయిదా పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సద్విక గ్రామ ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్ పాలకవర్గ సభ్యులు రజక సంఘం అధ్యక్షులు మరియు సంఘ సభ్యులు గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఫాస్ట్‌ఫుడ్ మొబైల్ బండ్లను పంపిణీ

**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర. నాయకులు జూపల్లి భాస్కర్ రావు**




**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 26**

కల్వకుర్తి మండలం వేపూర్ గ్రామంలో పేద కుటుంబాలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఫాస్ట్‌ఫుడ్ మొబైల్ బండ్లను పంపిణీ చేశారు. వెల్దండ మండల సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు అందించిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ చేసిన కృషితో గ్రామానికి చెందిన లస్కర్ ఖాజాజి మరియు యాదగిరి మాధవిలకు ఒక్కొక్కరికి సుమారు రూ.50 వేల విలువైన ఫాస్ట్‌ఫుడ్ మొబైల్ బండ్లను అందజేశారు. ఈ బండ్ల ద్వారా వారు స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే అవకాశం కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల నాగరాజుతో పాటు గ్రామ ప్రజలు హన్మంతరావు, తిరుపతిరావు, రాంచంద్రయ్య, ఆ నారయ్య తదితరులు పాల్గొన్నారు.పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆర్థిక సహకారం అందించడం పట్ల గ్రామస్తులు జూపల్లి భాస్కర్ రావు, కొండూరు గోవర్ధన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. స్వయం ఉపాధి ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

## బస్ స్టేషన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ మరియు వాకిటి శ్రీహరి



**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

కరీంనగర్ బస్ స్టేషన్ కాంప్లెక్స్ లో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించడం జరిగింది మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పశువర్ధక శాఖ మంత్రి వాకిట శ్రీహరి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ దళితులకు ద్రోహం చేసిందని ఆరోపించారు దళిత ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మాటతప్పా అన్నారు దళిత బిడ్డ అసెంబ్లీ స్పీకర్ను టిఆర్ఎస్ పార్టీ నాయకులు అవమానించాలన్నారు క్షమాపణలు చెప్పాలని ఎర్రవల్లి ఫామ్ హౌస్ వద్ద దళిత బిడ్డలు నిరసన తెలిపితే పసుపు నీళ్లతో శుద్ధిచేసి దళితులను అవమానించాలన్నారు కాంగ్రెస్ తోనే దళితులకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు బిజెపి రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులను అణిచివేస్తుందని ఆరోపించారు

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# పడకల్ గ్రామంలో వనమహోత్సవం

-సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26)

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో జల్ అర్బన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామీణ నీటి సరఫరా విభాగం సహాయ కార్యనిర్వహణ అధికారి ప్రణీత్, గ్రామ ఉపసర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు వాజిద్, వసంత, పాండురంగారెడ్డి, నర్సింహ్మా, విజయ్, రాధిక, నర్సింహ్మా, నీటి సరఫరా లైన్‌మన్ రాజు, నీటి సరఫరా సిబ్బంది శివానంద్, గ్రామ వ్యవసాయ సహాయకుడు జంగయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.జల్ అర్బన్ దివస్ సందర్భంగా నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంతో గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణకు కృషి చేయాలని కోరారు.

# యువ ప్రతిభకు సుభాష్ రెడ్డి ప్రోత్సాహం

-మరో అరుదైన విజయం

కామారెడ్డి ,సెప్టెంబర్ 26 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రముఖ పారిశ్రామికవేత్త సామాజిక సేవకుడు కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామ గ్రామానికి చెందినతిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి గారి ప్రోత్సాహం మరియు సహకారంతో యువ పర్వతారోహకుడు విస్లావత్ బన్నీ, ట్రాన్సెండ్ అడ్వెంచర్స్ బృందం హిమాచల్ ప్రదేశ్‌లోని మియార్ లోయలో 6,027 మీటర్ల ఎత్తైన మౌంట్ తరంగ్-2 శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి అరుదైన ఘనతను సాధించారు. ఇప్పటికే పలు పర్వత శిఖరాలను అధిరోహించిన విస్లావత్ బన్నీ, ఈ ప్రతిష్టాత్మక యాత్రలోనూ తన సాహస ప్రతిభను చాటుకున్నారు. యువతలోని ప్రతిభను గుర్తించి, వారి కలలను సాకారం చేసుకునే క్రమంలో అవసరమైన ప్రోత్సాహం , సహకారం అందించాలనే ఉద్దేశంతో సుభాష్ రెడ్డి గారు ఈ యాత్రకు అండగా నిలిచారు. యువతలోని ప్రతిభను గుర్తించి, వారికి అండగా నిలవాలనే సుభాష్ రెడ్డి గారి ప్రోత్సాహానికి ఈ విజయం ఒక చక్కటి నిదర్శనం. ఈ ఘనత సాధించిన విస్లావత్ బన్నీకి, ట్రాన్సెండ్ అడ్వెంచర్స్ బృందానికి హృదయపూర్వక అభినందనలు. యువ ప్రతిభకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న శ్రీ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి గారికి అభిమానుల తరపున అభినందనలు కృతజ్ఞతలు.

# మామునూర్ ఎన్ సి సి క్యాంపులో అగ్నిమాపక సిబ్బంది డెమో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 26



మామునూర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ లో జరుగుతున్న కంబైన్డ్ ఆన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ VII యొక్క క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ డి.వి సంతోష్ మెహెర్ మరియు డిప్యూటీ క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ టి విజయకుమార్, ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్సిసి శిక్షణలో భాగంగా అగ్నిమాపక సిబ్బంది, ఘన, ద్రవ, వాయు రకాల అగ్ని ప్రమాదాల గురించి వివరించారు. అదేవిధంగా వాటిని ఆర్పివేయు విధానాలైన కూలింగ్, బ్లాంకెటింగ్, స్టార్వేషన్ ల గురించి వారు ఉపయోగించే పరికరాలు టైప్ ఏ,బి,సీ ల గురించి వివరించారు, అగ్ని ప్రమాదాలను ఆర్పివేయుటకు ఉపయోగించే పరికరాలు టైప్ ఏ, బి ,సి ల గురించి వివరించారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, ప్రథమ చికిత్సలు, సెల్ఫ్ ప్రొటెక్టింగ్ విధానాల గురించి డెమో ద్వారా ఎండి అయోగ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్,ఫైర్ ఫైటింగ్ టెక్నీషియన్స్ నరసింహ, లక్ష్మీప్రసాద్, జయరాం, రంజిత్ ,నితిన్, బిక్షపతి, వాజిద్ లు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో క్యాంపు సీనియర్ జెసిఓ సంజయ్ కుమార్ రానా, ట్రైనింగ్ జేసిఓ సుబేదార్ రమేష్,టెక్ బాహదూర్, బిహెచ్ఎం అమోల్ గవాయి,నాయక్ ఆంజనేయులు,ఎన్సిసి ఆఫీసర్లు లెఫ్టినెంట్ సబిత, చీఫ్ ఆఫీసర్ ఎల్ కుమారస్వామి, సుమలత, సంగీత, దివ్య, జిసిఐ కె ఎస్ సుజితా దేవి,గాయత్రి, కేర్ టేకర్లు సుభద్ర,శిల్ప,శ్రీలత,శైలజ మరియు ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

# మెడికవర్‌లో అరుదైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ

-ప్రాణాపాయ స్థితిలో వచ్చిన మహిళకు విజయవంతంగా చికిత్స

జగిత్యాల, సెప్టెంబర్ 26 (తెలంగాణ పత్రిక):



మెదడులో రక్తస్రావంతో పాటు అన్యురిజం కారణంగా ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వచ్చిన 60 ఏళ్ల మహిళకు కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉండటమే కాకుండా తన పనులను తానే చేసుకుంటున్నట్లు వైద్యులు శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లికి చెందిన 60 ఏళ్ల కూరగాయల వ్యాపారి కౌసల్య రోజువారీ పనుల్లో భాగంగా ఉదయం లేచి పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం వెంటనే కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. స్పృహ కోల్పోయిన స్థితిలో మెడికవర్ ఆస్పత్రికి చేరుకున్న కౌసల్యకు వైద్యులు అత్యవసరంగా సీటీ స్కాన్ నిర్వహించగా మెదడులో రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. తదుపరి పరీక్షల్లో మెదడులోని రక్తనాళంలో అన్యురిజం ఉన్నట్లు నిర్ధారించారు. రక్తనాళం గోడ బలహీనపడటంతో ఒక ప్రాంతంలో బెలూన్‌లా ఉబ్బిపోయే పరిస్థితినే అన్యురిజం అంటారని, అది చిట్లినప్పుడు మెదడులో రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు వివరించారు. కౌసల్యకు అన్యురిజం రప్చర్ అయ్యే పరిస్థితిలో అత్యంత క్లిష్టంగా మారిందని, ఆలస్యం జరిగితే ప్రాణాలకు ముప్పుతో పాటు తీవ్రమైన న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో ఎమర్జెన్సీగా శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కుటుంబ సభ్యులకు పరిస్థితి, శస్త్రచికిత్సలో ఉన్న హెవీ రిస్క్ గురించి వివరించి వారి సమ్మతితో అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ నిర్వహించినట్లు వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరికరాలు నిపుణులైన వైద్య బృందం ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉండటంతో సకాలంలో చికిత్స అందించి రోగి ప్రాణాలను కాపాడగలిగామని వైద్యులు పేర్కొన్నారు. పేషెంట్ కౌసల్య కుమారుడు మహేష్ మాట్లాడుతూ తన తల్లి ఉదయం ఒక్కసారిగా కుప్పకూలిపోవడం పరిస్థితి చూసిన కొందరు ఆమె బతకడం కష్టమని చెప్పడంతో భయాందోళనకు గురయ్యామని పేర్కొన్నారు. అయితే మెడికవర్ వైద్యులు అత్యవసరంగా స్పందించి క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి తన తల్లిని సాధారణ స్థితికి తీసుకువచ్చారని, ప్రస్తుతం ఆమె తన పనులు తాను చేసుకుంటుండటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ దాసరి చంద్రశేఖర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ జాబితా నుంచి కాలనీల తొలగింపు





తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26:

22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చిన గాజులరామారం డివిజన్‌లోని మహదేవపురం, మల్లారెడ్డినగర్, చెన్నకేశవనగర్ కాలనీలను తొలగించడంతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞత సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాధిత కాలనీలకు చెందిన ప్రజలు ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చామని, 24 గంటల విద్యుత్, తాగునీరు, రహదారులు, భూగర్భ డ్రైనేజీ వంటి సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించారని, నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ పనిచేస్తోందని అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా ప్రచార కార్యక్రమాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, న్యాయవాది దయాకర్ రెడ్డి, యాదవరావు, న్యాయవాది రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, అఫ్సర్, సింహాచలం, రంగారావు, పాడి వెంకట్‌రెడ్డి, ప్రవీణ్, రాజ్, గణపతిరాయుడు, భాస్కర్, బాల్‌రెడ్డి, సికిందర్‌రావు, హనుమంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సుబ్బిరామిరెడ్డి, శ్యామ్, బ్రహ్మం, కొండలరావు, పాండురంగారావు, రాజిరెడ్డి తదితరులు హాజరయ్యారు. చెన్నకేశవనగర్ నుంచి సారా శ్రీనివాస్‌గౌడ్, బైరెడ్డి రాజేందర్‌రెడ్డి, కార్తీక్, హరి, నాయుడు, తిరుమలేష్, రవికుమార్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌రామ్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, న్యాయవాది కమలాకర్, అంజన్‌గౌడ్, తెలంగాణ సాయి, నవాబ్‌భాయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేశ్ మండపాల నుంచి కళ్యాణ మంటపాల దాకా దేఖ్ లేంగే' కేసీఆర్ పాటల జోరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్



ప్రజల గుండెల్లో కేసీఆర్ భద్రం.. పండుగలు, శుభకార్యాల్లో ప్రశంసల జల్లు కురిపిస్తున్న తెలంగాణ ప్రజలు: కేటీఆర్ రైతుబంధు 'టింగు టింగు'న పడవు.. పెన్షన్లు రావు.. కాంగ్రెస్ పాలనపై జనం ఆగ్రహం.! రాష్ట్రంలో పండుగలు, శుభకార్యాల వేళ ఎటు చూసినా ప్రజలు కేసీఆర్ పాటలు వేసుకుంటూ, ఆయన పాలనను గుర్తుచేసుకుంటూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలుపుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారకరామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. తెలంగాణభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గణేశ్ శోభాయాత్రలు, నిమజ్జన ఊరేగింపులు, మండపాల వద్ద మాత్రమే కాకుండా, కళ్యాణ మంటపాల్లో కూడా 'మా సారే రావాలి.. కారే కావాలి', 'దేఖ్ లేంగే' పాటలు మారుమోగుతున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల గుండెల్లో భద్రంగా ఉన్నారని, అందుకే ప్రతి పండుగలో, శుభకార్యంలో ప్రజలు ఆయనపై ప్రశంసల జల్లు కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ హయాంలో రైతుల ఫోన్లలో ప్రతి సీజన్ రాగానే 'టింగు టింగు'మంటూ రైతుబంధు డబ్బులు పడేవని, కానీ నేడు కాంగ్రెస్ పాలనలో ఆ పైసలు పడక, విత్తనాలు, ఎరువుల కోసం రైతులు తీవ్ర గోస పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే లక్షలాది మంది వృద్ధులు, వికలాంగులకు క్రమం తప్పకుండా అందాల్సిన ఆసరా పెన్షన్లను ఎగ్గొడుతున్నారని, నెలల తరబడి పెన్షన్లు రాక అవ్వాతాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్లను పక్కనపెట్టి, ఇంటింటికీ నల్లాల్లో నీళ్లు రాకుండా చేసి ఆడబిడ్డలను మంచినీటి కోసం రోడ్లపైకి తెచ్చారని ధ్వజమెత్తారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం అని గొప్పలు చెప్పుకుంటూనే, మరోవైపు తాగునీరు నిలిపివేసి, పెన్షన్లు ఎగ్గొట్టి, రైతు సాయాన్ని బంద్ చేసి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రజలు ఏ శుభకార్యం వచ్చినా, పండుగ వచ్చినా 'దేఖ్ లేంగే' అంటూ కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటూ నిరసన తెలుపుతున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY



# అనుకున్న టైమ్‌కే నిమజ్జనాలు పూర్తి చేశాం

- హైదరాబాద్ సీపీ సజ్జనార్
- పోలీసు సిబ్బందితో కలిసి డ్యాన్స్

తెలంగాణ పత్రిక , (సెప్టెంబర్ 26) హైదరాబాద్ :

భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శోభాయాత్రలు, నిమజ్జనాలను విజయవంతంగా నిర్వహించడంతో పోలీసులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అనంతరం మీడియాతో మాట్లాడిన సీపీ సజ్జనార్.. నగరంలోని నాలుగు కమిషనరేట్ల పరిధిలో గణేశ్ శోభాయాత్రలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. నిమజ్జన ఏర్పాట్లకు సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని అభినందించారు. హోంగార్డుల నుంచి ఐపీఎస్ అధికారుల వరకు విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

**భారీగా తరలివచ్చిన భక్తులు**

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే అత్యధిక సంఖ్యలో గణేశ్ నిమజ్జనాలు జరిగాయని సీపీ తెలిపారు. బందోబస్తు కోసం ఇతర జిల్లాల నుంచి అదనపు పోలీసు సిబ్బందిని రప్పించినట్లు చెప్పారు. ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ విగ్రహాలను నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు సహకరించిన భాగ్యనగర్ ఉత్సవ సమితికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈసారి గణేశ్ విగ్రహాలను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారని సజ్జనార్ పేర్కొన్నారు. ఖైరతాబాద్ గణపతిని 30 లక్షల మందికి పైగా, బాలాపూర్ గణపతిని సుమారు 15 లక్షల మంది దర్శించుకున్నట్లు తెలిపారు.

**వచ్చే ఏడాది మరింత పటిష్ఠ ఏర్పాట్లు**

శోభాయాత్రల నిర్వహణలో కొన్ని లోపాలను గుర్తించామని, వాటిని సమీక్షించి వచ్చే ఏడాది



మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని సీపీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సుమారు 48 గంటలపాటు నిద్రాహారాలు లేకుండా విధులు నిర్వహించారని చెప్పారు. శోభాయాత్రల్లో ఉపయోగిస్తున్న కలర్ పేపర్ల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తించినట్లు సజ్జనార్ తెలిపారు. పర్యావరణం, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఏడాది నుంచి వాటి వినియోగాన్ని నియంత్రించేందుకు లేదా నిషేధించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# మాధవరెడ్డి వంతెన పై కారు చీకట్లు

- వెలగని విద్యుత్ దీపాలు.. భద్రతపై ఆందోళన

తెలంగాణ పత్రిక, (సెప్టెంబర్ 26) హైదరాబాద్ :

పట్టణ కేంద్రంలోని మాధవరెడ్డి వంతెనపై రాత్రివేళ ప్రయాణం వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వంతెన పై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు పనిచేయకపోవడంతో పూర్తిగా చీకట్లు అలుముకుంటున్నాయి. ప్రస్తుతం ఒక్క దీపం మాత్రమే మినుకు మినుకుమంటుండగా, మిగిలిన దీపాలన్నీ వెలగడం లేదు. పట్టణ కేంద్రంలో వంతెన నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో శామీర్‌పేట, బొగారం వైపు వెళ్లే వందలాది వాహనాలు మాధవ రెడ్డి వంతెన మీదుగా ఈడబ్ల్యూఎస్ కాలనీకి చేరుకుని, అక్కడి నుంచి కొండాపూర్ మీదుగా శామీర్ పేట వైపు వెళ్తున్నాయి. దీంతో రాత్రివేళ వంతెనపై వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయి. అయితే కనీస భద్రతా చర్యలు లేకపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**చీకటితో భద్రతపై ఆందోళన**

వంతెనపై విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ప్రమాదాల ముప్పుతో పాటు వాహనదారులు, ప్రయాణికుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రివేళ పోలీసుల గస్తీ కూడా అంతంతమాత్రంగానే ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఏర్పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పగటి పూట మాధవరెడ్డి ఫ్లైఓవర్ దాటిన తర్వాత ఘట్కేసర్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ, రాత్రివేళ ఈ ప్రాంతంలో నిఘా కొరవడుతోందని చెబుతున్నారు.

**వ్యర్థాల డంపింగ్‌తో దుర్గంధం**

మరోవైపు పట్టణంలోని చికెన్ సెంటర్ల నిర్వాహకులు కోడి మాంసం వ్యర్థాలను వంతెన కింద పడేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొంటోందని వాపోతున్నారు. వంతెన పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడం, ఘటనలు జరిగినప్పుడు బాధ్యులను గుర్తించడం కష్టంగా మారుతోందని అంటున్నారు . ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో సరైన నిఘా లేకపోవడంతో వాస్తవాలను గుర్తించడం కూడా ఇబ్బందిగా మారుతోందని పలువురు బాధితులు చెబుతున్నారు. కొందరు ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని ప్రమాదాలకు పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోతున్నారని ఆరోపిస్తున్నారు.

**నిర్వహణపై మున్సిపల్ శాఖపై విమర్శలు**

సర్కిల్ పరిధిలో రహదారులు, విద్యుత్ దీపాల



నిర్వహణ బాధ్యతలు చేపట్టాల్సిన మున్సిపల్ శాఖ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాధవరెడ్డి వంతెన పై విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి, పనిచేయని దీపాలకు మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. అదేవిధంగా వంతెనకు ఇరువైపులా గుబురుగా పెరిగిన చెట్లను తొలగించకపోవడంతో రాత్రివేళ చీకటి మరింత పెరుగుతోందని చెబుతున్నారు. వాహనదారులు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వంతెనపై వెంటనే విద్యుత్ దీపాలు పనిచేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, రాత్రివేళ పోలీసు గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

# సమన్వయంతో ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనం

- డీజేలకు దూరంగా డప్పులు, డోలు వాయిద్యాలతో శోభాయాత్ర

తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 26 రాజంపేట ప్రతినిధి:

రాజంపేట మండల కేంద్రంలో అన్ని శాఖల సమన్వయం, ప్రజల సహకారంతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగిశాయని గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చాలా సంవత్సరాల తర్వాత డీజేలు, ఆర్కెస్ట్రా బ్యాండ్లకు దూరంగా భక్తిశ్రద్ధలతో జరిగిన శోభాయాత్రను చూడటం ఎంతో ఆనందంగా ఉందని సర్పంచ్ శ్రీకాంత్ పేర్కొన్నారు. డప్పు వాయిద్యాలు, డోలు విన్యాసాలతో కులమతాలకు అతీతంగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని యువతకు సూచించారు. నవరాత్రుల ప్రారంభం నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు సహకరించిన రాజంపేట ప్రజలకు,గణేష్ మండపాల నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకుల క్రమశిక్షణ, ప్రజల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనోత్సవం విజయవంతమైందన్నారు. నిమజ్జన వేడుకలను విజయవంతంగా నిర్వహించడంలో రాత్రింబవళ్లు పనిచేసిన పారిశుద్ధ్య కార్మికులు, విద్యుత్ శాఖ వైద్యశాఖ అధికారులు, పోలీసు సిబ్బందితో పాటు సహకరించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శనివారం రాత్రి 10 గంటల వరకు మండల కేంద్రంలో భారీ వినాయక విగ్రహాల నిమజ్జనం పూర్తికాగా, సుమారు 35 చిన్న విగ్రహాలను కూడా భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో అభివృద్ధి, శాంతిభద్రతల



పరిరక్షణకు ప్రజలు ఇదే విధంగా సహకరించాలని సర్పంచ్ శ్రీకాంత్ కోరారు.

# హోటళ్లు, రెస్టారెంట్ల పై ఆకస్మిక తనిఖీలు

తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 26 కామారెడ్డి ప్రతినిధి:

తెలంగాణ ఆహార భద్రత కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం కామారెడ్డి, భిక్కనూర్ ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రత అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత లోపాలు, ఆహార వ్యాపారానికి అవసరమైన అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కేంద్రాలను గుర్తించారు. అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్న వారికి, పరిశుభ్రత ప్రమాణాలు పాటించని వారికి నోటీసులు జారీ చేశారు. ఆహార తయారీలో వినియోగించేందుకు నిల్వ ఉంచిన కృత్రిమ రంగులను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అనుమానం ఉన్న ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షల కోసం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు. ప్రయోగశాల నివేదికల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారి పై ఆహార భద్రత చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కామారెడ్డి ఆహార భద్రత అధికారి తెలిపారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక /ఓదెల (సెప్టెంబర్ 26)

ఓదెల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సతీష్ కనికి రెడ్డి హాజరై సాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ .. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ రజక సంఘం అధ్యక్షులు పైడిపల్లి రమేష్ ఉపాధ్యక్షులు శాతాల విష్ణు సంఘ సభ్యులు మడికొండ వీరయ్య మేడి చలిమెల చంద్రయ్య రామడుగు వెంకటేష్ శాతల. కుమార్ వెంకటేష్ శ్రవణ్ కుమార్ ఎలా పోతారు శేఖర్ రాముడు బుచ్చయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొని ఐలమ్మకు ఘన నివాళులర్పించారు.

## చాకలి ఐలమ్మ కు ఘన నివాళి అర్పించిన పిసిసి కార్యదర్శి

కామారెడ్డి, సెప్టెంబర్ 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఆమె చిత్రపటానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలతో పోరాడిన వీరవనిత అని అన్నారు. భూస్వామ్య, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు. ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మామిళ్ళ అంజయ్య, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, గడ్డమీది మహేష్, డిసిసి జనరల్ సెక్రెటరీ, నిమ్మ విజయకుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సబ్బాని కృష్ణ హరి, పంపరి లక్ష్మణ్, మెహర్ బాబాగౌడ్, మాజీ కౌన్సిలర్, చాట్ల వంశీ, సేవాలాల్ యూత్ అధ్యక్షులు, నర్సుల మహేష్, బండారి శ్రీకాంత్, నిరంజన్, ఆబిద్,పండు శ్రీకాంత్, శశి రాహుల్, ఉన్నారు.

## చలో సిరిసిల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను సమష్టిగా విజయవంతం చేద్దాం

తెలంగాణ పత్రిక సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పాల్గొననున్న భారీ బహిరంగ సభను



అత్యంత విజయవంతం చేయడానికి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని మణికంఠ గార్డెన్స్‌లో సన్నాహక సమావేశం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయరమణారావు, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ హాజరై దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం మంత్రుల బృందం సీఎం సభ జరగనున్న స్థలాన్ని పరిశీలించి, ఏర్పాట్లను సమీక్షించింది. ఈ సమావేశంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. సిరిసిల్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు, నేతన్నలకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త శ్రమించాలని, ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి “చలో సిరిసిల్ల” కార్యక్రమాన్ని దిగ్విజయ చేయాలని పిలుపునిచ్చారు.